PRAJASAKTI Regd.No. 15795/68

ప్రజాశక్తి

ప్రతి అక్షరం ప్రజల పక్షం

సిటీ◆

Published from Vijayawada, Visakhapatnam, Kurnool, Tirupathi, Rajahmundry, Srikakulam, Ongole and Ananthapuramu

సంపుటి : 42 సంచిక : 222 | విజయవాడ, బుధవారం 15 మార్చి 2023 | 8 + 8 పేజీలు వెల : 5. 50

Vol No | Vijayawada, Wednesday 15 March 2023 | Rs

నేటి నుంచి ఇంటర్ పరీక్షలు

- నిమిషం నిబంధన వర్తింపు
- 10 లక్షల మంది హాజరు

• లోపలి పేజీలో.. •



నివాళి మహాశయుడు కారల్ మార్క్స్ వర్థంతి సందర్భంగా విజయవాడలోని మార్క్స్- ఏంగిల్స్ విగ్రహాల వద్ద నివాళులర్పిస్తున్న వామపక్షాలు, ప్రజా సంఘాల నాయకులు



మంత్రి వర్గ సమావేశంలో మాట్లాడుతున్న సిఎం జగన్మోహన్‌రెడ్డి

సమ్మిళిత, సుస్థిర వృద్ధి

రాబోయే నాలుగేళ్లలో ఇరిగేషన్ ప్రాజెక్టుల పూర్తి • ఉభయసభల సంయుక్త సమావేశంలో రాష్ట్ర గవర్నర్

ప్రజాశక్తి- అమరావతి బ్యూరో

సమ్మిళిత, సుస్థిర వృద్ధితో రాష్ట్రాన్ని శక్తివంతంగా, పటిష్టంగా తయారు చేసేందుకు నిరంతరం కృషి చేస్తున్నట్లు రాష్ట్ర గవర్నర్ ఎస్.అబ్దుల్ నజీర్ తెలిపారు. శాసనసభ బడ్జెట్ సమావేశాల ప్రారంభం సందర్భంగా మంగళవారం అసెంబ్లీలో ఉభయ సభల సంయుక్త సమావేశంలో ఆయన ప్రసంగించారు. అంతకుముందు ఆయనకు స్పీకర్, శాసనమండలి ఛైర్మన్, సభాపక్షనేత, ప్రతిపక్షనేతలు సాదర స్వాగతం పలికారు. రాష్ట్ర గవర్నర్‌గా నియమితులైన తరువాత అబ్దుల్ నజీర్ అసెంబ్లీకి రావడం, ఉభయ సభ నుద్దేశించి ప్రసంగించడం ఇదే మొదటిసారి. తన ప్రసంగంలో రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న వివిధ పథకాలను గవర్నర్ ప్రస్తావించారు. సుపరిపాలన పద్ధతులు ప్రశంసనీయ ఫలితాలు ఇస్తున్నాయని తెలిపారు. నేరాల రేటు, హింసను తగ్గించడంలో రాష్ట్రం ముందుందని వివరించారు.

వికేంద్రీకరణ విధానంతో ప్రజలకు పాలన చేరువ చేసేందుకు 26 జిల్లాలు, 76 రెవెన్యూ డివిజన్లు, 108 పోలీసు డివిజన్లు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. పెట్టుబడుల కేంద్రంగా విశాఖ మారుతోందన్నారు. ఇటీవల నిర్వహించిన సమ్మిట్లో రూ. 13.42 లక్షల కోట్ల విలువైన 378 అగ్రిమెంట్లు జరిగాయని చెప్పారు. 16 కీలక రంగాల్లో ఆరులక్షల ఉద్యోగాలు రానున్నాయని వివరించారు. ఇంధన రంగంలో ఎక్కువ పెట్టుబడులు వచ్చాయని తెలిపారు. రాష్ట్రంలో వేగవంతమైన పారిశ్రామిక ప్రగతిని సాధించేందుకు కట్టుబడి ఉన్నామని వివరించారు. ఎంఎస్ఎంఇ రంగంలో 13.63 లక్షల మందికి ఉపాధి కల్పించేలా రూ.19,115 కోట్లతో 1.52 లక్షల యూనిట్లు ఏర్పాటు చేసినట్లు వివరించారు. ఎగుమతుల్లో 16.08 బిలియన్ అమెరికన్ డాలర్లకు ఎగుమతులు పెంచి ఏడో ర్యాంకు నుండి నాలుగో ర్యాంకుకు చేరుకున్నామని తెలిపారు. ఆగ్నేయాసియాకు గేట్‌వేగా అభివృద్ధి చేయాలని ప్రభుత్వం యోచిస్తోందని వివరించారు. చెన్నై ఇండస్ట్రీయల్ కారిడార్లలో పరిశ్రమలు ఏర్పాటు చేస్తున్నామని వివరించారు. వ్యవసాయ రంగాభివృద్ధికి పటిష్ట చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు. విద్యారంగంలో ఆధునిక సంస్కరణలు చేపడుతున్నామని, నూతన విద్యావిధానానికి అనుగుణంగా పాఠ్య ప్రణాళికలో మార్పులు చేర్పులు చేస్తున్నామని పేర్కొన్నారు. నవరత్నాల పేరుతో 30.65 లక్షల మందికి ఇళ్ల నిర్మాణం చేపట్టామని వివరించారు. ప్రస్తుత ధరలతో ఆంధ్రప్రదేశ్ తలసరి ఆదాయం 2020-21 1,92,517 నుండి 14.02 శాతం ప్రోత్సాహంతో 2,19,518కు చేరిందని తెలిపారు. 11.43 జిఎస్‌డిపి వృద్ధిరేటును రాష్ట్రం సాధించిందని వివరించారు.



శాసన సభలో ప్రసంగిస్తున్న గవర్నర్ అబ్దుల్ నజీర్, వేదికపై మండలి ఛైర్మన్

పలుసార్లు సవరణలు?

గవర్నర్ ప్రసంగానికి పలుసార్లు సవరణలు చేసినట్లు తెలిసింది. శాసనసభలో చదివిన ప్రసంగ పాఠంలో మూడు రాజధానుల ప్రస్తావన లేదు. దీంతో ఈ విషయం చర్చనీయాంశంగా మారింది. అయితే. రాష్ట్ర ప్రభుత్వం రూపొందించిన పూర్తి ప్రసంగపాఠంలో ఈ విషయం కూడా ఉన్నట్లు చెబుతున్నారు. దీనిపై గవర్నర్ కార్యాలయం అభ్యంతరం వ్యక్తం చేయడం, న్యాయపరమైన అంశాలున్నాయని చెబుతూ తొలగించాలని కోరినట్లు సమాచారం. దీంతో పలుమార్లు రాష్ట్ర ప్రభుత్వం రూపొందించిన ప్రసంగ పాఠానికి సవరణలు చేశారని, ఫలితంగా మూడు రాజధాను అంశం ప్రసంగ పాఠం నుండి పూర్తిగా మాయమైందని చెబుతున్నారు.

8 రోజులపాటు అసెంబ్లీ

- బిఎసిలో నిర్ణయం • రేపు బడ్జెట్

రాష్ట్ర అసెంబ్లీ సమావేశాలు ఎనిమిది రోజులపాటు జరగనున్నాయి. గవర్నరు ప్రసంగం అనంతరం అసెంబ్లీ వ్యవహారాల కమిటీ సమావేశం మంగళవారం జరిగింది. ఈ సమావేశంలో అధికారపక్షనేత, ప్రతిపక్షం నుంచి అచ్చెన్నాయుడు హాజరయ్యారు. తొలుత ఆదివారం, ఉగాది రోజున సెలవుగా ప్రకటించి తొమ్మిది రోజులు సమావేశాలు జరపాలని నిర్ణయించారు. అనంతరం తెలుగుదేశం పక్షం కోరిందనే పేరుతో ఉగాదిరోజు, దానికి ముందురోజు సెలవు ఇస్తూ బిఎసిలో మార్పులు చేశారు. మార్చిన షెడ్యూల్ ప్రకారం ఎనిమిది పనిదినాలు అసెంబ్లీ జరగనుంది. ఈ నెల 16న బడ్జెట్ ప్రవేశపెట్టనున్నారు. ఈ సమావేశాల్లో 15 కీలక బిల్లులను ఆమోదించనున్నట్లు తెలిసింది. మంగళవారం జరిగిన కేబినెట్ సమావేశంలో 54 అంశాలపై చర్చించారు. వీటిల్లో మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్‌కు సంబంధించి కొత్త పట్టణాభివృద్ధి శాఖ, దేవాదాయశాఖకు సంబంధించిన అంశాలు వచ్చాయి. అలాగే జర్నలిస్టుల అక్రిడిటేషన్లు పొడిగించాలని నిర్ణయించినట్లు తెలిసింది.

స్పీకర్ ఛాంబర్‌లో గవర్నర్

బాధ్యతలు స్వీకరించిన తరువాత మొదటిసారి అసెంబ్లీకి వచ్చిన రాష్ట్ర గవర్నర్ ఎస్.అబ్దుల్ నజీర్‌కు భిన్నమైన అనుభవం ఎదురైంది. సంయుక్త సమావేశంలో ప్రసంగించడానికి వచ్చే గవర్నర్‌కు సాధారణంగా ఉభయ సభల సభాపతులు, శాసనభ, మండలి నేతలు, ప్రతిపక్ష నాయకులు సాదార స్వాగతం పలికి, రెడ్‌కార్పెట్‌పై సమావేశ మందిరంలోకి తీసుకురావడం సాంప్రదాయంగా వస్తోంది. అయితే, ఈ సారి దానికి భిన్నంగా జరిగింది. శాసనసభలోకి నేరుగా తీసుకురాకుండా శాసనసభ స్పీకర్ కార్యాలయంలో గవర్నర్‌ను కొద్దిసేపు కూర్చోబెట్టారు. ఆ తరువాతే సభామందిరంలోకి తీసుకువెళ్లారు. దీంతో ఈ అంశంపై రకరకాల ఊహాగానాలు సాగాయి. ప్రభుత్వం ప్రొటోకాల్‌ను ఉల్లంఘించిందన్న విమర్శలు వచ్చాయి. దీనిపై రాష్ట్ర ప్రభుత్వంకానీ, స్పీకర్ కార్యాలయ వర్గాల కానీ ఎటువంటి వివరణ ఇవ్వలేదు.

ఇక ఉపేక్షించను...

ఏప్రిల్ చివర్లో మంత్రివర్గంలో మార్పులు
విపక్షాల విమర్శలను తిప్పికొట్టాలి
కేబినెట్ భేటీలో సిఎం జగన్

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

'జిల్లాల్లో ఎంఎల్‌ఏలను, ఇతర నాయకులను కలుపుకుపోయే బాధ్యత మంత్రులదే. ఎన్నిసార్లు చెప్పినా కొందరు మంత్రులు దీనిని పట్టించుకోవడం లేదు. ఇక ఉపేక్షించను. అటువంటి వారిని మంత్రివర్గం నుండి తప్పించేందుకు వెనకాడేది లేదు. ఏప్రిల్ నెల చివర్లో మంత్రివర్గంలో మార్పులు చేర్పులు ఉంటాయి. కనీసం నలుగురైదుగురిని మార్చక తప్పదు.' అని మంగళవారం జరిగిన కేబినెట్ భేటీలో రాష్ట్ర మంత్రుల నుద్దేశించి ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి అన్నట్లు సమాచారం. మంత్రివర్గ సమావేశంలో పాల్గొన్న అధికారులు బయటకు వెళ్లిన తరువాత పలు కీలక అంశాలను ఆయన ప్రస్తావించినట్లు తెలిసింది. ముఖ్యమంత్రి చేసిన ఈ వ్యాఖ్యలు బయటకురావడంతో కలకలం రేగింది. మంత్రుల మార్పులు, చేర్పులపై పెద్దఎత్తున చర్చ సాగింది. కొత్తగా మంత్రులయ్యేదెవరన్న ఊహాగానాలు పెద్ద ఎత్తున సాగాయి. తోట త్రిమూర్తులు, మర్రి రాజశేఖర్ లకు ఈ సారి పదవులు ఖాయమన్న అభిప్రాయం వ్యక్తమవుతోంది. మిగిలిన నేతల్లో ఎవరికి మంత్రి పదవులు దక్కుతాయో వేచి చూడాల్సిందే. ఈ సమావేశంలో ఒకరిద్దరు మంత్రులను సిఎం సున్నితంగా మందలించారు. ఎమ్మెల్యే కోటా, ఎమ్మెల్సీ స్థానాల్లో ఏడుగురు అభ్యర్థులు గెలవాల్సిందేనని చెప్పారు. జులై నుంచి విశాఖకు వెళ్లాల్సి ఉందని సిఎం మంత్రులకు స్పష్టం చేశారు. ప్రతిపక్షాలు చేస్తున్న విమర్శలను మంత్రులు, ఎమ్మెల్యేలు సమర్ధవంతంగా తిప్పికొట్టాలని లేని పక్షంలో వాస్తవాలు కనుమరుగయ్యే ప్రమాదముందని సిఎం పేర్కొన్నారు.

పాఠశాలలకు కాపలాదారులు

- 5,338 మంది నైట్‌వాచ్ మెన్ల నియామకానికి గ్రీన్‌సిగ్నల్
- ఎపి గ్రామ, వార్డు సచివాలయ వ్యవస్థకు చట్టబద్ధత బిల్లు-2023కు ఆమోదం
- రిజిస్ట్రేషన్ సేవలకు ఇ-స్టాంపింగ్ విధానం
- మంత్రివర్గ నిర్ణయాలు

• లోపలి పేజీలో.. •

ప్రజల ఆశీస్సులే అండ

జనసేన పదో ఆవిర్భావ సభలో పవన్ కల్యాణ్





ఆవిర్భావ సభలో ప్రసంగిస్తున్న పవన్ కల్యాణ్, హాజరైన జనం

ప్రజాశక్తి- కృష్ణా ప్రతినిధి

ప్రజల ఆశీస్సులతో జనసేన ప్రభుత్వాన్ని స్థాపిస్తామని ఆ పార్టీ అధినేత పవన్ కల్యాణ్ అన్నారు. కృష్ణా జిల్లా మచిలీపట్నంలో నిర్వహించిన జనసేన పదో ఆవిర్భావ సభలో ఆయన మాట్లాడుతూ ఒక్కడిగా ప్రారంభమైన జనసేనలో ఇప్పుడు 6.56 లక్షల క్రియాశీలక సభ్యులు ఉన్నారని తెలిపారు. పదేళ్ల ప్రస్థానంలో ఎన్నో మాటలు పడ్డామని, మన్ననలు పొందామని, ఓటములు ఎదుర్కొన్నామని, అయినా ఓరిమితో బరిలో ఉన్నామని అన్నారు. రెండు చోట్ల పరాజయం పాలైనా వేలాది మంది కార్యకర్తలు, వందలాది మంది నాయకులు తన వెంట ఉన్నారని తెలిపారు. తెలంగాణ ముఖ్యమంత్రి తనకు రూ.వెయ్యి కోట్లు ఆఫర్ చేశారని కొందరు దుష్ప్రచారం చేశారని, మరోసారి ఇలాంటి దుష్ప్రచారం చేస్తే చెప్పుతో కొడతానని హెచ్చరించారు. 20 రోజులు సినిమా చేస్తే, రూ.40 నుంచి రూ.45 కోట్లు వస్తాయని, డబ్బులు కోసం ఆశపడే వ్యక్తిని కాదని అన్నారు. అగ్ర కులాల్లోని పేదలకు జనసేన అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. రాష్ట్ర ప్రభుత్వం కులాల వారీగా ప్రజలను విడదీసే ప్రయత్నం చేస్తోందని విమర్శించారు. కానీ, కులాలను కలిపేందుకు జనసేన ప్రయత్నిస్తోందని పేర్కొన్నారు. జనసేన ఉన్నదే సమాజంలో పరివర్తన తీసుకురావడానికని తెలిపారు. ఒక కులాన్ని గద్దెనెక్కించడానికి తాను వ్యతిరేకమన్నారు. ఒక్క కులం పెత్తనం ఆగిపోవాలని పేర్కొన్నారు. అన్ని కులాలూ పాలనలో భాగస్వామ్యం కావాలని, కులాల ఐక్యత సమాజానికి చాలా అవసరమని అన్నారు. కానీ, తనను కులం పేరుతో తిడుతుంటే బాధ కలుగుతోందని పేర్కొన్నారు. ఒక కులం, ఒక మతం ఆధారంగా సమాజాన్ని నడపలేమన్నారు. తన సినిమాలన్నీ ఒక్క కులం వారు చూస్తే నేను రోజుకు రూ.2 కోట్లు తీసుకోగలనా? అని ప్రశ్నించారు. తన అభిమానులు అన్ని కులాల్లో ఉన్నారని, కులం పేరుతో కొట్టుకు చావడం ఆగాలని అన్నారు. అన్ని కులాల్లో ఉన్న వెనుకబాటు తనాన్ని తొలగించడమే జనసేన ధ్యేయమని తెలిపారు. కుల, మత ప్రస్తావనలేని మిగతా 6లో

త్రిపుర సంఘీభావ నిధికి సిఐటియు రూ.లక్ష విరాళం

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

త్రిపుర రాష్ట్రంలో అధికార బిజెపి అరాచకాలతో జరిగిన విధ్వంసం నుంచి ప్రజలకు ఉపశమనం కలిగించేందుకు సిఐటియు రాష్ట్ర కమిటీ రూ.లక్ష విరాళాన్ని అందజేసింది. త్రిపురలో ఎన్నికల అనంతరం బిజెపి దాని అనుబంధ సంస్థలు సృష్టించిన విధ్వంసంలో సామాన్యులతోపాటు అసంఘటిత రంగ కార్మికులకు తీవ్ర నష్టం వాటిల్లింది. త్రిపుర ప్రజలకు సంఘీభావం ప్రకటించాలని సిఐటియు కేంద్ర కమిటీ పిలుపు మేరకు రాష్ట్ర సిఐటియు అన్ని జిల్లాల్లో నిరసనలు తెలిపి సంఘీభావ నిధిని వసూలు చేసింది. ఈ మేరకు సిఐటియు రాష్ట్ర కమిటీ రూ.లక్ష చెక్కును త్రిపుర సిఐటియు రాష్ట్ర కమిటీకి పంపింది.

పార్లమెంటులో అదేసీను

- ఉభయ సభలు వాయిదా
- ఆస్కార్ విజేతలకు అభినందనలు

• లోపలి పేజీలో.. •

అంకెల గారడీ ప్రసంగం

- కేంద్రం మోసాలను చెప్పకపోవడం రాష్ట్రానికి ద్రోహమే
- గవర్నర్ ప్రసంగంపై సిపిఎం విమర్శ

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

అసెంబ్లీ ప్రారంభంలో గవర్నరు ప్రసంగం రాష్ట్రాభివృద్ధిని, ప్రజల సంక్షేమాన్ని, సామాజిక న్యాయాన్ని మరుగుపరచి అంకెల గారడీలతో మభ్యపెట్టి వంచన చేసేలా ఉందని సిపిఎం రాష్ట్ర కమిటీ పేర్కొంది. ఈ మేరకు సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి శ్రీనివాసరావు మంగళవారం ప్రకటన విడుదల చేశారు. ఈ నాలుగేళ్లలో కొత్తగా పరిశ్రమలు పెట్టినట్లు గానీ, ఉపాధి కల్పించినట్లు గానీ చెప్పలేని దుస్థితిలో ప్రభుత్వం ఉందని తెలిపారు. రాబోయే రోజుల్లో చేయబోయే ప్రణాళికలను భూతద్దంలో పెట్టి చూపించారని, నాలుగేళ్లుగా నవరత్నాల పేరుతో అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, నగదు బదిలీ పథకాల లెక్కలతోనే ప్రసంగమంతా నిండిపోయిందని పేర్కొన్నారు. ఇందులో కొత్తదనమేమీ లేదని, కొత్త పథకాలూ లేవని, యువత భవిష్యత్తుకు భరోసానిచ్చే అంశాలూ లేవని తెలిపారు. కేంద్రం రాష్ట్రానికి చేసిన అన్యాయం, రావాల్సిన నిధుల గురించి కనీస ప్రస్తావన లేదని, ప్రత్యేక హోదా, విభజన హామీల ఊసు కూడా లేదని పేర్కొన్నారు. కేంద్రం రాష్ట్రానికి చేసిన విద్రోహాన్ని ప్రస్తావించకపోవడం రాష్ట్ర ప్రయోజనాలను ఫణంగా పెట్టడమేనని, మొత్తంగా గవర్నరు ప్రసంగం నిరాశాజనకంగా సాగిందని వివరించారు.

కార్మికుల కనీస వేతనాల పెంపులేదని, కాంట్రాక్టు కార్మికుల రెగ్యులరైజేషన్‌ను విస్మరించారని అన్నారు. ఉద్యోగులు, ఉపాధ్యాయుల బకాయిలు, సిపిఎస్ రద్దు ప్రస్తావన లేదని వివరించారు. మంత్రి పదవులతో సామాజిక న్యాయం రాదని, దిశ యాప్‌తో మహిళలకు రక్షణ దొరకలేదని, చట్టం అమలు వూసే లేదని విమర్శించారు. గిరిజనులకు భూములపై హక్కు, విద్యుత్ ప్రాజెక్టుల పేరుతో గిరిజనులను వెళ్లగొట్టడం వంటి దుర్మార్గమైన చర్యల గురించి ప్రస్తావన లేదని, గిరిజన విద్యావంతులకు ఉపాధి లేదని, ఉన్న జిఓ నెంబరు మూడును పునరుద్ధరించే ప్రయత్నం చేయలేదని పేర్కొన్నారు. 1/70, పీసా చట్టాల అమలుపై మాటవరుసకు కూడా ప్రస్తావన చేయలేదని వివరించారు. భాషా వలంటీర్ల తొలగింపుపై, రద్దయిన ఎస్‌సి, ఎస్‌టి పథకాల పునరుద్ధరణ గురించి మాట్లాడలేదని వివరించారు. నాలుగేళ్లలో సంక్షేమ పథకాల కోతలు తప్ప కొత్తవారికి విస్తరించలేదని, జగనన్న ఇళ్లు 21.25 లక్షలకు గాను 4.4 లక్షలు మాత్రమే పూర్తయ్యాయని మిగతా 2లో

నాలుగోసారి సిబిఐ విచారణకు అవినాష్ రెడ్డి

ప్రజాశక్తి- హైదరాబాద్ బ్యూరో



మాజీ మంత్రి వైఎస్ వివేకానందరెడ్డి హత్య కేసులో నిందితుడు, కడప ఎంపి అవినాష్ రెడ్డి మంగళవారం నాలుగోసారి సిబిఐ విచారణకు హాజరయ్యారు. ఉదయం 11.30 గంటల సమయంలో కోఠిలోని సిబిఐ కార్యాలయానికి చేరుకున్న ఆయనను సిబిఐ ఎస్‌పి రామ్‌సింగ్ నేతృత్వంలోని విచారణ అధికారులు ప్రశ్నించారు. వివేకా హత్య విషయం అవినాష్‌రెడ్డితోపాటు ఆయన తండ్రి భాస్కర్‌రెడ్డికి ముందే తెలుసని భావిస్తోన్న సిబిఐ... ఆ కోణంలో ప్రశ్నించింది. వివేకా ప్రాణాలతో లేడని తెలిసి కూడా ఆయన మృతదేహానికి కట్లుకట్టి ఆస్పత్రికి ఎందుకు తరలించాల్సి వచ్చిందని ఆరా తీసింది. ఆర్థికపరమైన రాజకీయ అంశాలతో కూడిన కుట్రలో భాగంగానే వివేకా హత్య జరిగి ఉంటుందని భావిస్తున్న సిబిఐ... అందులో అవినాష్ రెడ్డి, ఆయన తండ్రి భాస్కర్ రెడ్డి కీలకమని ఆధారాలు సేకరించింది. వాటి ఆధారంగా అవినాష్ రెడ్డిని విచారిస్తోంది. మంగళవారం నాటి విచారణలో ప్రధానంగా వివేకాతో అవినాష్‌కు రాజకీయ విభేదాలకు సంబంధించి సిబిఐ సేకరించిన సమాచారాన్ని అవినాష్ రెడ్డి ముందుంచి ప్రశ్నించినట్లు తెలిసింది. హత్యకు ముందురోజు వివేకా తన తరుపున ప్రచారం చేశారన్న అవినాష్ ప్రకటనపై సిబిఐ సేకరించిన సమాచారాన్ని కూడా ఆయన సమక్షంలో ఉంచి ప్రశ్నించింది. కుటుంబ కలహాల నేపథ్యంలో వివేకా హత్య జరిగిందనడానికి మీ దగ్గరున్న ఆధారాలేంటని ఆరా తీసినట్లు సమాచారం. ఇప్పటికే ఈ విషయంలో సిబిఐకి కొంత సమాచారం ఇచ్చానని, ఆ కోణంలో విచారణ జరగాలని ఆశిస్తున్నానని సిబిఐ అధికారులకు అవినాష్ తెలిపారు. పార్లమెంటు సమావేశాలు ఉన్నందున సిబిఐ ముందు హాజరుకు మినహాయింపు ఇవ్వాలంటూ సోమవారం సిబిఐకి అవినాష్‌రెడ్డి లేఖ రాశారు. దీనిపై సిబిఐ నుంచి ఎలాంటి స్పందనా రాలేదు. దీంతో, ఆయన విచారణకు హాజరయ్యారు. తెలంగాణ హైకోర్టులో విచారణ సందర్భంగా సిబిఐ ఎదుట హాజరుకు మినహాయింపు ఇవ్వాలని ఎంపి కోరారు. ఈ విషయంలో తాము జోక్యం చేసుకోలేమని, సిబిఐ వద్దే తేల్చుకోవాలని న్యాయస్థానం సూచించింది. ఈ నేపథ్యంలో మంగళవారం విచారణకు అవినాష్ రెడ్డి హాజరయ్యారు. విచారణకు తన న్యాయవాదితో కలిసి అవినాష్ రెడ్డి వచ్చారు. న్యాయవాదిని కాసేపు తర్వాత సిబిఐ అధికారులు బయటకు పంపారు. కాగా, వివేకా హత్యలో అవినాష్ రెడ్డి ప్రమేయంపై పక్కా సాక్ష్యాధారాలు సిబిఐ సేకరించిందని, హైకోర్టు అడ్డంకులు తొలగిపోగానే అవినాష్ రెడ్డిని అరెస్ట్ చేస్తుందని విశ్వసనీయ సమాచారం.

ఒపిఎస్ కోసం మహా ఉద్యమం

- నిరవధిక సమ్మెలో 17 లక్షల మంది ఉద్యోగులు



పూణేలో విధులు బహిష్కరించి ఆందోళన చేస్తున్న ప్రభుత్వ ఉద్యోగులు

ముంబయి : పాత పెన్షన్ పథకాన్ని (ఒపిఎస్) అమలు చేయాలని కోరుతూ మహారాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులు మంగళవారం నుండి నిరవధిక సమ్మెకు దిగారు. క్లాస్ 3, 4 ఉద్యోగులు, బోధనా, బోధనేతర సిబ్బందిలో చాలా మంది విధులకు హాజరు కాకపోవడంతో రాష్ట్రవ్యాప్తంగా ప్రభుత్వ ఆస్పత్రుల్లో ఆరోగ్య రంగ సేవలు, పాఠశాలలు, కాలేజీలు స్తంభించాయి. ఉద్యోగుల డిమాండ్‌ను పరిశీలిస్తామంటూనే, సమ్మె చేస్తున్న ఉద్యోగులపై చర్యలు తప్పవంటూ ప్రభుత్వం బెదిరింపులకు దిగింది. 17లక్షల మందికి పైగా ప్రభుత్వ ఉద్యోగులు సమ్మెలో ఉన్నట్లు ఉద్యోగ సంఘాలు తెలిపాయి. తమ డిమాండ్లు నెరవేరేవరకు నిరసన, ఆందోళనలు కొనసాగుతాయని ప్రభుత్వ ఉద్యోగ సంఘాల సమన్వయ కమిటీ కన్వీనర్ విశ్వాస్ కట్కర్ స్పష్టం చేశారు. ఈ నిరవధిక సమ్మెలో జిల్లా పరిషత్, మున్సిపల్ కౌన్సిల్ ఉద్యోగులు కూడా పాల్గొన్నారు. ఉద్యోగులకు సంఘీభావంగా మంగళవారం మధ్యాహ్నం అజాద్ మైదాన్‌లో బిఎంసి కార్మికులు నిరసన తెలిపారు.

2005లో మహారాష్ట్ర ప్రభుత్వం ఒపిఎస్ అమలును నిలిపివేసి, ఆ స్థానంలో కొత్త పెన్షన్ పథకాన్ని తీసుకొచ్చింది. పాత పద్ధతిలో కాకుండా, కొత్త పద్ధతిలో పెన్షన్ మొత్తాన్ని ఉద్యోగుల వేతనాల్లో నుండే మినహాయిస్తారు. పాత పెన్షన్ పథకంలో బేసిక్ వేతనంలో 50శాతం పెన్షన్‌గా వచ్చేది, కానీ కొత్త పథకంలో ఈ మొత్తం బేసిక్ వేతనంలో 25శాతం కూడా వుండదని విశ్వాస్ కట్కర్ తెలిపారు. ఉద్యోగుల సమ్మె బిజెపి, శివసేనకి గుబులు పుట్టిస్తోంది. ఒపిఎస్‌పై ఉద్యోగుల అసంతృప్తి వల్లే గత నెలలో మండలిలో రెండు సీట్లకు జరిగిన పోలింగ్‌లో పాలక కూటమి ఓడిపోయిందని భావిస్తున్నారు. రాజస్థాన్, చత్తీస్‌గఢ్, పంజాబ్, హిమాచల్ ప్రదేశ్, జార్ఖండ్, పశ్చిమబెంగాల్ రాష్ట్రాల్లో ఇప్పటికే ఈ ఒపిఎస్‌ను అమలు చేశాయని ఉద్యోగ సంఘాల నాయకులు తెలిపారు. ఒపిఎస్ వల్ల వారి ఆర్థికవ్యవస్థ దెబ్బతిన్న పుడు మన ఆర్థిక వ్యవస్థ మాత్రమే ఎందుకు దెబ్బతింటుందని ప్రశ్నించారు. చాలా మంది ప్రభుత్వోద్యోగులు 12ఏళ్ళ తర్వాతే రిటైరవుతారని, రాష్ట్ర ప్రభుత్వం గనక పద్ధతి ప్రకారం వ్యవహరించినట్లైతే, 12ఏళ్ళ సుదీర్ఘ సమయం వుంటుంది కాబట్టి, ఒపిఎస్‌ను ఎలాంటి ఇబ్బందులు లేకుండా అమలు చేయవచ్చని కట్కర్ తెలిపారు.

'కోడికత్తి' కేసులో సిఎం జగన్ హాజరు కావాలి

- ఎన్ఐఎ కోర్టు

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

కోడికత్తి కేసులో విచారణకు హాజరుకావాలని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి ఎన్ఐఎ కోర్టు ఆదేశాలు జారీ చేసింది. ఏప్రిల్ 10న విచారణకు సిఎం జగన్ హాజరుకావాలని విజయవాడ ఎన్ఐఎ కోర్టు స్పష్టం చేసింది. ఈ కేసులో ముఖ్యమంత్రితోపాటు సిఎం పిఎ కె నాగేశ్వరరెడ్డి కూడా హాజరుకావాలని ఆదేశాలు జారీ చేసింది. కోడికత్తి కేసుపై విజయవాడ ఎన్ఐఎ కోర్టులో విచారణ జరుగుతోంది. మంగళవారం ఎయిర్‌పోర్ట్ అథారిటీ కమాండర్ దినేష్‌కుమార్‌ను విచారించింది. ఈ కేసుకు సంబంధించి కోడికత్తి, మరో చిన్నకత్తి, పర్సు, సెల్‌ఫోన్‌ను పోలీసులు కోర్టుకు అందజేశారు. తదుపరి విచారణను న్యాయస్థానం ఏప్రిల్ 10కి వాయిదా వేసింది.

జగన్ పాలనలో మైనార్టీలపై వేధింపులు, దాడులు

- టిడిపి అధికార ప్రతినిధి నసీర్ అహ్మద్

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

జగన్ పాలనలో ముస్లిం మైనార్టీలపై వేధింపులు, దాడులు చోటుచేసుకుంటున్నాయని టిడిపి అధికార ప్రతినిధి మహ్మద్ నసీర్ అహ్మద్ విమర్శించారు. దేశంలోని ఏ ముఖ్యమంత్రి చేయని అన్యాయం జగన్ మైనార్టీలకు చేశారని పేర్కొన్నారు. టిడిపి కార్యాలయం ఎన్‌టిఆర్ భవన్‌లో మంగళవారం ఆయన విలేకరులతో మాట్లాడారు. రాష్ట్రంలోని వక్ఫ్‌బోర్డు ఆస్తుల్ని వైసిపి నేతలే ఆక్రమిస్తుంటే జగన్, మైనార్టీశాఖ మంత్రి అంజాద్ బాషా చోద్యం చూస్తున్నారని విమర్శించారు. ఎన్నికలు సమీపిస్తుండటంతో వారిని వంచించడానికి కొత్త నాటకానికి తెరలేపారని అన్నారు.

చంద్రబాబు కోసమే జనసేన ఆవిర్భావ సభ

- ఎమ్మెల్యే పేర్ని నాని

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

చంద్రబాబు కోసమే జనసేన ఈ ఆవిర్భావ సభను నిర్వహిస్తున్నారని ఎమ్మెల్యే పేర్ని నాని విమర్శించారు. మచిలీపట్నంలో జరిగే జనసేన సభ తస్మదీయ దూషణ సభ తప్పితే ఏమీ లేదని అన్నారు. మంగళవారం అసెంబ్లీ మీడియా పాయింట్ వద్ద ఆయన మాట్లాడుతూ.. మనలోని లోపాలు ఏంటని రాజకీయ పార్టీకి విశ్లేషణ ఉండాలన్నారు. పవన్‌కు అది లేదని, చంద్రబాబు సేవ కోసమే పార్టీ పెట్టానని చెబుతూ పోతున్నారని ఎద్దేవా చేశారు. ఇప్పటం సభకు మచిలీపట్నం సభకు పెద్ద తేడా లేదన్నారు. కాపు కులాన్ని పోగేసి చంద్రబాబుకు ఊడిగం చేయడానికే ఈ సభ అని అన్నారు.

ప్రజాశక్తిపై స్పందన ఫోన్ : 9490099006

ప్రజల పత్రికకు ప్రజలే మార్గదర్శకులు. ప్రజాశక్తిలో మీకు నచ్చిన నచ్చని అంశాలను ఎప్పటికప్పుడు మా దృష్టికి తీసుకువస్తే మరింత పదును పెట్టుకోవడానికి వీలవుతుంది.

94900 99006 ఫోన్ నెంబర్‌కు ఆదివారం మినహా ప్రతి రోజూ మధ్యాహ్నం 12 నుంచి సాయింత్రం 6 గంటల మధ్య మీ అభిప్రాయాలు తెలియజేయవచ్చు. మీరు చెప్పేది క్లుప్తంగా సూటిగా పద్ధతిగా వుండాలి. ఇప్పటికే చాలా మంది పంపుతున్న విమర్శలు, సూచనలు మాకు బాగా ఉపయోగపడుతున్నాయి. వారందరికీ కృతజ్ఞతలు.

అభిప్రాయాలు పంపదలిస్తే..

స్పందన, ప్రజాశక్తి తెలుగు డైలీ, ప్రజాశక్తి భవనం-అమరరెడ్డి కాలనీ, అరవింద హైస్కూల్ దగ్గర, తాడేపల్లి, గుంటూరు జిల్లా - 522 501కు కానీ **editorprajasakthi@gmail.com**కు పంపవచ్చు.

గెలవని స్థానాలనే బిసిలకు ఇస్తారు : శ్రీనివాసులు

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

గెలవని స్థానాల్లో బిసి, ఎస్‌సి అభ్యర్థులను పోటీకి పెట్టడం చంద్రబాబుకు అలవాటేనని ప్రభుత్వ విప్ కె శ్రీనివాసులు పేర్కొన్నారు. మంగళవారం ఆయన మీడియా పాయింట్ వద్ద మాట్లాడుతూ.. ఎమ్మెల్యేల కోటాలో ఎమ్మెల్సీగా టిడిపి గెలిచే అవకాశం లేదని తెలిసినా పంచుమర్తి అనురాధతో నామినేషన్లు వేయించారని ఆరోపించారు. గతంలో రాజ్యసభ ఎన్నికల్లో కూడా వర్లరామయ్యను ఇదే రీతిలో పోటీ చేయించారని గుర్తు చేశారు. గెలిచే ఎన్నికల్లో మాత్రం ఆయన సామాజిక తరగతి వారిని ఎంపిక చేసుకుంటారని అన్నారు. టిడిపి సభ్యులు అసెంబ్లీకి వచ్చి ప్రజా సమస్యలపై మాట్లాడాలని కోరారు. చంద్రబాబు అసెంబ్లీకి రావాలని తాము కోరుకుంటున్నామని తెలిపారు

కిరణ్ వల్ల బిజెపికి ఒక్క ఓటూ రాదు : దొక్కా

మాజీ ముఖ్యమంత్రి నల్లారి కిరణ్‌కుమార్ రెడ్డి బిజెపిలో చేరడం వల్ల ఆ పార్టీకి ఒక్క ఓటూ పెరగదని ప్రభుత్వ విప్ దొక్కా మాణిక్య వరప్రసాద్ పేర్కొన్నారు. అసెంబ్లీ మీడియా పాయింట్ వద్ద మంగళవారం ఆయన మాట్లాడుతూ.. రాష్ట్ర విభజన వల్ల రాష్ట్రానికి తీరని నష్టం జరగడానికి కిరణ్‌కుమార్ రెడ్డి ప్రధాన కారకుడన్నారు.

అభివృద్ధి ఊసే లేదు

- ఒక్క డిఎస్‌సి ఇవ్వని వైసిపి సర్కారు
- 2.60 లక్షల ఉద్యోగాల భర్తీ ఎప్పుడు?
- లక్ష్యం లేని సాగునీటి ప్రాజెక్టులు
- పట్టభద్రుల ఎన్నికల్లో ప్రజాస్వామ్యం అపహాస్యం
- పిడిఎఫ్ ఎమ్మెల్సీల విమర్శలు



మీడియాతో మాట్లాడుతున్న పిడిఎఫ్ ఎమ్మెల్సీలు

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

బడ్జెట్ సమావేశాల సందర్భంగా గవర్నరు చేసిన ప్రసంగంలో అభివృద్ధి ఊసేలేదని పిడిఎఫ్ ఎమ్మెల్సీలు అన్నారు. శాసనమండలిలో పిడిఎఫ్ పక్షం నాయకులు విఠపు బాలసుబ్రమణ్యం, ఎమ్మెల్సీలు కెఎస్ లక్ష్మణరావు, ఐ వెంకటేశ్వరరావు, షేక్ సాబ్జీ మంగళవారం అసెంబ్లీ మీడియా పాయింట్ వద్ద మాట్లాడుతూ.. ఆరోగ్యశ్రీ ద్వారా రూ.కోట్లు ఖర్చు పెడుతున్నా ప్రభుత్వ ఆస్పత్రులను బలోపేతం చేయడం లేదన్నారు. గత పదేళ్లలో 54 సాగునీటి ప్రాజెక్టులు చేపట్టగా, ఇంతవరకు 14 మాత్రమే పూర్తయ్యాయని, 2 ప్రాజెక్టులు పాక్షికంగా పూర్తయ్యాయని తెలిపారు. పోలవరం, వెలుగొండ ఎప్పటికి పూర్తవుతాయో గవర్నరు ప్రసంగంలో చెప్పలేకపోయారని అన్నారు. ఈ ప్రభుత్వానికి ప్రాజెక్టులు ప్రాధాన్యతగా లేవన్నారు. కాంట్రాక్టు ఉద్యోగులను పర్మినెంటు చేస్తామని చెప్పి... కనీస వేతనం ఇచ్చామంటూ చేతులు దులుపుకున్నారని అన్నారు. పర్మినెంటు చేసే ప్రస్తావన లేదన్నారు. సంక్షేమ పథకాలను మాత్రమే గవర్నరుతో చెప్పించిన ప్రభుత్వం రాబోయే కాలంలో రాష్ట్రాన్ని ఎలా అభివృద్ధి పథంలో నడిపిస్తుందో చెప్పలేకపోయిందన్నారు. పంటలకు గిట్టుబాటు ధరలు, కౌలు రైతుల సమస్యల ప్రస్తావన లేదన్నారు. గత నాలుగేళ్లలో ఒక్క డిఎస్‌సి నోటిఫికేషన్ కూడా జారీ చేయని ప్రభుత్వం ఇదేనని అన్నారు. ప్రతిఏటా జనవరిలో ఇస్తామన్న జాబ్ కేలండరు ప్రస్తావన లేదన్నారు. రాష్ట్రంలో 50,670 ఉపాధ్యాయ పోస్టులు ఖాళీగా ఉన్నాయని, అయినా ఒక్క నోటిఫికేషనూ ఇవ్వలేదన్నారు. గ్రామాల్లో ఏకోపాధ్యయ పాఠశాలలు పెరిగిపోతున్నాయని అన్నారు. ఉపాధ్యాయులకు ప్రమోషన్లు ఇవ్వడం లేదన్నారు. క్రమంగా ఏకోపాధ్యాయ పాఠశాలలను ఎత్తివేయడానికి ప్రయత్నిస్తున్నారని పేర్కొన్నారు.

రాష్ట్ర వ్యాప్తంగా 2.46 లక్షల ఉద్యోగాలు ఖాళీగా ఉన్నా.. ఇంత వరకు భర్తీ గురించి పట్టించుకోవడం లేదన్నారు. అవుట్‌సోర్సింగ్, స్కీమ్ వర్కర్ల సమస్యలను పట్టించుకోవడం లేదన్నారు. వ్యవసాయ రంగానికి వైసిపి మేనిఫెస్టోలో పెట్టిన అంశాలను అమలు చేయలేదన్నారు. ప్రధానంగా ధరల స్థిరీకరణ గురించి పట్టించుకోలేదన్నారు. రాష్ట్రంలో ఆహార ధాన్యాల ఉత్పత్తి బాగుందని చెప్పుకుంటున్నా.. 10 లక్షల ఎకరాల్లో ఏ పంటలూ వేయకుండా ఖాళీగా ఉంచిన విషయాన్ని విస్మరించరాదన్నారు. నీరు సమృద్ధిగా ఉన్నా.. రైతులు పంటలు వేయడానికి ముందుకు రాలేదన్నారు. సంక్షేమ పథకాల అమలుతోపాటు మౌలిక వసతుల కల్పన, సాగునీటి ప్రాజెక్టులు, విద్యా, వైద్య రంగాల పటిష్టతకు ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని కోరారు. ఎమ్మెల్సీ ఎన్నికల్లో వైసిపి ప్రభుత్వం ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేసిందన్నారు. ఎమ్మెల్సీ ఎన్నికలు కూడా రీపోలింగ్ జరపాల్సిన అగత్యం ఏర్పడటం దారుణమన్నారు.

ఆర్‌ఒసి సమాధానాన్ని సిఐడికి పంపుతా

- మార్గదర్శి వ్యవహారంపై ఉండవల్లి వెల్లడి

ప్రజాశక్తి - రాజమహేంద్రవరం ప్రతినిధి

గతంలో మార్గదర్శి వ్యవహారంలో రిజిస్ట్రార్ ఆఫ్ కంపెనీస్ (ఆర్‌ఒసి) తనకు ఇచ్చిన సమాధానాన్ని సిఐడి అధికారులకు పంపుతానని మాజీ ఎంపి ఉండవల్లి అరుణకుమార్ చెప్పారు. రాజమహేంద్రవరంలో మంగళవారం ఆయన విలేకర్లతో మాట్లాడారు. తప్పు చేశారా? లేదా? అనే విషయం తేల్చుమంటున్నానే తప్ప మార్గదర్శిలో డబ్బులు ఎగ్గొట్టారని తాను ఎప్పుడూ అనలేదన్నారు. అలాగే శిక్షించాలని కూడా కోరుకోవడం లేదని తెలిపారు. మార్గదర్శిపై ఎవరూ ఫిర్యాదు చేయలేదనడం సరికాదన్నారు. మార్గదర్శిపై 2008లో రిజిస్ట్రార్ ఆఫ్ చిట్స్‌కి అప్పటి ఎమ్మెల్యే వట్టి వసంతకుమార్ ఫిర్యాదు చేశారని తెలిపారు. సభ్యుల నుంచి తీసుకున్న డిపాజిట్లను సెక్షన్ 14(2) కింద బ్యాంకులో జమ చేయాలే తప్ప, వేరే సంస్థల్లో పెట్టుబడులుగా మళ్లించరాదనే విషయాన్ని అధికారులు తేల్చారని చెప్పారు. మార్గదర్శిలో అలా జరగలేదన్నారు. డిపాజిట్ల సొమ్ముని మ్యూచువల్ ఫండ్స్‌లో పెట్టుబడిగా పెట్టారని, ఇది చట్ట విరుద్ధమని పేర్కొన్నారు. సభ్యుల ఆమోదంతోనే సేకరించామని అప్పట్లో మార్గదర్శి తరుపున వివరణ కూడా ఇచ్చేరన్నారు. ఇది తప్పా, కాదా అనేది తేల్చాలని అప్పటి కేంద్ర ఆర్థిక మంత్రి చిదంబరానికి తాను ఫిర్యాదు చేశానని తెలిపారు. ఆయన దాన్ని ఆర్‌బిఐకి, రాష్ట్ర ప్రభుత్వానికి పంపించారని గుర్తు చేశారు. అసలు రామోజీరావుకి మార్గదర్శికి సంబంధం ఏమిటని? తనపై రూ.50 లక్షలకు పరువు నష్టం కేసు వేసిన అఫిడవిట్‌పై రాజాజీ అనే వ్యక్తి సంతకం చేశారని ఉండవల్లి తెలిపారు. స్టాంప్స్ అండ్ రిజిస్ట్రేషన్ అధికారులు, సిఐడి అధికారులు ప్రస్తుతం మార్గదర్శిలో తనిఖీలు చేస్తున్న సందర్భంగా 2012లో తాను చేసిన ఫిర్యాదు మేరకు ఆర్‌ఒసి ఇచ్చిన 54పేజీల సమాధానాన్ని సిఐడి అధికారులకు పంపిస్తానని చెప్పారు.

తిరుపతి మొత్తం రీ-పోలింగ్

అఖిలపక్షం డిమాండ్

ప్రజాశక్తి-తిరుపతి సిటీ/టౌన్

అక్రమాలకు నిలయంగా తిరుపతిలో పట్టభద్రులు, ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికలు జరిగాయని, అన్ని కేంద్రాల్లో రీ పోలింగ్ నిర్వహించాలని సిపిఎం, సిపిఐ, టిడిపి, జనసేన, కాంగ్రెస్, ఆర్‌పిఐ డిమాండ్ చేశాయి. తిరుపతిలో గల బైరాగిపట్టెడలోని సిపిఐ కార్యాలయంలో రాజకీయ పార్టీల నాయకుల సమావేశం మంగళవారం జరిగింది. ఈ సందర్భంగా సిపిఐ రాష్ట్ర కార్యదర్శి రామకృష్ణ మాట్లాడుతూ.. ఎమ్మెల్సీ ఎన్నికలను సజావుగా జరపడంలో ఎన్నికల సంఘం ఘోరంగా విఫలమైందని విమర్శించారు. అన్ని వ్యవస్థలను నాశనం చేసినట్లు మండలి ఎన్నికలనూ సిఎం జగన్ భ్రష్టు పట్టించారని ధ్వజమెత్తారు.

దొంగ ఓట్లు, డబ్బుల పంపిణీతో ఎమ్మెల్సీ ఎన్నికలను రాష్ట్ర ప్రభుత్వం అపహాస్యం చేసిందన్నారు. రానున్న రోజుల్లో వైసిపిని వ్యతిరేకించే ఏ పార్టీతోనైనా కలిసి పనిచేస్తామని చెప్పారు. సిపిఎం నాయకులు జి.బాలసుబ్రమణ్యం, టిడిపి మాజీ ఎమ్మెల్యే సుగుణమ్మ, రిపబ్లికన్ పార్టీ ఆఫ్ ఇండియా రాష్ట్ర అధ్యక్షులు పి.అంజయ్య, కాంగ్రెస్ నాయకులు మాంగటి గోపాల్‌రెడ్డి మాట్లాడారు. తిరుపతిలోని అన్ని బూతుల్లోనూ పారదర్శకంగా మరోసారి ఎన్నికలను నిర్వహించాలని డిమాండ్ చేశారు.

రీ పోలింగ్‌కు ఏర్పాట్లు పూర్తి : కలెక్టర్

ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు ప్రకాశం - నెల్లూరు - చిత్తూరు పట్టభద్రుల నియోజకవర్గ శాసనమండలి ఎన్నికలకు సంబంధించి తిరుపతిలో రెండు పోలింగ్ కేంద్రాల్లో బుధవారం రీ పోలింగ్ నిర్వహించనున్నారు. చిన్నబజారువీధి ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాల (229), సత్యనారాయణపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల (233)ల్లో రీ పోలింగ్‌కు ఏర్పాట్లు పూర్తయ్యాయని తిరుపతి కలెక్టర్ కె.వెంకటరమణారెడ్డి తెలిపారు. పోలింగ్ కేంద్రాల వద్ద ఓటరు స్లిప్పులు సిద్ధంగా ఉన్నాయని, పట్టభద్రుల ఓటర్లు తప్పనిసరిగా తమ ఓటు హక్కు వినియోగించుకోవాలని కోరారు. ఎన్నిక రోజు ఈ రెండు పాఠశాలలకు సెలవులు ప్రకటించాలని డిఇఒను కలెక్టర్ ఆదేశించారు.

గవర్నరుతో అసత్యాలు

- విభజన చట్టం, రాజధానిపై లేని ప్రస్తావన
- టిడిపి ఎమ్మెల్యేలు

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

అసెంబ్లీలో గవర్నరు ప్రసంగం అసత్యాలు, అబద్ధాలతో సాగిందని టిడిపి ఎమ్మెల్యేలు పయ్యావుల కేశవ్, నిమ్మల రామానాయుడు, గోరంట్ల బుచ్చయ్య చౌదరి, బెందాళం అశోక్ విమర్శించారు. నాలుగేళ్ల జగన్ సాగించిన విధ్వంసకరపాలనను మెరుగ్గా చూపే ప్రయత్నం చేశారని ఆరోపించారు. అసెంబ్లీ ప్రాంగణం వద్ద మంగళవారం వారు విలేకరులతో మాట్లాడారు. ప్రభుత్వం రాసిచ్చిన అబద్ధాలు చదవలేక చాలాసార్లు గవర్నరు తడబడ్డారని పేర్కొన్నారు. 3, 4, 5 తరగతుల్ని రద్దు చేసిన ప్రభుత్వం విద్యా వ్యవస్థ గురించి మాట్లాడటం సిగ్గుచేటని అన్నారు. ప్రసవం కోసం డోలీలు, మంచాలపై వెళ్లాల్సిన దుస్థితికి మహిళలు రావడం, మృతదేహాలను ద్విచక్ర వాహనాలపై తీసుకెళ్లడమే ప్రభుత్వం వైద్యం రగంలో సాధించిన ప్రగతా? అని ప్రశ్నించారు. ఐదేళ్లలో 25 లక్షల ఇళ్లు కట్టిస్తామన్న జగన్ హామీ ఏమైందన్నారు. ఎప్పటి నుంచో ఉన్న 5 లక్షల పింఛన్లకు ప్రభుత్వం కోతపెట్టిందన్నారు. విభజన చట్టం కాలపరిమితి 10 నెలల్లో ముగుస్తున్న తరుణంలో గవర్నరు ప్రసంగంలో ప్రభుత్వం ఎక్కడా ఈ అంశాన్ని ప్రస్తావించలేదన్నారు. రైతులు నానా అవస్థలు పడుతూ పండించిన పంట ఉత్పత్తులు కూడా అమ్ముకోలేక విలపిస్తున్నారని పేర్కొన్నారు. రైతు భరోసా కేంద్రాలు రైతు భక్షక కేంద్రాలుగా మారాయని, అవి గొప్పగా పనిచేస్తున్నట్లు చెప్పించారని అన్నారు. పాత గవర్నరును అప్పుల కోసం తాకట్టుపెట్టారని, కొత్త గవర్నరు స్థాయిని తగ్గించి గవర్నరు వ్యవస్థను అవమానించారని విమర్శించారు. ముఖ్యమంత్రిని పొగడటం, ఆయనకు అనుకూలంగా పనిచేయడం, ఆయన ఆదేశాలే శిరోధార్యం అన్నట్లు రాజ్యాంగ వ్యవస్థలు పనిచేస్తున్నాయని అన్నారు. విశాఖే రాజధాని అని బయట వేదికలపై మాట్లాడే ముఖ్యమంత్రి, ఆర్థికశాఖ మంత్రి, శాసనసభలో మాత్రం రాష్ట్ర రాజధాని ఏదో స్పష్టం చేయరని అన్నారు. రాష్ట్రంలో ఎక్కడా అమల్లో లేని దిశా చట్టం గురించి గవర్నరుతోనే అబద్ధాలు చెప్పించారని ఆరోపించారు. నీటిపారుదల ప్రాధాన్యత ప్రభుత్వానికి లేదని విమర్శించారు. అందుకే ఏం చేశామో చెప్పుకోలేక క్లీన్ డ్రింకింగ్ వాటర్ గురించి చెప్పించారని పేర్కొన్నారు. చేనేత, చేతివృత్తుల ప్రస్తావన ప్రసంగంలో ఎక్కడా లేదని అన్నారు. జగనన్న, వైఎస్‌ఆర్ పేర్లు తప్ప ఎక్కడా కొత్తపదాలు లేవని తెలిపారు. కేవలం అప్పుల కోసమే ప్రభుత్వం జిడిపి 14 శాతం ఉన్నట్లు అబద్ధాలు చెప్పిందని విమర్శించారు. 40 రోజులు నిర్వహించాల్సిన బడ్జెట్ సమావేశాలను 10 రోజులకే పరిమితం చేయడం బాధాకరమని తెలిపారు.

గవర్నరు ప్రసంగంపై టిడిపి నిరసన

- అసెంబ్లీ నుంచి బాయ్‌కాట్

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

రాష్ట్ర బడ్జెట్ సమావేశాల సందర్భంగా మొదటి రోజు మంగళవారం శాసనమండలి, శాసనసభల సంయుక్త సమావేశంలో గవర్నరు అబ్దుల్ నజీర్ చేసిన ప్రసంగం పట్ల టిడిపికి చెందిన ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు నిరసన వ్యక్తం చేశారు. గవర్నరు ప్రసంగంలో అంశాలవారీ అబద్ధాలను చదివిస్తున్నారని టిడిపి ఎమ్మెల్యేలు కింజరాపు అచ్చెన్నాయుడు, గోరంట్ల బుచ్చయ్య చౌదరి, పయ్యావుల కేశవ్, ఎమ్మెల్సీ చిక్కాల రామచంద్రారావు తదితరులు ప్రసంగాన్ని బాయ్‌కాట్ చేశారు. గవర్నరు తన ప్రసంగంలో మహిళల భద్రత కోసం దిశ యాప్‌ను ప్రభుత్వం తీసుకొచ్చిందని చెప్పగానే కేంద్రం దిశను రిజెక్టు చేసిందని అన్నారు. శాంతిభద్రతలపై మాట్లాడేటప్పుడు కూడా రాష్ట్రంలో శాంతిభద్రతలు పూర్తిగా దెబ్బతిన్నాయని అరిచారు. రైతులకు రైతు భరోసా, పిఎం కిసాన్ కింద బటన్ నొక్కి రైతుల ఖాతాల్లో నగదును జమచేస్తున్నారని అనగానే కేంద్ర ప్రభుత్వం రైతుల ఖాతాల్లో డబ్బును జమ చేశాక జగన్‌మోహన్‌రెడ్డి ఉత్తుత్తి బటన్ నొక్కారని అన్నారు. రాష్ట్రంలో డెయిరీ వ్యవస్థను నిర్వీర్యం చేసేలా మొత్తం అమూల్‌కు కట్టబెడుతున్నారని విమర్శించారు. రాష్ట్రంలో పవర్ హాలిడే, క్రాప్ హాలిడే అమలు చేస్తున్నారని విమర్శించారు. కేంద్ర ప్రభుత్వం పంటల బీమా అమలు బాగాలేదని కామెంట్ చేసిందని పేర్కొన్నారు. సాగునీటి ప్రాజెక్టులకు సంబంధించి మాట్లాడేటప్పుడు ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలంతా లేచి అబద్ధాలు చెబుతున్నారని, వాటిని వినలేక బాయ్‌కాట్ చేస్తున్నామని చెప్తూ టిడిపి ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు బయటకు వెళ్లిపోయారు.

'ఉక్కు' రక్షణకు ఎంపిలు పోరాడాలి

- విశాఖ ఉక్కు పరిరక్షణ పోరాట కమిటీ

ప్రజాశక్తి - ఉక్కునగరం (విశాఖపట్నం)



విశాఖ ఉక్కు కర్మాగారం ప్రయివేటీకరణకు వ్యతిరేకంగా ఎంపిలంతా పోరాటంలోకి రావాలని విశాఖ ఉక్కు పరిరక్షణ పోరాట కమిటీ కోరింది. పార్లమెంట్‌లో ప్రశ్నించే సరళిని మార్చాలని విజ్ఞప్తి చేసింది. స్టీల్‌ప్లాంట్ ప్రయివేటీకరణకు వ్యతిరేకంగా విశాఖ ఉక్కు పరిరక్షణ పోరాట కమిటీ ఆధ్వర్యాన కూర్మన్నపాలెం కూడలిలో చేపట్టిన రిలే నిరాహార దీక్షలు మంగళవారానికి 762వ రోజుకు చేరాయి. దీక్షల్లో ఎఫ్ఎండి, ఆర్ఎస్ అండ్ ఆర్ఎస్, సిఎంఇ, ప్లాంట్ డిజైన్, స్టీల్‌ప్లాంట్ జనరల్ హాస్పిటల్ విభాగాలకు చెందిన ఉద్యోగులు కూర్చున్నారు. వారినుద్దేశించి స్టీల్ సిఐటియు కార్యదర్శి యు.రామస్వామి, పోరాట కమిటీ నాయకులు డివి.రమణారెడ్డి, యువి.రావు, కృష్ణంరాజు మాట్లాడారు. పార్లమెంట్‌లో ఎంపిలు స్టీల్‌ప్లాంట్ సమస్యను ప్రశ్నలతోనే సరిపెడుతున్నారని, ఇంకెప్పుడు పోరాటం చేస్తారని ప్రశ్నించారు. కేంద్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా పోరాడకుండా కేవలం ప్రశ్నించడంతోనే సమయం వృథా చేయడం తగదన్నారు. ప్రస్తుత ప్రశ్నా సరళని మార్చాలని అనేకసార్లు పోరాట కమిటీ విజ్ఞప్తి చేసిన విషయాన్ని గుర్తు చేశారు. స్టీల్ ప్లాంట్ పూర్తి సామర్థ్యంతో నడుస్తున్నా నష్టాలు వస్తున్నాయని కేంద్ర ఉక్కు సహాయ మంత్రి ఫగ్గన్ సింగ్ కులస్థే పార్లమెంట్‌లో చెప్పడం దురదృష్టకరమన్నారు. ప్రజలను తప్పుదోవ పట్టిస్తూ నష్టాల కంపెనీగా ముద్రవేయాలని కేంద్రం కుట్రలు పన్నుతోందని విమర్శించారు. దీక్షల్లో నాయకులు ఐ.శ్రీను, వరసాల బాలకృష్ణ, వెంకటరావు, డి.మధు, శ్రీనివాసనాయుడు పాల్గొన్నారు.

నేటి నుంచి ఇంటర్ పరీక్షలు

- నిమిషం నిబంధన వర్తింపు
- 10 లక్షల మంది హాజరు

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

రాష్ట్ర వ్యాప్తంగా ఇంటర్మీడియట్ పరీక్షలు బుధవారం నుంచి ప్రారంభం కానున్నాయి. ఏప్రిల్ 4 వరకు ఈ పరీక్షలు జరగనున్నాయి. రాష్ట్ర వ్యాప్తంగా 10,03,990 మంది విద్యార్థులు ఈ పరీక్షలు రాయనున్నారు. పరీక్షలకు సంబంధించిన ఏర్పాట్లను ఇంటర్మీడియట్ బోర్డు పూర్తి చేసింది. వీరికోసం 1,489 పరీక్ష కేంద్రాలను సిద్ధం చేసింది. ఉదయం 9 నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు పరీక్షలు జరగనున్నాయి. మొదటి సంవత్సరం విద్యార్థులు 4,84,197 మంది, ద్వితీయ సంవత్సరం 5,19,793 మంది పరీక్షలకు హాజరవ్వనున్నారు. బుధవారం నుంచి మొదటి సంవత్సరం విద్యార్థులకు, గురువారం నుంచి ద్వితీయ సంవత్సరం విద్యార్థులకు పరీక్షలు ప్రారంభం కానున్నాయి. పరీక్ష కేంద్రానికి అరగంట ముందే చేరుకోవాలి. 9 గంటల తరువాత నిమిషం ఆలస్యమైనా పరీక్ష కేంద్రంలోకి అనుమతించ బోమని ఇప్పటికే ఇంటర్ బోర్డు వెల్లడించింది. విద్యార్థులు కచ్చితంగా హాల్ టిక్కెట్లను పరీక్ష కేంద్రాలకు తీసుకెళ్లాలి. పరీక్షలకు సంబంధించిన సమస్యల పరిష్కారం కోసం బోర్డు టోల్‌ఫ్రీ నెంబర్ 18004257635ను ఏర్పాటు చేసింది. హాల్ టిక్కెట్లను పబ్లిక్ డొమైన్‌లో బోర్డు ఉంచింది. విద్యార్థులే హాల్ టిక్కెట్లను సొంతంగా డౌన్‌లోడ్ చేసుకునే అవకాశం కల్పించింది. హాల్ టిక్కెట్లపై ప్రిన్సిపల్ సంతకం ఉండాల్సిన అవసరం కూడా లేదని బోర్డు వెల్లడించింది. విజయవాడ కృష్ణలంకలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల పరీక్ష కేంద్రాన్ని పాఠశాల విద్యాశాఖ ముఖ్యకార్యదర్శి ప్రవీణ్ ప్రకాష్, ఇంటర్మీడియట్ బోర్డు కార్యదర్శి ఎంవి శేషగిరిబాబు మంగళవారం సందర్శించారు. తరగతి గదులు, సిసి కెమెరాల పనితీరును పరిశీలించి తగు సూచనలు చేశారు.

యాప్‌తో ప్రశ్నలకు సమాధానాలు

- మండలి ఛైర్మన్, స్పీకరు ఆదేశం

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు అడిగే ప్రశ్నలకు వెంటనే సమాధానాలు ఇచ్చే విధంగా చర్యలు తీసుకోవాలని అధికారులకు మండలి ఛైర్మన్ కొయ్యే మోషన్ రాజు, అసెంబ్లీ స్పీకరు తమ్మినేని సీతారాం ఆదేశించారు. అసెంబ్లీ సమావేశాల నిర్వహణపై మంగళవారం సాయంత్రం ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి జవహర్‌రెడ్డి, డిజిపి రాజేంద్రనాథ్‌రెడ్డితోపాటు వివిధ శాఖల అధికారులతో వారు సమీక్షించారు. సమావేశంలో శాసనసభ వ్యవహారాల మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్‌రెడ్డి, చీఫ్ విప్ ముదునూరి ప్రసాదరాజు తదితరులు పాల్గొన్నారు. ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పటిష్ట చర్యలు తీసుకోవాలని పోలీస్ అధికారులకు సూచించారు. సభ్యులకు సకాలంలో సమాధానాలు ఇచ్చేందుకు, పిటిషన్ల పరిష్కారం కోసం ప్రత్యేక యాప్ రూపొందించాలన్నారు.



8 రోజులు 8 అంశాలు లేవనెత్తాలి

- టిడిపి శాసనసభా పక్షంలో చంద్రబాబు

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

అసెంబ్లీ సమావేశాల్లో ప్రస్తావించాల్సిన అంశాలపై టిడిపి అధినేత చంద్రబాబు నాయుడు ఆ పార్టీ ఎమ్మెల్సీ, ఎమ్మెల్యేలకు దిశానిర్దేశం చేశారు. సమావేశాలు 8 రోజులు జరుగుతున్న నేపథ్యంలో ఒక్కో రోజు ఒక్కో అంశాన్ని ఉభయ సభల్లో లేవనెత్తాలని పిలుపునిచ్చారు. టిడిపి శాసన సభాపక్ష సమావేశం ఆ పార్టీ కార్యాలయం ఎన్‌టిఆర్ భవన్‌లో చంద్రబాబు అధ్యక్షతన మంగళవారం జరిగింది. విద్యుత్ ఛార్జీల పెంపుదలకు వ్యతిరేకంగా అసెంబ్లీలో గళమెత్తాలని, అదే రోజు విద్యుత్ సబ్‌స్టేషన్ల వద్ద పార్టీ నేతలతో ఆందోళన చేయాలని పిలుపునిచ్చారు. రాష్ట్ర ప్రభుత్వం తీసుకొచ్చిన జిఓ 1కు వ్యతిరేకంగా కూడా ఇలాంటి నిరసనే చేపట్టాలని సూచించారు. నిత్యావసర ధరల పెరుగుదల, రైతులు ఎదుర్కొంటున్న సమస్యలు, సాగునీటి రంగం, యువతకు ఉపాధి వంటి అంశాలపై అసెంబ్లీలో ప్రభుత్వంపై ఒత్తిడి తేవాలని చెప్పారు.

రాష్ట్ర డేటా సెంటర్ సర్వర్ డౌన్

- నిలిచిన పలు సేవలు

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

రాష్ట్ర ప్రభుత్వానికి సంబంధించిన డేటా సెంటర్ సర్వర్ మంగళవారం డౌన్ అయింది. దీంతో రాష్ట్ర వ్యాప్తంగా ఉద్యోగుల అటెండెన్స్ యాప్, వెబ్ ఆధారిత సేవలు, ఐటి సేవలు, డిజిటల్ పౌర సేవలకు అంతరాయం ఏర్పడింది. రిజిస్ట్రేషన్, రెవెన్యూ, ఆరోగ్య శ్రీతో పాటు పలు సేవలు నిలిచిపోయాయి. సర్వర్ షాటవుట్ వల్ల ఈ సమస్య ఏర్పడిందని ఇన్‌ఫర్మేషన్ టెక్నాలజీ, ఎలక్ట్రానిక్ కమ్యూనికేషన్‌శాఖ అధికారులు తెలిపారు. మంగళవారం సాయంత్రానికి సర్వర్ మరలా పునరుద్ధరణ జరగడంతో ఈ సేవలు యథాతథంగా కొనసాగుతున్నాయి.

అంకెల గారడీ ప్రసంగం

(మొదటి పేజి తరువాయి)

వెల్లడించారు. వైఎస్సార్ జలకళ పూర్తిగా విఫలమైందని, జగనన్న పాలవెల్లువను అమూల్‌కు కట్టబెట్టారని, సంస్కరణల పేరుతో ఆస్తి పన్ను పెంచారని పేర్కొన్నారు. చెత్తపన్ను విధించారని, అనేక పట్టణాలకు మంచినీరు లేక విలవిల్లాడుతున్న వాస్తవాన్ని విస్మరించారని అన్నారు. రాష్ట్ర ప్రజలు ఎంతో ఆశతో ఎదురు చూస్తున్న పోలవరం ప్రాజెక్టులో పునరావాసం కేవలం 22 శాతమే పూర్తయిందని చెప్పారని, 78 శాతం పెండింగులో ఉండగా ప్రాజెక్టు ఎలా పూర్తవుతుందని ప్రశ్నించారు. వ్యవసాయ పంపుసెట్లకు స్మార్ట్ మీటర్లు పెట్టి రూ.6,500 కోట్లు కట్టబెట్టి ఏం సాధించారో చెప్పలేకపోయారని ఆగ్రహం వ్యక్తం చేశారు. చిన్న తరహా పరిశ్రమలకు ప్రోత్సాహం లేకపోగా టెక్స్‌టైల్స్, చక్కెర, డెయిరీ, ఆయిల్ మిల్లులు, పరిశ్రమలు సంక్షోభాన్ని ఎదుర్కొంటున్నాయని పేర్కొన్నారు. స్థానికులకు 75 శాతం ఉద్యోగాలు కలగానే మిగిలిపోయిందని, గ్రామీణ ఉపాధి పథకం బకాయిల గురించిన ప్రస్తావన లేదని వివరించారు. భూరక్ష హక్కు పత్రాల పేరుతో చేసిన సర్వే కొత్త సమస్యలను సృష్టించి రైతులకు లేని చిక్కులను కొనితెచ్చిందని, ధరల పెరుగుదల అరికట్టే విషయంగా గానీ, వెనుకబడిన ప్రాంతాల అభివృద్ధి గురించి చెప్పలేదని వెల్లడించారు. ప్రజా సమస్యలను విస్మరించి ప్రభుత్వ గొప్పలను చెప్పుకోవడానికి అసెంబ్లీ వేదికగా గవర్నరు ప్రసంగం సాగిందని తెలిపారు. చర్విత చరణంగా సాగుతున్న ఇలాంటి ప్రసంగాలతో రాష్ట్రానికి ఒరిగేదేమీ లేదని శ్రీనివాసరావు విమర్శించారు.

పాఠశాలలకు కాపలాదారులు

- 5,338 మంది నైట్‌వాచ్‌మెన్ల నియామకానికి గ్రీన్‌సిగ్నల్
- ఎపి గ్రామ, వార్డు సచివాలయ వ్యవస్థకు చట్టబద్ధత బిల్లు-2023కు ఆమోదం
- రిజిస్ట్రేషన్ సేవలకు ఇ-స్టాంపింగ్ విధానం
- మంత్రివర్గ నిర్ణయాలు

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

రాష్ట్రంలోని పాఠశాలలకు కాపలాదారులను ప్రభుత్వం నియమించనుంది. రాష్ట్ర వ్యాప్తంగా 5,338 ప్రభుత్వ పాఠశాలలకు సంబంధించి నైట్ వాచ్‌మెన్‌ల పోస్టులను పేరెంట్స్ కమిటీ ఆధ్వర్యాన భర్తీ చేసేందుకు అనుమతినిస్తూ మంత్రి మండలి తీర్మానించింది. రూ.6 వేల గౌరవ వేతనం అమ్మఒడి ద్వారా జమ చేసుకుంటున్న టాయిలెట్ మెయిన్‌టెన్స్ ఫండ్ (టిఎంఎఫ్) నుంచి ఇవ్వాలని కేబినెట్ నిర్ణయించింది. సిఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అధ్యక్షతన మంగళవారం జరిగిన మంత్రివర్గ సమావేశంలో 45 అంశాలకు మంత్రిమండలి ఆమోదముద్ర వేసింది. అనంతరం కేబినెట్ నిర్ణయాలను మంత్రి చెల్లుబోయిన వేణుగోపాలకృష్ణ మీడియాకు వెల్లడించారు. ఎపి మహిళా కమిషన్ పదవీకాలానికి సంబంధించి ఉమెన్ కమిషన్ యాక్ట్-1998 సవరణలకు కేబినెట్ ఆమోదముద్ర వేసింది. మహిళా కమిషన్ పదవీ కాలాన్ని ఐదేళ్ల నుంచి రెండేళ్లకు మార్పు చేస్తూ తీర్మానానికి నిర్ణయించింది. ఆంధ్రప్రదేశ్ స్టేట్ మైనార్టీస్ కమిషన్ యాక్ట్-1998 సవరణ బిల్లుకు ఆమోదంతోపాటు కమిషన్ పదవీ కాలాన్ని మూడేళ్ల నుంచి రెండేళ్లకు మార్పు చేస్తూ నిర్ణయం తీసుకుంది. పదవీకాలం ముగిసిన తర్వాత కూడా అదనంగా మరో రెండేళ్లు పొడిగించేలా మార్పు చేస్తూ తీసుకున్న నిర్ణయాన్ని కేబినెట్ ఆమోదముద్ర వేసింది. స్టేట్ షెడ్యూల్డ్ క్యాస్ట్ కమిషన్ యాక్ట్-2019 సవరణ బిల్లుకు కేబినెట్ ఆమోదం తెలిపింది. ఛైర్మన్ సభ్యుల పదవీకాలాన్ని మూడేళ్ల నుంచి రెండేళ్లకు మార్పు చేస్తూ కేబినెట్ నిర్ణయం తీసుకుంది. ఎపి షెడ్యూల్డ్ క్యాస్ట్ సబ్‌ప్లాన్ అండ్ ట్రైబల్ సబ్‌ప్లాన్ (ఆర్థిక వనరుల ప్రణాళిక, కేటాయింపు, వినియోగానికి సంబంధించి) యాక్ట్-2013 సవరణకు సంబంధించి డ్రాఫ్ట్ బిల్లులకు ఆమోదం లభించింది.

ఎపి కార్గ్-పులివెందులలో అగ్రికల్చర్, హార్టికల్చర్, వెటర్నరీ సైన్స్ కళాశాలల ఏర్పాటుకు కేబినెట్ ఆమోదం లభించింది. దమిల్క్ ప్రొక్యూర్‌మెంట్ (ప్రొటక్షన్ ఆఫ్ ఫార్మర్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సేఫ్టీ ఆఫ్ మిల్క్ స్టాండర్స్) బిల్లు-2023కు ఆమోదం లభించింది. ఈ బిల్లు ద్వారా పాలసేకరణకు సంబంధించి పాడి రైతుల ప్రయోజనాలతోపాటు వినియోగదారుల ప్రయోజనాలను పరిరక్షించడమే లక్ష్యం. ఎపి మీడియా అక్రిడిటేషన్ రూల్ -2019కు మార్పులు చేస్తూ, సమగ్ర నూతన విధానానికి సంబంధించిన ప్రతిపాదనలకు మంత్రివర్గం ఆమోదముద్ర వేసింది. ఎయిడెడ్, ప్రైవేటు ఎడ్యుకేషనల్ ఇన్‌స్టిట్యూషన్స్‌లో పనిచేస్తున్న బోధన, బోధనేతర సిబ్బంది పదవీ విరమణ వయసు 60 నుంచి 62 ఏళ్లకు పొడిగిస్తూ ఎపి ఎడ్యుకేషన్ యాక్ట్-1982ను రీప్లేస్ చేస్తూ ఆంధ్రప్రదేశ్ ఎడ్యుకేషన్ ఆర్డినెన్స్-2022 ప్రతిపాదనలకు కేబినెట్ ఆమోదం తెలిపింది. నూతన ఇండస్ట్రియల్ డెవలప్‌మెంట్ పాలసీ 2023-27కు కేబినెట్ ఆమోదం, ఆంధ్రప్రదేశ్ ఇన్‌లాండ్‌వాటర్ వేస్ అభివృద్ధి, కోసం ఇన్‌లాండ్ వాటర్ వేస్ అథారిటీని ఏర్పాటు చేయడానికి ఉద్దేశించిన ఆంధ్రప్రదేశ్ ఇన్‌లాండ్ వాటర్‌వేస్ బిల్లు-2023 ప్రతిపాదనలకు కేబినెట్ ఆమోదం లభించింది. మున్సిపల్ యాక్ట్ సవరణలకు సంబంధించి అసెంబ్లీలో బిల్లు ప్రవేశపెట్టేందుకు అవసరమైన సవరణలను కేబినెట్ ఆమోదించింది. అమలాపురం కేంద్రంగా అమలాపురం అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీని ఏర్పాటు చేయాలన్న ప్రతిపాదనలకు మంత్రి మండలి ఆమోదం తెలిపింది. రెండు పట్టణ స్థానిక సంస్థలు, 120 రెవెన్యూ గ్రామాలతో 11 మండలాలను కలుపుకుని మొత్తం 896.16 చదరపు కిలోమీటర్ల విస్తీర్ణంతో అమలాపురం అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీ ఏర్పాటుకు ఆమోదం లభించింది. కొత్తగా ఏర్పాటుచేసిన 6 మండలాలు (అనపర్తి, పిడుగురాళ్ళ, మైదుకూరు, మైలవరం, ఉదయగిరి, నిడదవోలు)లో అవుట్‌సోర్సింగ్ విధానంలో మండల లీగల్ సర్వీసెస్ కమిటీ భర్తీ చేయడానికి ఆమోదం తెలిపింది. 18 పోస్టుల భర్తీకి గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. రిజిస్ట్రేషన్ సేవలకు ఇ-స్టాంపింగ్ విధానాన్ని ప్రవేశపెడుతూ తీసుకున్న నిర్ణయానికి కేబినెట్ ఆమోదం తెలిపింది. తప్పుడు రిజిస్ట్రేషన్లను నివారించడానికి అవసరమైన ప్రతిపాదనలతో రిజిస్ట్రేషన్ యాక్ట్ -1908కు సవరణకు కేబినెట్ ఆమోదం లభించింది. ఎక్సైజ్ చట్టం సవరణకు కేబినెట్ గ్రీన్‌సిగ్నల్ ఇచ్చింది. ఆంధ్రప్రదేశ్ చారిటబుల్ అండ్ హిందూ రీలిజియస్ ఇనిస్టిట్యూషన్ అండ్ ఎండోమెంట్స్ యాక్ట్ -1987 ప్రకారం అన్ని దేవస్థానాల బోర్డుల్లో ఒక నాయిబ్రాహ్మణుడిని సభ్యునిగా నియమించాలన్న ప్రతిపాదనకు మంత్రి మండలి ఆమోదముద్ర వేసింది. పట్టాదారు పాస్‌బుక్స్ ఆర్డినెన్స్-2023 సవరణ, ఆంధ్రప్రదేశ్ డాటెడ్ ల్యాండ్స్ ఆర్డినెన్స్-2022 చట్ట సవరణను కేబినెట్ ఆమోదించింది. మచిలీపట్నంలో 220 గజాల స్థలం మదరసాకు కేటాయింపును ఆమోదించింది.

ఆర్‌ఆర్‌ఆర్ యూనిట్‌కు అభినందనలు

నాటు నాటు పాటకు ఆస్కార్ సాధించిన ఆర్‌ఆర్‌ఆర్ టీమ్‌కు కేబినెట్ అభినందనలు తెలిపింది. విశాఖపట్నంలో గ్లోబల్ ఇన్వెస్టర్స్ సదస్సు ఘన విజయం వెనుక ముఖ్యమంత్రి కృషిని మంత్రులు కొనియాడుతూ.. ప్రశంసిస్తూ.. మంత్రి ధర్మాన ప్రసాదరావు తీర్మాణం ప్రవేశపెట్టగా, మంత్రి మండలి ఆమోదముద్ర వేసింది.

మెటాలో మరో 10వేల మంది ఇంటికి

వాషింగ్టన్ : ఫేస్‌బుక్ మాతృసంస్థ మెటా మరో 10,000 మంది ఉద్యోగులను ఇంటికి పంపించనుంది. నాలుగు నెలల క్రితం 11వేల మంది సిబ్బందికి ఉద్వాసన పలికిన విషయం తెలిసిందే. ఈ సంఖ్య మొత్తం ఉద్యోగుల్లో 13 శాతానికి సమానం. తాజాగా రెండో రౌండ్‌లోనూ 10వేల మందిని తొలగించాలని నిర్ణయించామని.. అదే విధంగా కొత్తగా 5వేల మందిని భర్తీ చేయాలనుకున్న నిర్ణయాన్ని నిలిపివేస్తామని మెటా చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ (సిఇఒ) మార్క్ జూకర్‌బర్గ్ తెలిపారు. తమ ఆర్థిక పరపతిని పెంచుకోవడానికి ఈ ప్రయత్నం చేస్తున్నామన్నారు. దీర్ఘకాల లక్ష్యంలో భాగంగా ఉద్వాసనలు జరుగుతున్నాయన్నారు. తొలగింపులు తప్పా సంస్థకు మరో మార్గం లేదన్నారు. టెక్ కంపెనీల్లో ఉద్యోగాలు గాల్లో దీపంలా మారాయి. ట్విట్టర్ సగం మంది ఉద్యోగులను తొలగించగా... తాజాగా మెటా, సేల్స్‌ఫోర్స్‌ల్లోని వేల మంది సిబ్బందికి ఆ కంపెనీలు ఉద్వాసన పలుకుతున్నాయి. 2004లో ఫేస్‌బుక్ ప్రారంభమైన తర్వాత వేల సంఖ్యలో ఉద్యోగులను తొలగించడం ఇదే తొలిసారి. ప్రకటనల ఆదాయం తగ్గుముఖం పట్టడం, అమెరికా సహా ప్రపంచ దేశాల్లో నెలకొన్న మాంద్యం భయాల నేపథ్యంలో మెటా కోతలకు దిగుతోంది. ఈ గ్రూపు పరిధిలో ఫేస్‌బుక్, వాట్సాప్, ఇన్‌స్టాగ్రామ్ లాంటి దిగ్గజ సోషల్ మీడియా వేదికలు ఉన్నాయి. 2022 నుంచి టెక్ పరిశ్రమలో 2,80,000 ఉద్యోగాలు ఊడయని పలు రిపోర్టులు చెబుతున్నాయి. ఇందులో 40 శాతం ఉద్వాసనలు ఈ ఏడాదిలోనే జరిగాయి.

21న నిరసన జయప్రదం చేయండి

- గుంటూరు రౌండ్‌టేబుల్‌లో ప్రజాసంఘాలు, దళిత సంఘాల నేతల పిలుపు
- సామాజిక తరగతుల ప్రాతిపదికన జనగణన చేయాలని డిమాండ్


మాట్లాడుతున్న వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కార్యదర్శి వెంకటేశ్వర్లు

ప్రజాశక్తి-గుంటూరు
దళితులు, మహిళలు, మైనార్టీలపై మనువాద, మతోన్మాద దాడులకు వ్యతిరేకంగా దేశవ్యాప్తంగా చేపట్టే ఉద్యమంలో భాగంగా ఈ నెల 21న విజయవాడ ధర్నా చౌక్‌లో రాష్ట్ర స్థాయి నిరసన కార్యక్రమం నిర్వహించాలని ప్రజా సంఘాలు, దళిత సంఘాలు తీర్మానించాయి. గుంటూరులోని మల్లయ్యలింగం భవన్‌లో డిఎస్ఎంఎం, ఎఐడిఆర్ఎం, ఉభయ వ్యవసాయ కార్మిక సంఘాలు చేస్తున్న జాతీయ స్థాయి ఉద్యమానికి మద్దతుగా కెవిపిఎస్, డిహెచ్‌పిఎస్, వ్యవసాయ కార్మిక, దళిత, ప్రజా సంఘాల ఆధ్వర్యంలో మంగళవారం రౌండ్‌టేబుల్ సమావేశం నిర్వహించారు. ఈ ఉద్యమానికి ప్రజా సంఘాలు, సామాజిక సంస్థలు, మేధావులు కలిసి రావాలని నాయకులు పిలుపునిచ్చారు. డిహెచ్‌పిఎస్ రాష్ట్ర కార్యదర్శి కె సుబ్బారావు అధ్యక్షతన జరిగిన సమావేశంలో వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కార్యదర్శి వి వెంకటేశ్వర్లు ప్రవేశపెట్టిన కొన్ని డిమాండ్లతో కూడిన తీర్మానాన్ని సమావేశం ఆమెదించింది. అనంతరం వెంకటేశ్వర్లు మాట్లాడుతూ కేంద్రంలో రెండోసారి అధికారంలోకి వచ్చిన బిజెపి ప్రభుత్వం దళితులు, గిరిజనుల హక్కులను కాలరాస్తూ, సబ్‌ప్లాన్ చట్టాన్ని నీరుగారుస్తోందని, ఉపాధి హామీ చట్టాన్ని క్రమంగా నిధులు కుదిస్తూ నిర్వీర్యం చేయాలని ప్రయత్నిస్తోందని విమర్శించారు. ఈ నేపథ్యంలో ఎస్‌సి, ఎస్‌టిలు, పేదల హక్కుల కోసం ఐక్యంగా ఉద్యమించాలని పిలుపునిచ్చారు. బికెఎంయు రాష్ట్ర అధ్యక్షులు, మాజీ ఎమ్మెల్సీ జెల్లి విల్సన్ మాట్లాడుతూ దళితులు, మైనార్టీలపై బిజెపి ప్రభుత్వం ప్రోత్సహిస్తోందని విమర్శించారు. దేశాన్ని కార్పొరేట్లకు కట్టబెడుతోందని, దేశ సంపదను రక్షించుకోవటానికి ప్రజలు ఉద్యమించాలని కోరారు. సమావేశంలో కెవిపిఎస్ రాష్ట్ర కార్యదర్శి ఆండ్ర మాల్యాద్రి, కాంగ్రెస్ ఎస్‌సి సెల్ రాష్ట్ర అధ్యక్షులు కొరివి వినయ్‌కుమార్, దళిత నేత టి.గోవింద్, పిడిఎస్‌యు రాష్ట్ర అధ్యక్షులు గనిరాజు, జరల్నిస్టు సంఘం మాజీ నాయకులు నిమ్మరాజు చలపతిరావు, వివిధ ప్రజా సంఘాల నాయకులు ప్రసంగించారు.

డిమాండ్లు

- కేంద్రం చేపట్టిన జనాభా లెక్కలతోపాటు, సామాజిక తరగతి ప్రాతిపదికన జనగణన చేయాలి.
- పవర్ ఆఫ్ అటార్నీ చట్టాన్ని బలోపేతం చేయాలి.
- ప్రభుత్వ రంగ సంస్థల ప్రయివేటీకరణ, మానటైజేషన్ పైప్‌లైన్ ఆపాలి.
- కాంట్రాక్ట్, అవుట్‌సోర్సింగ్ కార్మికులందర్నీ పర్మినెంట్ చేయాలి.
- ప్రయివేటు రంగంలో రిజర్వేషన్లు అమలు చేయాలి.
- ఎస్‌సి, ఎస్‌టి సబ్‌ప్లాన్ చట్టాన్ని పునరుద్ధరించి, పటిష్టంగా అమలు చేయాలి
- ఉపాధి హామీ చట్టానికి కేంద్ర బడ్జెట్‌లో రూ.2 లక్షల కోటుల కేటాయించి, కుటుంబానికి రెండొందల రోజుల పని, రూ.600లు వేతనం ఇవ్వాలి.


చేతివ్రాత నాటకాన్ని ప్రదర్శిస్తున్న కళాకారులు

బాపట్లలో రాష్ట్ర స్థాయి నాటిక పోటీలు

- అలరించిన నాటికలు

ప్రజాశక్తి-మార్టూరు రూరల్ (బాపట్ల)
బాపట్ల జిల్లా మార్టూరులో రాష్ట్ర స్థాయి నాటిక పోటీలు ప్రారంభమయ్యాయి. మూడురోజుల పాటు ఈ పోటీలు జరగనున్నాయి. మొత్తం పది బృందాలు పాల్గొననున్నాయి. శ్రీకారం స్వచ్ఛంద సేవాసంస్థ, రోటరీ క్లబ్ ఆఫ్ మార్టూర్ సౌజన్యంతో శ్రీకారం రోటరీ కళాపరిషత్ 13వ తెలుగు రాష్ట్రాల నాటిక పోటీలు జరుగుతున్నాయి. రోటరీ గవర్నర్ తాళ్ల రాజశేఖరరెడ్డి ఈ పోటీలను ప్రారంభించారు. శర్వాణి ఫైన్ ఆర్ట్స్ బోరివంక ఆధ్వర్యంలో బిఎంఎస్ పట్నాయక్ దర్శకత్వంలో కెకె.ఎల్ స్వామి రచించిన 'కొత్త పరిమళం' నాటిక వీక్షకులను ఆలోచింపజేసింది. శ్రీ సాయి ఆర్ట్స్ కొలకలూరి వారి ఆధ్వర్యంలో గోపరాజు విజయ్ దర్శకత్వంలో రావి నాగేశ్వరరావు రచించిన 'ప్రేమతో నాన్న', గంగోత్రి పెదకాకాని ఆధ్వర్యంలో నాయుడు గోపి దర్శకత్వంలో డాక్టర్ సిహెచ్ శ్రీనివాసరావు రచించిన 'పేగు రాసిన శాసనం', జనచైతన్య ఒంగోలు వారి ఆధ్వర్యంలో వరికూటి శివప్రసాద్ రచించి, దర్శకత్వం వహించిన 'చేతివ్రాత' నాటికలు ప్రేక్షకులను ఆకట్టుకున్నాయి. కార్యక్రమంలో రోటరీ క్లబ్ అధ్యక్ష, కార్యదర్శులు కొర్రపాటి కాజారావు, కుర్రా వెంకటరామయ్య పాల్గొన్నారు.

20న చలో అసెంబ్లీ

- ఎపి అంగన్‌వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్
- పోస్టరు ఆవిష్కరణ



ప్రజాశక్తి-అమరావతి బ్యూరో
రాష్ట్రంలో అంగన్‌వాడీల సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ ఈ నెల 20న చేపట్టనున్న చలో అసెంబ్లీ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని ఆంధ్రప్రదేశ్ అంగన్‌వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ పిలుపునిచ్చింది. ఈ మేరకు యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె సుబ్బరావమ్మ, ఉపాధ్యక్షులు ఎన్‌సిహెచ్ సుప్రజ, రాష్ట్ర నాయకులు గజలక్ష్మి, ఉమాదేవి మంగళవారం పోస్టరును ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కె సుబ్బరావమ్మ మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం అంగన్‌వాడీలకు ఇచ్చిన ఏ ఒక్క హామీని అమలు చేయలేదన్నారు. తెలంగాణ కంటే ఎక్కువ వేతనం ఇస్తామని చెప్పిన ప్రభుత్వం చివరకు వేతనాలు, బిల్లులు కూడా సక్రమంగా చెల్లించడం లేదని అన్నారు. వైఎస్ఆర్ సంపూర్ణ పోషణ మెనూ ఛార్జీలు చాలా తక్కువగా ఉన్నాయని, పెంచాలని కోరారు. అంగన్‌వాడీ సెంటర్ల నిర్వహణకు కూడా నిధులను విడుదల చేయకపోవడంతో అంగన్‌వాడీ కార్యకర్తలు అప్పులు చేసి నడిపిస్తున్నారని తెలిపారు. యాప్‌లు, ఫేస్ యాప్‌తో సమస్యలు వస్తున్నా.. ప్రభుత్వం స్పందించడం లేదని అన్నారు. సుప్రీం కోర్టు తీర్పు మేరకు అంగన్‌వాడీలకు గ్రాట్యూటీని, కనీస వేతనాలను అమలు చేయాలని డిమాండ్ చేశారు. రిటైర్మెంటు బెనిఫిట్స్ కింద రూ.5 లక్షలు ఇవ్వాలన్నారు. పదోన్నతుల విషయంలో హెల్పర్లకు, కార్యకర్తలకు వయోపరిమితిని పెంచాలన్నారు. సర్వీసులో ఉండి మరణించిన వారి కుటుంబంలో ఒకరికి ఉద్యోగం ఇవ్వాలని డిమాండ్ చేశారు. అంగన్‌వాడీ కార్యకర్తలకు ప్రభుత్వ సంక్షేమ పథకాలను అమలు చేయాలని డిమాండ్ చేశారు. అంగన్‌వాడీ కేంద్రాలను సచివాలయాల పరిధిలోకి తీసుకురావాలనే నిర్ణయాన్ని ఉపసంహరించుకోవాలన్నారు. ఫుడ్ కమిషనరు, ఎంఎస్‌కె, ఎంఆర్ఒ, ఎంపిడిఒ, రాజకీయ నాయకులు తనిఖీల పేరుతో వేధింపులకు పాల్పడుతున్నారని, తక్షణం ఈ వేధింపులను ఆపాలని డిమాండ్ చేశారు. ఈ సమస్యలపై ఈ నెల 20న చేపట్టిన అసెంబ్లీ కార్యక్రమానికి రాష్ట్ర వ్యాప్తంగా అంగన్‌వాడీ కార్యకర్తలు పెద్దసంఖ్యలో తరలిరావాలని కోరారు.

పెళ్లయిన 15 రోజులకే దారుణం

- భార్య, అత్తమామలపై దాడి
- ఇద్దరు మృతి, మామకు తీవ్రగాయాలు
- పోలీసుల అదుపులో నిందితులు

ప్రజాశక్తి-కర్నూలు క్రైమ్
కర్నూలులో మంగళవారం దారుణం చోటుచేసుకుంది. పెళ్లయిన రెండు వారాలకే అల్లుడు ఘాతుకానికి పాల్పడ్డాడు. వివాహేతర సంబంధం ఉందన్న అనుమానంతో తన భార్యపై, అత్తమామలపై పాశవికంగా కత్తితో దాడి చేశాడు. ఈ ఘటనలో భార్య, అత్త అక్కడికక్కడే మృతి చెందారు. మామకు తీవ్ర గాయాలు కావడంతో ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నారు. సిఐ శంకరయ్య తెలిపిన వివరాల ప్రకారం... కర్నూలు నగరంలోని చెన్నమ్మ సర్కిల్ సమీపంలో చింతలమునినగర్‌కు చెందిన ప్రసాద్ ఇడ్లీ వ్యాపారం చేసుకుంటూ జీవనం సాగిస్తున్నారు. ఆయన కుమారుడు శ్రావణ్ కుమార్‌కు తెలంగాణ రాష్ట్రం వనపర్తికి చెందిన రుక్మిణితో ఈ నెల ఒకటో తేదీన వివాహం చేశారు. ఇది జరిగిన కొద్ది రోజులకే వారి మధ్య కుటుంబ కలహాలు మొదలయ్యాయి. రుక్మిణి వేరొకరితో వివాహేతర సంబంధం నడుపుతోందని శ్రావణ్ ఆమెపై అనుమానం పెంచుకున్నాడు. సమస్యను పరిష్కరించేందుకు శ్రావణ్ అత్తమామలు కర్నూలులోని కుమార్తె వద్దకు వచ్చారు. కుటుంబ కలహాల నేపథ్యంలో శ్రావణ్ వారిపై గొడవ పడ్డాడు. ఈ క్రమంలో క్రోపోద్రిక్తుడై భార్య రుక్మిణి (21), అత్తమామలు రమాదేవి(47), వెంకటేశ్వర్లుపై ఒక్కసారిగా కత్తితో దాడి చేశాడు. శ్రావణ్‌కు తండ్రి ప్రసాద్ సహకరించాడు. ఈ ఘటనలో రుక్మిణి, రమాదేవి అక్కడిక్కడే మృతి చెందారు. వెంకటేశ్వర్లుకు తీవ్ర గాయాలయ్యాయి. పోలీసులు ఘటనా స్థలానికి చేరుకొని గాయపడిన వెంకటేశ్వర్లును ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. నిందితులు శ్రావణ్ కుమార్, అతని తండ్రి ప్రసాద్‌ను అదుపులోకి తీసుకున్నారు. కేసు దర్యాప్తు చేస్తున్నట్లు సిఐ తెలిపారు.

ఎన్నికల కమిషన్‌ను అపహాస్యం చేస్తున్న జగన్

- టిడిపి మాజీ మంత్రి బండారు సత్యనారాయణమూర్తి

ప్రజాశక్తి - కలెక్టరేట్ (విశాఖపట్నం)
స్వయం ప్రతిపత్తిగల ఎన్నికల కమిషన్‌ను ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి అపహాస్యం చేస్తున్నారని టిడిపి మాజీ మంత్రి బండారు సత్యనారాయణమూర్తి విమర్శించారు. విశాఖలోని ఆ పార్టీ జిల్లా కార్యాలయంలో మంగళవారం ఆయన మీడియాతో మాట్లాడారు. సరైన విద్యార్హత లేని వారిని ఓటర్లుగా నమోదు చేసి పోలింగ్ బూత్‌లకు పంపించారన్నారు. తాము అధికారంలోకి వచ్చిన తర్వాత దీనిపై విచారణ చేస్తే జగన్ మరలా జైలుకు వెళ్లడం ఖాయమని పేర్కొన్నారు. తప్పులు చేసిన బిఆర్ఒ, విఆర్ఒ, తహశీల్దారు కూడా జైలుకు వెళ్తారని తెలిపారు. విద్యా వ్యవస్థను, రెవెన్యూ విభాగాన్ని, గ్రామ వ్యవస్థలను జగన్ సర్వనాశనం చేస్తున్నారన్నారు. పోలింగ్ బూత్‌లోకి రాజకీయ నాయకులు వెళ్లకూడదన్న నిబంధనను పట్టించుకోకుండా వైవి.సుబ్బారెడ్డి బూత్‌ల్లోకి వెళ్తుంటే పోలీసు కమిషనర్ శ్రీకాంత్, విశాఖ కలెక్టర్ మల్లికార్జున ఏం చేస్తున్నారని ప్రశ్నించారు. 60 ఏళ్లుగా మార్గదర్శి చిట్ ఫండ్ నడుస్తూ సకాలంలో పేమెంట్ చేస్తోందని, అన్యాయంగా ఆ సంస్థపై నేడు దాడులు చేయిస్తున్నారని అన్నారు. మార్గదర్శిపై అప్పటి ముఖ్యమంత్రి రాజశేఖర్‌రెడ్డి కేసు వేసి ఏమీ చేయలేకపోయారని గుర్తు చేశారు. కపిల్ చిట్స్, శ్రీరామ్ చిట్స్‌పై ఎందుకు దాడులు చేయించడం లేదని నిలదీశారు. కక్షపూరిత చర్యలు మానుకొని పరిపాలన చేయాలని సూచించారు. సమావేశంలో మాజీ ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావు పాల్గొన్నారు.

చిన్న దుకాణాలకూ ట్రేడ్ లైసెన్స్

- లేదంటే షాపులను మూయిస్తాం
- కర్నూలు మున్సిపల్ కార్పొరేషన్ అధికారుల బెదిరింపులు
- ఆందోళనలో పేదలు, వృత్తిదారులు



ప్రజాశక్తి- కర్నూలు ప్రతినిధి
మొన్నటి వరకూ చెత్త పన్ను వసూలుకు, ఇంటి పన్ను వసూలుకు వివిధ మార్గాలను అనుసరించిన కర్నూలు మున్సిపల్ కార్పొరేషన్ అధికారులు ఆదాయం కోసం ఇప్పుడు మరో మార్గాన్ని ఎంచుకున్నారు. దుకాణం ఎంత చిన్నదయినా సరే ట్రేడ్ లైసెన్స్ ఉండాల్సిందేనని తేల్చిచెబుతున్నారు. లేదంటే దుకాణాలను మూయించేస్తామని హెచ్చరిస్తున్నారు. దీంతో, రోజు గడవమే కష్టంగా ఉన్న చిన్న దుకాణదారులు, వృత్తిదారులు తీవ్ర ఆందోళన చెందుతున్నారు. అధికారులు చర్యలకు ఉపక్రమిస్తే ఉపాధి కోల్పోతామని వాపోతున్నారు. ట్రేడ్ లైసెన్స్ విధానం గతం నుంచీ ఉంది. అయితే, ప్రధాన రహదారుల పక్కన ఉన్న దుకాణాలు, పెద్ద పెద్ద వ్యాపారాలు నిర్వహించే దుకాణాలు ట్రేడ్ లైసెన్స్ తప్పనిసరిగా తీసుకోవాలని కార్పొరేషన్ అధికారులు చెప్పేవారు. వైసిపి ప్రభుత్వం వచ్చాక మున్సిపాలిటీల, నగరపాలక సంస్థల ఆదాయం పెంచేందుకు భారాలు మోపే చర్యలు చేపట్టింది. సచివాలయ వ్యవస్థ ద్వారా ఇందుకు ముందుకు వెళ్తోంది. కర్నూలు నగరంలోని శ్రీరాం నగర్‌లో చిన్న చిన్న బార్బర్ షాపులు, ఇస్త్రీ షాపులు, టైలరింగ్ షాపులు, పాన్ షాపులకు కూడా ట్రేడ్ లైసెన్సు తప్పక తీసుకోవాలని అధికారులు ఆదేశిస్తున్నారు. మళ్లీ తనిఖీకి వచ్చేలోపు డబ్బులు కట్టి ట్రేడ్ లైసెన్స్ తీసుకోకపోతే దుకాణాన్ని మూయించేస్తామంటూ మున్సిపల్ కార్పొరేషన్‌లోని ఓ శానిటరీ ఇన్‌స్పెక్టర్ దుకాణదారులను బెదిరిస్తున్నారు. కర్నూలు నగరంలో ఇప్పటికే తొమ్మిది వేలకుపైగా దుకాణాలకు ట్రేడ్ లైసెన్సులు ఉన్నాయి. లైసెన్స్ లేని చిన్న దుకాణలను సైతం గుర్తించే పనిలో సచివాలయ, మున్సిపల్ అధికారులు ఉన్నారు. దీని ఆధారంగా అధికారులు ముందుకు వెళ్తున్నారు. క్షేత్ర స్థాయిలో వార్డు శానిటరీ సెక్రటరీ, శానిటరీ ఇన్‌స్పెక్టర్ ద్వారా ఆ ప్రక్రియ సాగిస్తున్నారు. మున్సిపాల్టీలు, నగరపాలక స్థాయిల్లో దుకాణాలకు మున్సిపల్ హెల్త్ లేదా రెవెన్యూ విభాగం ట్రేడ్ లైసెన్స్ మంజూరు చేస్తాయి. చిన్న దుకాణాలు కూడా ఈ లైసెన్స్ తీసుకోవాలనడంతో వీటి నిర్వాహకులపై ఆర్థిక భారం పడనుంది. ఈ లైసెన్స్ కోసం పట్టణ స్థానిక సంస్థను బట్టి ఫీజులు ఉంటాయి.

ఫీజులు ఇలా...

బార్బర్ షాపులకు, పాన్ షాపులకు రూ.300, కిరాణా దుకాణాలకు రూ.400 నుంచి రూ.1200, టీ దుకాణాలకు రూ.200 నుంచి రూ.వెయ్యి, టిఫిన్ సెంటర్లకు రూ.200 నుంచి రూ.750, ఫాన్సీ స్టోర్‌లకు రూ.500, పాల దుకాణాలకు రూ.200, జిరాక్స్ షాపులకు రూ.600, టైలరింగ్ షాపులకు రూ.500 నుంచి రూ.1200, ప్రయివేట్ ట్యూషన్లకు రూ.800 నుంచి రూ.2500, పిండి గిర్నీలకు, కార్పెంటర్ దుకాణాలకు రూ.500 ట్రేడ్ లైసెన్స్ ఫీజును వసూలు చేస్తున్నారు. ప్రతి ఏటా జనవరిలో ఆ లైసెన్సులను రెన్యువల్ చేసుకోవాల్సి ఉంటుంది. లేకుంటే ఫిబ్రవరిలో 25 శాతం, మార్చిలో 50 శాతం అపరాధ రుసుంతో చెల్లించాలి. అన్ని దుకాణాలకూ ట్రేడ్ లైసెన్స్ అనే విధానాన్ని సచివాలయ వ్యవస్థ ద్వారా రాష్ట్రమంతా అమలు చేయడానికి ప్రభుత్వం చర్యలు చేపట్టనున్నట్లు సమాచారం.

అన్యాయం



ప్రధాన రహదారుల్లోని దుకాణదారులకు ట్రేడ్ లైసెన్సు ఫీజు వసూలు చేయడం సమంజసమే. పెట్టుబడి పెట్టలేక నివాస ప్రాంతాల్లో తక్కువ బాడుగకు దుకాణాలు తీసుకుని స్వయం కృషితో చాలామంది చేతి వృత్తులు చేసుకుని జీవిస్తున్నారు. అలాంటి వారిపై పన్నుల భారం వేయడం అన్యాయం. ఆ విధానాన్ని ఉపసంహరించుకోవాలి. వారిని ప్రభుత్వమే ప్రోత్సహించాల్సిన అవసరం ఉంది.

- ఇరిగినేని పుల్లారెడ్డి, పట్టణ పౌర సంక్షేమ సంఘం రాష్ట్ర నాయకులు

భారత మార్కెట్లలో కుదుపు

- అమెరికన్ బ్యాంక్‌ల సెగ
- సెన్సెక్స్ 2500 పాయింట్ల పతనం
- అదాని స్టాక్స్ విలవిల

ముంబయి : అమెరికన్ బ్యాంక్‌ల సంక్షోభం భారత స్టాక్ మార్కెట్లను కుదిపేస్తున్నాయి. వరుస నష్టాలతో సెన్సెక్స్, నిఫ్టీలు ఐదు మాసాల కనిష్టానికి పడిపోయాయి. సిలికాన్ వ్యాలీ బ్యాంక్, సిగ్నేచర్ బ్యాంక్‌ల దివాళాతో వరుసగా నాలుగు సెషన్లలో బిఎస్ఇ సెన్సెక్స్ 2500 పాయింట్లు లేదా 4 శాతం పతనమయ్యింది. ఎన్ఎస్ఇ నిఫ్టీ సూచీ 719 పాయింట్లు కోల్పోయింది. కాగా.. మంగళవారం సెషన్‌లో సెన్సెక్స్ 338 పాయింట్లు పతనమై 57,721కి పడిపోయింది. ఎన్ఎస్ఇ నిఫ్టీ 111 పాయింట్లు నష్టపోయి 17,043 వద్ద ముగిసింది. ఐటి, లోహ, బ్యాంకింగ్ షేర్లు అధికంగా ఒత్తిడికి గురైయ్యాయి. నిఫ్టీలో పిఎస్‌యు బ్యాంకింగ్ స్టాక్, ఐటి రంగాలు 1.65 శాతం చొప్పున నష్టపోయాయి. ఒక్క పూటలో మదుపర్ల సంపద రూ.2 లక్షల కోట్లు ఆవిరయ్యింది. అదాని గ్రూపు షేర్లు అన్నీ నష్టాలు చవి చూశాయి. అదాని ఎంటర్‌ప్రైజెస్ షేర్ ఏకంగా 7.25 శాతం కోల్పోయింది. అదాని పోర్ట్స్ 3.93 శాతం, అదాని పవర్ 4.99 శాతం, అదాని ట్రాన్స్‌మిషన్ 5 శాతం, అదాని టోటల్ గ్యాస్ 5 శాతం, అదాని విల్మర్ 4.96 శాతం చొప్పున కుప్పకూలి లోహర్ సర్క్యూట్‌ను తాకాయి. సెన్సెక్స్-30లో మహీంద్రా అండ్ మహీంద్రా అధికంగా 3 శాతం పడిపోయింది. టిసిఎస్, బజాజ్ ఫైనాన్స్, కొటాక్ బ్యాంక్, విప్రో, టెక్ మహీంద్రా, ఆసియన్ పెయింట్స్, హెచ్‌సిఎల్ టెక్నలాజీస్, ఐటిసి షేర్లు 1-2 శాతం మేర అధికంగా నష్టపోయిన వాటిలో ముందు వరుసలో ఉన్నాయి. అమెరికన్ డాలర్‌తో పోల్చితే రూపాయి మారకం విలువ 0.44 శాతం పడిపోయి రూ.82.49కి దిగజారింది. గడిచిన వారం రోజుల్లోనే సిల్వర్ గేట్ బ్యాంక్, సిలికాన్ వ్యాలీ బ్యాంక్ (ఎస్‌విబి), సిగ్నేచర్ బ్యాంక్‌లు దివాళా తీశాయి. దీంతో ప్రపంచ వ్యాప్తంగా మార్కెట్లపై ఒత్తిడి నెలకొంది. ఆసియన్ మార్కెట్లు ప్రతికూలతను ఎదుర్కొన్నాయి.

అమెరికన్ బ్యాంక్‌ల పరపతిపై మూడీస్ దృష్టి

- రేటింగ్‌ను తగ్గించే అవకాశం

వాషింగ్టన్ : అమెరికాలో వారం రోజుల్లో మూడు బ్యాంక్‌లు మూత పడటంతో ఇంటర్నేషనల్ రేటింగ్ ఎజెన్సీ మూడీస్ మిగితా బ్యాంక్‌ల పరపతిపై దృష్టి పెట్టింది. ఫస్ట్ రిపబ్లిక్ బ్యాంక్ సహా మరో ఐదు విత్త సంస్థల పరపతిని సమీక్షించనున్నట్లు మూడీస్ ఇన్వెస్టర్స్ సర్వీసెస్ వెల్లడించింది. వెస్టర్న్ అలయన్స్ బాన్‌కార్ప్, ఇంట్రస్ట్ ఫైనాన్సీయల్ కార్ప్, యుఎంబి ఫైనాన్సీయల్ కార్ప్, జియాన్స్ బాన్‌కార్ప్, కొమెరికా ఐఎన్‌సి విత్త సంస్థల రేటింగ్‌ను సమీక్షిస్తోంది. సిల్వర్ గేట్ బ్యాంక్, సిలికాన్ వ్యాలీ బ్యాంక్ (ఎస్‌విబి), సిగ్నేచర్ బ్యాంక్‌లు దివాళా తీయడంతో మిగితా రుణ సంస్థల ఆస్తులు, నష్టాలను అంచనా వేయాలని భావిస్తోంది. ఎస్‌విబి బ్యాంక్ డిపాజిటర్లకు అమెరికన్ ప్రభుత్వం హామీ ఇచ్చినప్పటికీ అక్కడి ఇతర బ్యాంక్‌ల షేర్లు నష్టాలను చవి చూస్తున్నాయి. సోమవారం సెషన్‌లో శాన్‌ఫ్రాన్సిస్కో కేంద్రంగా పని చేస్తోన్న ఫస్ట్ రిపబ్లిక్ షేర్ 62 శాతం పడిపోయింది. ఫోనిక్స్ కేంద్రంగా ఉన్న వెస్టర్న్ అలయన్స్ 47 శాతం, డల్లాస్ కేంద్రంగా పని చేసే కొమెరికా షేర్ 28 శాతం చొప్పున నష్టపోయాయి. ఈ పరిణామాల నేపథ్యంలో మూడీస్ ఆయా బ్యాంక్‌ల పరపతిని సమీక్షించాలని యోచిస్తోంది.

బిసిల రక్షణకు ప్రత్యేక చట్టం

- పాదయాత్రలో నారా లోకేష్


టమోటా రైతుతో మాట్లాడుతున్న లోకేష్

ప్రజాశక్తి-బి.కొత్తకోట (అన్నమయ్య జిల్లా)
బిసిల రక్షణ కోసం ప్రత్యేకంగా బిసి రక్షణ చట్టం తీసుకొస్తామని టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ అన్నారు. యువగళం పేరుతో లోకేష్ చేపట్టిన పాదయాత్ర మంగళవారం నాటికి 42వ రోజుకు చేరుకుంది. అన్నమయ్య జిల్లా తంబళ్లపల్లె నియోజకవర్గం కురబలకోటలోని కంటేవారిపల్లె నుంచి ప్రారంభమైన పాదయాత్ర బి కొత్తకోట మండలంలోని కండ్లమడుగు క్రాస్, హార్సిలీహిల్స్ క్రాస్, మద్దయ్యప్పగారిపల్లె, మొగసాలమర్రి, కుమ్మరపల్లి, నాయనిబావి పంచాయతీ పరిధిలోని గుట్టపాలెం విడిది కేంద్రం వరకు పాదయాత్ర సాగింది. ఆయా ప్రాంతాల్లో స్థానికులు, బిసిలు, మహిళలు, డెయిరీ రైతులతో మాటామంతి, ముఖాముఖి వంటి కార్యక్రమాలు ఆయన నిర్వహించారు. పాదయాత్ర సందర్భంగా పలు చోట్ల లోకేష్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి అధికారం చేపట్టాక బిసిలపై దాడులకు పాల్పడుతున్నారని విమర్శించారు. ఉన్నత చదువుల కోసం ఏర్పాటు చేసిన అన్ని పథకాలు వైసిపి ప్రభుత్వం రద్దు చేసి బిసి విద్యార్థులకు తీరని ద్రోహం చేసిందన్నారు. బోయ/వాల్మీకిలను ఎస్‌టిల్లో చేర్చేందుకు టిడిపి వేసిన సత్యపాల్ కమిటీ రిపోర్ట్‌ని జగన్ మూలన పడేశారని విమర్శించారు. వైసిపి పాలనలో ధరలు ఆకాశాన్నంటాయన్నారు. నిత్యావసరాలు, పెట్రోల్, డీజిల్ ధరల పెంపు, ఇంటిపన్ను, చెత్తపన్నుతో సామాన్యుల నడ్డి విరుస్తున్నారని తెలిపారు. రానున్న కాలంలో పీల్చే గాలికీ సిఎం జగన్ పన్ను వేసేలా ప్రవర్తిస్తున్నారని దుయ్యబట్టారు. ఎమ్మెల్సీ ఎన్నికల వల్ల రెండురోజుల పాటు విరామం అనంతరం పాదయాత్రకు ఆయన మళ్లీ ప్రారంభించారు. కార్యక్రమంలో మాజీ మంత్రి అమరనాథ్‌రెడ్డి, టిడిపి రాజంపేట పార్లమెంట్ అభ్యర్థి గంటా నరహరి, తంబళ్లపల్లి, మదనపల్లి నియోజకవర్గాల ఇన్‌ఛార్జులు జి శంకర్ యాదవ్, దొమ్మలపాటి రమేష్, టిడిపి రాష్ట్ర కార్యనిర్వాహణ కార్యదర్శి ఎస్ఎం ఫర్వీన్‌తాజ్, రాజంపేట పార్లమెంట్ బిసి సెల్ అధ్యక్షులు పి సురేంద్ర యాదవ్ పాల్గొన్నారు.

ఒప్పో నుంచి ఫైండ్ ఎఫ్2 ఫ్లిప్



న్యూఢిల్లీ : స్మార్ట్‌ఫోన్ ఉత్పత్తుల కంపెనీ ఒప్పో కొత్తగా భారత మార్కెట్లోకి ఫైండ్ ఎఫ్2 ఫ్లిప్‌ను విడుదల చేసినట్లు ప్రకటించింది. ఈ ఫోల్డబుల్ స్మార్ట్‌ఫోన్ ధరను రూ.89,999గా నిర్ణయించింది. ఇది మార్చి 17 అర్ధరాత్రి 12 గంటల నుంచి ఆన్‌లైన్, ఆఫ్‌లైన్‌లో అందుబాటులో ఉంటుందన్నారు. క్యాష్ బ్యాక్, ప్రోత్సాహకాల ద్వారా రూ.79,999 కే ఈ ఫోన్‌ను పొందవచ్చని పేర్కొంది. దీని బరువు కేవలం 191 గ్రాములుగా ఉందని, తెరిచినప్పుడు 7.45 మిల్లీమీటర్ల స్లిమ్‌గా ఉంటుందని తెలిపింది. 50 ఎంపి సోని ఐఎంఎక్స్ 890 ప్రైమరీ సెన్సార్ ఆల్-పిక్సెల్ ఓమ్ని డైరెక్షన్‌లో ఇంటెలిజెంట్ ఫోకసింగ్‌తో ఫోటోలు ఆకతి, డైనమిక్, వివరణాత్మకంగా కనిపిస్తాయని తెలిపింది. సెల్ఫీల కోసం 32 ఎంపి కెమెరాను అమర్చింది.

అసుస్ నుంచి ఎఎండి రైజెన్ 7000 సిరీస్ ల్యాప్‌టాప్‌లు

న్యూఢిల్లీ : అసుస్ తన కన్స్యూమర్ నోట్‌బుక్ శ్రేణీని ఎఎండి రైజెన్ 7000 సిరీస్‌తో విస్తరించినట్లు తెలిపింది. యువత, వ్యాపారవేత్తల కోసం విడుదల చేసిన ఈ నూతన శ్రేణీ ల్యాప్‌టాప్‌లలో జెన్‌బుక్ 14 ఒఎల్ఇడితో పాటుగా వివోబుక్ సిరీస్, తాజా వివోబుక్ గో శ్రేణి ఉత్పత్తులు కూడా ఉన్నాయని పేర్కొంది. నూతన జెన్‌బుక్ 14 ఒఎల్ఇడి ప్రారంభ ధరను రూ.89,990గా, వివోబుక్ గో 14 ధర రూ.42,990గా, వివోబుక్ గో 15 ఒఎల్ఇడి ధర రూ.50,990గా, వివోబుక్ 15 ఎక్స్ ఒఎల్ఇడి ప్రారంభ ధర రూ.66,990గా నిర్ణయించింది.

ప్రీ-ఇన్‌స్టాల్ యాప్‌లపై కేంద్రం దృష్టి

న్యూఢిల్లీ : స్మార్ట్‌ఫోన్లలో ప్రీ-ఇన్‌స్టాల్ యాప్‌లను నిరోధించే అంశంపై కేంద్రం కసరత్తు చేస్తోంది. పలు స్మార్ట్‌ఫోన్లలో ముందే ఇన్‌స్టాల్ చేసిన యాప్‌ల వల్ల గూఢచర్యం, వినియోగదారు డేటా దుర్వినియోగం గురించి ఐటి మంత్రిత్వ శాఖ ఆందోళన వ్యక్తం చేస్తోందని రాయిటర్స్ ఓ రిపోర్ట్‌లో పేర్కొంది. వీటి కట్టడికి కేంద్రం కొత్త నిబంధనలను ప్రవేశపెట్టాలని చూస్తోందని సమాచారం. అదే జరిగితే అనేక విదేశీ స్మార్ట్ కంపెనీలకు ఇబ్బందులు తలెత్తనున్నాయి. ప్రస్తుతం చాలా వరకు స్మార్ట్‌ఫోన్లలో ముందే ఇన్‌స్టాల్ చేసిన యాప్‌లు ఉంటున్నాయి. వీటిని డిలీట్ చేయడానికి కుదరదు. చైనా సహా విదేశీ కంపెనీల గూఢచర్యాన్ని నిరోధించడానికి ఈ యోచన చేస్తున్నామని ఓ అధికారి పేర్కొన్నారు. ముందుగానే ఇన్‌స్టాల్ చేసి ఉంచుతున్న యాప్‌లే భద్రతాపరంగా ముప్పు తెచ్చిపెడుతున్నట్లు గుర్తించామన్నారు.


సంపాదకీయం

అమెరికా బ్యాంకుల దివాళా!

వారం రోజుల్లో మూడు అమెరికన్ బ్యాంకులు దివాళా తీయడం పెట్టుబడిదారీ వ్యవస్థ సంక్షోభాన్ని మరోసారి ప్రపంచం ముందుకు తెచ్చింది. దీని పరిణామాలు ఎలా ఉంటాయన్న దానిపై అంతర్జాతీయంగా ఆందోళన నెలకొంది. గత వారం రోజుల్లో అమెరికాకు చెందిన సిల్వర్‌గేట్ బ్యాంక్, సిలికాన్ వ్యాలీ బ్యాంక్ (ఎస్‌విబి), సిగ్నేచర్ బ్యాంక్‌లు దివాళా తీశాయి. అమెరికాలోని ప్రధాన బ్యాంకుల స్టాక్ విలువ ఏడు నుంచి 12 శాతం మేర పడిపోయింది. ఎనిమిది వేల కోట్ల డాలర్ల వరకూ ఆవిరయ్యాయి. తాజా పరిణామాలతో 2008 నాటి ప్రపంచ బ్యాంకింగ్ రంగ సంక్షోభం పునరావృతమవుతుందా? అనే ఆందోళన సర్వత్రా వ్యక్తమవుతోంది. అప్పట్లో 150కి పైగా బ్యాంకులు కుప్పకూలి అమెరికా బ్యాంకింగ్ వ్యవస్థ అల్లకల్లోలమవుతోంది. ప్రస్తుతం దివాళా తీసిన మూడు బ్యాంకుల్లో ఎస్‌విబి అమెరికాలోని 16వ అతి పెద్ద బ్యాంక్. ఈ బ్యాంకు చిన్న, మధ్యతరహా పరిశ్రమలు, స్టార్టప్ కంపెనీల నుంచి డిపాజిట్లను సేకరించి, వాటికి అధికంగా రుణాలిస్తుంది. సాధారణంగా స్టార్టప్ కంపెనీల వంటి వాటికి రుణాలిచ్చేందుకు బ్యాంకులు వెనకాడతాయి. ఈ బ్యాంక్ అందుకు భిన్నంగా రుణాలిస్తుంది. ఏడాది కాలంగా అమెరికాలోని కేంద్ర బ్యాంక్ అయిన ఫెడరల్ రిజర్వ్ డిపాజిట్లపై వడ్డీ రేట్లను పెంచుతూ వస్తోంది. రిస్క్ తీసుకుని ఎస్‌విబి లాంటి బ్యాంక్‌లలో డిపాజిట్లు పెట్టే బదులు ఇతర బ్యాంకుల్లో డిపాజిట్లు చేసుకునేందుకు కొందరు డిపాజిట్‌దారులు మొగ్గుచూపారు. వారు తమ డిపాజిట్లను ఉపసంహరించడం మొదలుపెట్టారు. స్టార్టప్, చిన్న, మధ్యతరహా పరిశ్రమల యజమాన్యాలు కూడా డిపాజిట్లను వెనక్కి తీసుకుంటున్నాయి. ఈ పరిణామాలు ఎస్‌విబిపై ఒత్తిడి పెంచాయి. డిపాజిట్లను వెనక్కి ఇచ్చే నిధులు లేకపోవడంతో అమెరికన్ ట్రెజరీలో పదేళ్లకు పెట్టుబడిపెట్టిన బాండ్ల అమ్మకాలను ఎస్‌విబి మొదలుపెట్టింది. సాధారణంగా 3.5 శాతానికిపైగా రావాల్సిన వడ్డీ రేటు 1.77 శాతానికి తగ్గినా 21 బిలియన్‌డాలర్ల విలువైన బాండ్లను అమ్మామని, అందువల్ల 1.8 బిలియన్ డాలర్ల నష్టం వచ్చిందని ఆ బ్యాంకు తాజాగా ప్రకటించింది. దీంతో, ఒక్కరోజులో ఆ బ్యాంకు షేర్ విలువ 60 శాతం పడిపోయింది. 21 వేల కోట్ల డాలర్ల డిపాజిట్లు ఉన్న ఈ బ్యాంకులో 11 శాతం డిపాజిట్లకే ఇన్సూరెన్స్ ఉంది. ఇలా ఇన్సూరెన్స్ ఉన్న డిపాజిట్లకు 2,50,000 డాలర్ల వరకూ బ్యాంకు చెల్లిస్తుంది. మిగిలిన వాటికి ఆస్తుల అమ్మకం తర్వాత చెల్లించాల్సి ఉంటుంది. ఎస్‌విబితోపాటు దివాళా తీసిన 110 బిలియన్ డాలర్ల విలువైన న్యూయార్క్‌లోని సిగ్నేచర్ బ్యాంక్‌ను మూసివేస్తున్నట్లు ప్రకటించి, ఫెడరల్ డిపాజిట్ ఇన్సూరెన్స్ కార్పొరేషన్ (ఎఫ్‌డిఐసి) ఇప్పటికే స్వాధీనం చేసుకుంది. సిగ్నేచర్ బ్యాంక్‌తోపాటు సిల్వర్‌గేట్ బ్యాంక్ పతనానికి ఆ బ్యాంకులు క్రిప్టో డిపాజిట్లను అధికంగా స్వీకరించడమే కారణమని విమర్శలున్నాయి. ఈ బ్యాంకుల శాఖలు, అత్యధికంగా కస్టమర్లు ఉన్న మనదేశంతోపాటు చైనా, కెనడా, డెన్మార్క్, ఇజ్రాయిల్, జర్మనీ వంటి దేశాలను తాజా పరిణామాలు కలవరపరుస్తున్నాయి. ఎస్‌విబి, సిగ్నేచర్ బ్యాంకు డిపాజిట్‌దారులెవరూ ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, ఇన్సూరెన్స్ ఉన్నా, లేకపోయినా... మొత్తం డిపాజిట్లను ప్రభుత్వం చెల్లిస్తుందని అమెరికా అధ్యక్షుడు జోబైడెన్ ప్రకటించారు. తాజా ప్రకటనతో బడా పెట్టుబడిదారులు కొంత ఉపశమనం పొందుతుండగా, వెంచర్ క్యాపిటలిస్టులు, ఉద్యోగ, కార్మిక వర్గాలు, నిరుద్యోగులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. అమెరికాలో నిరుద్యోగంతోపాటు అద్దెలు, నిత్యావసర వస్తువుల ధరలు, ఇతర ఖర్చులు విపరీతంగా పెరిగాయి. 40 శాతం మంది తమ ఆదాయంలో 30 శాతానికిపైగా ఇంటి అద్దెకే చెల్లించాల్సి వస్తోంది.

బ్యాంకుల దివాళా ఆసియన్ మార్కెట్లపై తీవ్ర ప్రభావం చూపింది. వరుస నష్టాలతో సెన్సెక్స్, నిఫ్టీలు ఐదు మాసాల కనిష్టానికి పడిపోయాయి. తాజా పరిణామాలు కొత్తగా స్టార్టప్‌లు పెట్టేందుకు, పరిశ్రమలు స్థాపించేందుకు ముందుకొచ్చే వారికి అశనిపాతంగా మారుతున్నాయి. వాటి ప్రభావం నిరుద్యోగితను మరింతగా పెంచుతుందనే ఆందోళన నెలకొంది. ప్రపంచ పెట్టుబడిదారీ విధానంలోని డొల్లతనాన్ని ముందుకుతెచ్చిన ఈ సంక్షోభం సోషలిజం ఆవశ్యకతను మరోసారి అంతర్జాతీయంగా చర్చనీయాంశం చేసింది.

మహనీయుల మాట



పేదరికం వున్నంత వరకూ నిజమైన స్వాతంత్ర్యం వుండదు.

- నెల్సన్ మండేలా



మహిళా రిజర్వేషన్ల మాట మరిచారా?


విశ్లేషణ



ఎం. కోటేశ్వరరావు

చట్టసభల్లో మహిళా రిజర్వేషన్ల అంశం 1974లో ముందుకు వచ్చింది. ఇంకా చెప్పాలంటే అంతకు ముందు నుంచే నలుగుతోంది. దీనికి సంబంధించి రాజ్యసభలో 2010లో ఆమోదం పొందిన బిల్లును 108వ రాజ్యాంగ సవరణ అని కూడా అంటారు. అప్పటి నుంచి 2014, 2019లో రెండు లోక్‌సభల గడువు తీరి రద్దయి ఉనికిలోకి వచ్చిన మూడవ సభలో కూడా ఇంతవరకు ఆమోదం పొందలేదు, ఇప్పటికీ పెండింగ్‌లోనే ఉంది. వర్తమాన లోక్‌సభ 2024లో రద్దయ్యే లోగా ఆమోదం పొందుతుందా? ఆ ప్రక్రియ తరువాత రాష్ట్రాల అసెంబ్లీలు ఆమోదించాల్సి ఉంటుంది. దీనికి తగు చర్యలు తీసుకోవాలని కోరుతూ ఢిల్లీ జంతర్ మంతర్ వద్ద శుక్రవారం నాడు ఉదయం పదిన్నర నుంచి సాయంత్రం నాలుగు గంటల వరకు భారీ ఎత్తున మద్దతుదార్లతో కలసి బిఆర్‌ఎస్ ఎంఎల్‌సి కల్వకుంట్ల కవిత దీక్ష చేశారు. సిపిఐ(ఎం) ప్రధాన కార్యదర్శి సీతారాం ఏచూరి దీక్షను ప్రారంభించారు. లాంఛన ప్రాయమైన ఈ దీక్ష ద్వారా మరుగున పడేసిన ఈ అంశాన్ని ఆమె ఒక్కసారి దేశ దృష్టిని ఆకర్షించేట్లు చేశారు. దీని పర్యవసానాలు ఏమిటి?

మనకు స్వాతంత్ర్యం వచ్చిన తరువాత చట్టసభల్లో మహిళలకు రిజర్వేషన్లు కల్పించాలనే ప్రతిపాదన వచ్చినపుడు రాజ్యాంగసభ లేదా పరిషత్ లోని కొందరు పురుషులతో పాటు కొందరు మహిళా సభ్యులు కూడా అంగీకరించలేదు. నిజానికి ఈ అంశం 1931 లోనే చర్చకు వచ్చింది. గాంధీజీ కూడా రిజర్వేషన్లను వ్యతిరేకించారు. 1931లో నాటి బ్రిటిష్ ప్రధానికి సరోజినీ నాయుడు తదితరులు రాసిన లేఖలో చట్టసభల్లో మహిళల నియామకం, రిజర్వేషన్లు, కో ఆప్షన్ వంటి చర్యలను అవమానకరమైన విగానూ, హానికరమైనవిగానూ పరిగణిస్తున్నా మని పేర్కొన్నారు. తరువాత కాలంలో దీన్ని ఏ పార్టీ కూడా వ్యతిరేకించలేదు. చట్టసభలలో ఆశించిన మేరకు ప్రాతినిధ్యం పెరగలేదు. 1974లో దేశంలో మహిళల స్థితిగతుల గురించి ఒక కమిటీ చేసిన సిఫార్సులలో స్థానిక సంస్థలలో మహిళలకు రిజర్వేషన్లు కల్పించాలన్నది ఒకటి. చట్ట సభల్లో రిజర్వేషన్లను తిరస్కరించింది. అప్పటి నుంచి ఈ డిమాండ్‌కు క్రమంగా మద్దతు పెరిగింది.తరువాత 1988లో జాతీయ మహిళా దృష్టి కోణ పథకం (నేషనల్ పరస్పెక్టివ్ ప్లాన్ ఫర్ ఉమెన్) కమిటీ స్థానిక సంస్థలలో మహిళలకు 30 శాతం స్థానాలను రిజర్వు చేయాలని సిఫార్సు చేసింది. రాజీవ్ గాంధీ ప్రధానిగా ఉన్నపుడు 1992-93 సంవత్సరాలలో 73, 74వ రాజ్యాంగ సవరణల ద్వారా మూడో వంతు స్థానాలను రిజర్వు చేశారు. దీని ప్రకారం మూడవ వంతు కనీసంగానూ, తరువాత ఏ రాష్ట్రమైనా కోరుకుంటే 50 శాతం వరకు కూడా పెంచుకొనే అవకాశం కల్పించారు. ఆ మేరకు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌తో సహా కొన్ని రాష్ట్రాలు ఆమేరకు సగం సీట్లు రిజర్వు చేశాయి. తరువాత 1996 సెప్టెంబరు 12న దేవెగౌడ ప్రధానిగా ఉన్నపుడు లోక్‌సభలో తొలిసారిగా మహిళా రిజర్వేషన్ బిల్లును ప్రవేశపెట్టారు. అది వీగింది, తరువాత ప్రతి లోక్‌సభలో బిల్లును ప్రవేశపెట్టటం ఆమోదం పొందకుండానే సభలు రద్దు కావటం చరిత్రగా మిగిలింది. తరువాత 2008లో యుపిఎ సర్కార్ రాజ్యసభలో బిల్లును ప్రవేశపెట్టింది. స్టాండింగ్ కమిటీకి పంపగా దాన్ని ఆమోదించాలని 2009 డిసెంబరులో సిఫార్సు చేసింది. మంత్రివర్గం 2010 ఫిబ్రవరి 25న ఆమోదం తెలిపింది. మార్చి తొమ్మిదవ తేదీన ఓటింగ్‌కు పెట్టగా 199-1తో ఆమోదం తెలిపారు. తరువాత లోక్‌సభ, సగానికి పైగా రాష్ట్రాలు ఆమోదం తెలిపి ఉంటే అది చట్టరూపం దాల్చి ఉండేది. ఇంతవరకు అది జరగలేదు.



రాజ్యసభ ఆమోదించినదాని ప్రకారం మూడో వంతు సీట్లు అంటే 543కు గాను 181 స్థానాల్లో మహిళలు ఉండాలి. వర్తమాన లోక్‌సభలో 78 మంది అంటే 14.3 శాతం మాత్రమే ఉన్నారు. మంత్రులు కూడా ఇదే దామాషాలో కొలువు దీరారు. అంతకు ముందు ఉన్నవారి కంటే మంత్రుల సంఖ్య తగ్గింది. అన్ని రాష్ట్రాల అసెంబ్లీలలో కేవలం తొమ్మిది శాతమే ఉన్నారు. వివిధ దేశాల పార్లమెంట్లలో ఉన్న మహిళా ప్రాతినిధ్యం గురించి అంతర పార్లమెంటరీ యూనియన్ 2022లో సేకరించిన సమాచారం ప్రకారం సగానికిపైగా, దగ్గరగా మహిళలున్న పార్లమెంట్లు రువాండా (61.25), క్యూబా (53.22), బొలీవియా (53.08), న్యూజిలాండ్ (50.42), యుఏయి (50), మెక్సికో (48.2), నికరాగువా (47.25) ఉన్నాయి. ఇరవై దేశాలలో 40 శాతంపైగా, ప్రపంచ వ్యాపితంగా సగటున 26శాతం ఉన్నారు. 2020లో ప్రపంచంలో 193 దేశాలలో మన స్థానం 143 కాగా మన కంటే మెరుగ్గా ఉన్న దేశాలు నేపాల్ 43, బంగ్లాదేశ్ 98, పాకిస్థాన్ 106వ స్థానంలో ఉండగా శ్రీలంక 182వదిగా ఉంది.

మన పార్లమెంటులో రిజర్వేషన్ల బిల్లు చర్చకు వచ్చినపుడు ఓబిసి, దళిత, గిరిజన మహిళల భుజాల మీద తుపాకి పెట్టి బిల్లును అడ్డుకున్న ఘనులు ఉన్నారు. ఏ సామాజిక తరగతికి చెందిన వారు అన్నదానితో నిమిత్తం లేకుండా మొత్తంగా మహిళలు అన్ని సామాజిక తరగతుల్లో వివక్షకు గురవుతున్నారు. అందువలన రిజర్వేషన్లు పెడితే ధనికులు, మనువు చెప్పినదాని ప్రకారం ఎగువ నిచ్చెన మెట్ల మీద ఉన్న మహిళలే ఆ ఫలాలను అనుభవిస్తారంటూ అడ్డుకున్నవారు కొందరు. రిజర్వేషన్లు అడగటం, ఇవ్వటం అంటే మహిళలను కించపరచటమేనని వాదించిన వారూ లేకపోలేదు. పైకి కారణాలు ఎన్ని చెప్పినప్పటికీ దేశంలో ఫ్యూడల్ భావజాలం బలంగా ఉండటమే బిల్లు ఆమోదం పొందటానికి ఆటంకంగా ఉందని చెబుతున్నవారు ఉన్నారు. స్థానిక సంస్థలలో ఎన్నికైన మహిళలు పేరుకు ఆ స్థానాల్లో ఉన్నా భర్త లేదా కుటుంబంలోని ఇతర పురుషులే పెత్తనం చేస్తున్నారన్నది కూడా పాక్షిక సత్యమే. మరోవైపున మహిళలు ఉన్న చోట కేటాయింపులు, పౌర సేవలు ముఖ్యంగా మహిళలకు సంబంధించిన అంశాలకు పెరిగినట్లు, సాధికారత, ఆత్మగౌరవం పెరిగినట్లు కూడా సర్వేలు వెల్లడించాయి. గుర్తింపు పొందిన ప్రతి రాజకీయ పార్టీ చట్టసభలకు పోటీ చేసే వారిలో నిర్ణీత శాతంలో మహిళలు ఉండేట్లు చూడాలన్న ప్రతిపాదనకు ఆమోదం రాలేదు. దీని వలన ఓడిపోయే చోట్ల వారిని పోటీకి దింపుతారనే విమర్శకూడా వచ్చింది.

చట్టపరంగా లేదా రాజకీయ పార్టీలు స్వచ్ఛందంగా మహిళలకు తగినంత ప్రాతినిధ్యం కల్పించకపోవటం మనది ప్రపంచంలో అతి పెద్ద ప్రజాస్వామిక దేశమని ప్రచారం చేసుకోవటాన్ని అపహాస్యం చేస్తున్నది. అన్నింటికంటే పెద్ద వైరుధ్యం, సిగ్గుచేటైన అంశం ఏమంటే ఎన్నికలలో మూడో వంతు సీట్లు మహిళలకు రిజర్వు చేసేందుకు ముందుకు రాని పార్టీలు మరోవైపున నేరచరితులకు పెద్ద పీట వేసేందుకు ముందుకు వస్తున్నాయి. దోషులుగా తేలేంతవరకు నిందితులు తప్ప ఎవరూ నేరస్థులు కాదనే నిబంధనను అవకాశంగా తీసుకొని వారి కండ బలాన్ని తోడు చేసుకొనేందుకు బరిలో నిలుపుతున్నాయి. తొలి లోక్‌సభలో ధనికులు, నేరచరితులు ఎందరు అని వెతికేందుకు కష్టపడాల్సి వచ్చేది. ఇప్పుడు ధనికులు కానివారు ఎందరు, నేర చరిత లేనివారు ఎందరు అన్నది వెతుక్కోవాల్సి వస్తోంది.

గతంలో రాజ్యసభ ఆమోదించిన బిల్లు ప్రకారం మూడో వంతు సీట్లను చట్ట సభల్లో మహిళలకు కేటాయించాలి. షెడ్యూలు కులాలు, తెగలకు కేటాయించిన సీట్లలో కూడా మూడోవంతు మహిళలుండాలి. ఏ రాష్ట్రంలోనైనా మూడు కంటే తక్కువ లోక్‌సభ సీట్లుంటే అక్కడ మూడో వంతు సూత్రం వర్తించదు. ఎక్కడైనా మూడు సీట్ల కంటే తక్కువ ఎస్‌సి, ఎస్‌టిలకు కేటాయిస్తే అక్కడ కూడా రిజర్వేషన్ ఉండదు. రిజర్వుడు సీట్లను రొటేషన్ పద్ధతిలో కేటాయించాలి. మైనారిటీ, ఓబిసి మహిళలకు ప్రత్యేక రిజర్వేషన్ లేదు. రాజ్యసభ, శాసనమండళ్లకు రిజర్వేషన్ వర్తించదు. పదిహేను సంవత్సరాల తరువాత రిజర్వేషన్లు రద్దవుతాయి.

ఎన్నికల నిబంధనవాళి ప్రకారం పోటీ చేసే వారు తమ ఆస్తిపాస్తులు, తమ మీద ఉన్న కేసులను అఫిడవిట్లలో పేర్కొనాల్సి ఉంది. వాటిని విశ్లేషిస్తున్న ఎడిఆర్ సంస్థ వెల్లడించిన సమాచారం మేరకు 2019లో లోక్‌సభకు ఎన్నికైన వారిలో నేర చరితులు 43 శాతం మంది ఉన్నారు. లోక్‌సభలోని 539 మందిలో 233 మంది నేరచరితులు ఉన్నట్లు తేలింది. పార్టీల వారీగా బిజెపి 116 (39 శాతం), కాంగ్రెస్ 19 (57 శాతం), జెడియు 13 (81శాతం), డిఎంకె 10 (43 శాతం), తృణమూల్ 9 (41) మంది ఉన్నారు. గత మూడు ఎన్నికలలో 2009లో మొత్తం 162 (30 శాతం) నుంచి 2014లో 185 (34 శాతం), 2019లో 233 (43 శాతం)కు పెరిగారు. వర్తమాన సభలో నేరచరితుల మీద ఉన్న కేసులలో 29 శాతం అత్యాచారం, హత్య, హత్యాయత్నం, మహిళల మీద నేరాల వంటి తీవ్ర స్వభావం కలిగినవి ఉన్నాయి. బిజెపికి చెందిన ఐదుగురు, బిఎస్‌పి నుంచి ఇద్దరు, కాంగ్రెస్, ఎన్‌సిపి, ఒక స్వతంత్రుడి మీద హత్య కేసులు, బిజెపి ఎంపీ ప్రజ్ఞాసింగ్ ఠాకూర్ మీద ఉగ్రవాద కేసు ఉంది. ఆమె భోపాల్ నుంచి గెలిచారు, మాలెగావ్ పేలుడు కేసులో నిందితురాలు. ఇక 29 మంది తమ మీద విద్వేష పూరిత ప్రసంగాల కేసులు ఉన్నట్లు వెల్లడించారు. అత్యధికంగా కేరళ లోని ఇడుక్కి నుంచి గెలిచిన కాంగ్రెస్ ఎంపీ డీన్ కురియకోస్ మీద దొంగతనంతో సహా 204 కేసులు గరిష్టంగా ఉన్నాయి.

ఇలాంటి వారిని కలిగి ఉన్న పార్టీలు మహిళలకు రిజర్వేషన్లు కల్పించటం గురించి ఏకాభిప్రాయానికి రావటం లేదన్నది ఒక ఆరోపణ. నిజానికి ఏ పార్టీ రంగేమిటో తేలేది బిల్లును లోక్‌సభ ముందుకు తెచ్చినపుడే. గతంలో తమకు ఉభయ సభల్లో మెజారిటీ ఉంటే ఒక్క క్షణంలో చేసి ఉండేవారమన్నట్లుగా బిజెపి నేతలు చెప్పేవారు. ఇప్పుడు అలాంటి అవకాశం ఉన్నప్పటికీ బిజెపి నుంచి లేదా కేంద్ర ప్రభుత్వం నుంచి గత తొమ్మిది సంవత్సరాలుగా ఎలాంటి చొరవ లేదు. 2019లో కేంద్ర ప్రభుత్వం తీసుకున్న చర్యలేమిటి అన్న ప్రశ్నకు ఆ ఏడాది డిసెంబరులో నాటి మంత్రి రవి శంకర్ ప్రసాద్ ఇచ్చిన సమాధానం బిజెపి చిత్తశుద్ధిని వెల్లడించింది. బిల్లును సభలో ప్రవేశపెట్టే ముందు అన్ని పార్టీల మధ్య ఏకాభిప్రాయ సాధనను జాగ్రత్తగా పరిగణించాల్సి ఉంటుందని చెప్పారు. అలాంటి చొరవ ఇంతవరకు ఎందుకు తీసుకోలేదన్నదే ప్రశ్న. తాము అనుకున్న కాశ్మీరు రాష్ట్ర ప్రతిపత్తి రద్దు, ఆర్టికల్ 370 రద్దును ఆగమేఘాల మీద ఎలా ఆమోదం పొందారో తెలిసిందే. అందువలన ఇప్పుడు బిజెపి తలచుకుంటే ఆమోదం కష్టమా? ★

ఆర్‌ఎస్‌ఎస్‌లో ఆ గుబులెందుకు!

చర్చ



ధీరేంద్ర కె ఝూ

తమ మతాచార పద్ధతిని (కోడ్‌ను) విడిగా ఒక మతంగా వర్గీకరించాలనే ఆదివాసీల డిమాండ్ ఆర్‌ఎస్‌ఎస్, దాని శాఖోపశాఖల్లో గుబులు రేకెత్తిస్తోంది. 'సర్నా' ప్రకృతిని మాత్రమే ఆరాధించే ఒక గిరిజన తెగ అని, 2021 జనాభా లెక్కల్లో వారి మతాన్ని ప్రకృతి ఆరాధకులుగానే రాయాలని నవంబర్ 2020లో జరిగిన జార్ఖండ్ అసెంబ్లీ తీర్మానించింది. జార్ఖండ్ పక్క రాష్ట్రాల్లో కూడా ఈ తెగ ఉంది. తమ సంస్కృతీ సాంప్రదాయాలను విడిగా గుర్తించాలన్న వీరి డిమాండ్ చాలా కాలంగా ఉన్నా ఇటీవల ఊపందుకుంది.

2020 లోనే వీరు తమ డిమాండ్‌ను పరిగణన లోకి తీసుకోవాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తూ ఉద్యమించారు. 2021 ఫిబ్రవరిలో హార్వార్డ్ విశ్వవిద్యాలయంలో మాట్లాడుతూ... జార్ఖండ్ ముఖ్యమంత్రి హేమంత్ సొరేన్ 'ఆదివాసీలు ఎప్పుడూ హిందువులు కారు, కాలేరు!" అని నొక్కి వక్కాణించారు. అది ఆ రాష్ట్రం లోని అనేక మంది మేధావుల ప్రశంసలందుకుంది. 2020 నుండి అనేక రాష్ట్రాల్లోని గిరిజనులు 'గిరిజన మతాన్ని' పరిగణనలోకి తీసుకోవాలని ఆందోళన చేస్తున్నారు. 'సర్నా' మతాచారాన్ని (కోడ్‌ను) లెక్కల్లోకి తీసుకోవాలని పోరాడుతున్నారు. ఈ డిమాండ్ సాధనకై జార్ఖండ్, చత్తీస్‌గఢ్ వంటి అనేక రాష్ట్రాల గిరిజనులు ఆ మధ్య ఢిల్లీలో ధర్నా చేశారు. 2021 జనాభా లెక్కల ప్రక్రియ ప్రారంభం కాలేదు. 2022 జూన్‌లో 'తదుపరి ఉత్తర్వులు' వెలువడే వరకు జనాభా లెక్కలు ఆలస్యమవుతాయని పార్లమెంటులో ప్రకటించింది మోడీ సర్కార్! కారణం 'కోవిడ్ 19' అని కూడా ఆ ప్రకటనలో పేర్కొంది.

ప్రస్తుతానికి జనాభా లెక్కల్లో హిందు, క్రిస్టియన్, ఇస్లామిక్, సిక్కు, బౌద్ధ, జైన అనే ఆరు మతాల పేర్లు రాసేందుకే అవకాశం ఉంది. ఆదివాసి క్రిస్టియన్లు తమ మతాన్ని క్రిస్టియానిటీగా ప్రకటించుకునే అవకాశం ఉండగా, ఇతరులకు 'ఇతర మత ఆచారాలు' అని రాసుకునే అవకాశముంది. 'సర్నా' అని రాస్తేనే తమ సంస్కృతిని కాపాడుకోగలమనే నమ్మిక ఈ గిరిజనుల్లో ఉంది.

ఈ సర్నా 'కోడ్' డిమాండ్ సంఘ్ పరివార్ ఆలోచనా ధోరణికి విరుద్ధమైంది. గిరిజనులు అడవుల్లో నివసించే హిందువులని (వనవాసులని) ఆర్‌ఎస్‌ఎస్ దశాబ్దాలుగా ప్రచారం చేస్తున్నది. వారి మతాన్ని విడిగా గుర్తించ నిరాకరిస్తున్నది. వేదాల వారసులైన హిందువులే అసలు సిసలైన భారతీయులనే వాదనకు ఈ గిరిజన మతం విరుద్ధమైంది. గిరిజనులను హిందువుల్లోకి తెచ్చేందుకు బాధ్యత తీసుకున్న ఆర్‌ఎస్‌ఎస్ 'అఖిల భారతీయ వనవాసి కళ్యాణ ఆశ్రమం' (ఎబివికెఎ) కృషికి దెబ్బే!

క్రిస్టియన్ మతంలోకి పెద్ద ఎత్తున గిరిజనుల మత మార్పిడులను అడ్డుకునే సాకుతో ఈ ఎబివికెఎను 1952లో స్థాపించారు. గిరిజనులు తగు సంఖ్యలో ఉన్న దేశంలోని అన్ని జిల్లాల్లో చిన్న చిన్న ఎబివికెఎ కేంద్రాలను ఆర్‌ఎస్‌ఎస్ స్థాపించింది. 'సర్నా కోడ్' కావాలనే పేర జరిగే ఉద్యమం హిందూ సమాజాన్ని 'చీల్చే కుట్ర' అని జార్ఖండ్‌లో పాలాము జిల్లా వనవాసి కళ్యాణ కేంద్ర కార్యదర్శి అశ్విని కుమార్ మిశ్రా చెప్పుకొచ్చారు. 'వనవాసీల్లాగ మేమూ చెట్లని, నదుల్ని, కొండల్ని పూజిస్తాం. ఏమీ తేడా లేదు. మేమంతా హిందువులమే' అన్నారు.

ఇప్పుడు జరిగే ఉద్యమంలోని ఆదివాసీలను వ్యతిరేకం చేసుకోకుండా ఆర్‌ఎస్‌ఎస్ నిశ్చలంగా ఉంది. ఇటీవల బెంగళూరులో జరిగిన ఆర్‌ఎస్‌ఎస్ జాతీయ సమ్మేళనం సందర్భంగా కూడా ఈ విషయంపై పెదవి విప్పలేదు. నవంబర్ 15న జన్ జాతీయ గౌరవ్ దివస్ నాడు మోహన్ భగవత్ చత్తీస్‌గఢ్‌లో ఒక ఉపన్యాసం చేశారు. ఎటువంటి వివాదాలకు తావివ్వకుండా భారతదేశం తమ మాతృభూమి అనుకునే వారంతా భారతీయులే వంటి సాదా మాటలతోనే మోహన్ భగవత్ ఉపన్యాసం ముగిసిపోయింది. ప్రపంచం మొత్తం మీద భిన్నత్వంలో ఏకత్వం కలది హిందుత్వం మాత్రమే" అన్నారు మోహన్ భగవత్. విడిగా మతం కావాలనే డిమాండ్ కాకుండా హిందువుల్లోనే వారుండాలనే సలహా మినహా గిరిజనుల మనోభావాలను దెబ్బ తీసే ఏ మాటా ఆయన ఉపన్యాసంలో లేదు. అయితే... దేశ అత్యున్నత రాజ్యాంగ పదవి లోకి ద్రౌపది ముర్ము ఎన్నికైన తర్వాత ఆదివాసి మతం కోసం డిమాండ్ మరింత ఊపందుకుంది.

గిరిజనుల డిమాండ్‌ను కేంద్ర ప్రభుత్వం తప్పనిసరిగా వ్యతిరేకిస్తుందనే భరోసా ఆర్‌ఎస్‌ఎస్ లో కనపడుతోంది. సర్నా కోడ్ కోసం పెద్ద సంఖ్యలో గిరిజనులు ఆందోళన చేస్తున్న మరో రాష్ట్రం చత్తీస్‌గఢ్. అక్కడి ఒక ఆర్‌ఎస్‌ఎస్ నేత ఈ పరిస్థితిని ఏదో ఒక రకంగా మోడీ సర్కార్ సరిచేస్తుందన్న నమ్మకంతో ఉన్నాడు. 'ఎట్టి పరిస్థితిలోనూ మరో మతాన్ని కొత్తగా సెన్సస్ లెక్కల్లో చేర్చరు' అన్న గట్టి నమ్మకం తనకుందన్నాడీ మహానుభావుడు. ఈ లోపు హిందువులుగా ఉన్న మనల్ని చీల్చే ఏ కుట్రలనూ సాగనీయరాదని తాము వనవాసీలను 'ఒప్పిస్తా'మన్నాడు.

ఆదివాసీలను ఆర్‌ఎస్‌ఎస్ నుండి కచ్చితంగా వేరు చేసే గీత ఈ 'సర్నా' కోడ్. 'ఆర్‌ఎస్‌ఎస్ సర్నా కోడ్‌ను వ్యతిరేకిస్తున్నది. వనవాసీల పేర ఆదివాసీలను హిందువులుగా మార్చేందుకు అది



ప్రయత్నిస్తోంది. ఇంతకాలం ఆదివాసీలను ఒకరికి వ్యతిరేకంగా మరొకర్ని రెచ్చగొట్టి అది తన పబ్బం గడుపుకుంది' అంటారు జార్ఖండ్ లోని ఆదివాసి గ్రూపుల కేంద్రీయ సమితి నాయకుడు అజరు టిర్కే. సర్నా కోడ్ కోసం సాగే ఉద్యమానికి నాయకత్వం వహించే సంస్థ ఇది. ఈ ఉద్యమం ఊపందుకునే సరికి ఆర్‌ఎస్‌ఎస్ మరో పల్లవి లంకించుకుంది. మరో మతాన్ని (సర్నాను) గనుక ఎంచుకునేట్లయితే హిందువులుగా ఇప్పటిదాకా అందుకున్న రాయితీలేవీ వర్తించవని ప్రచారం చేస్తున్నారు. ఆదివాసీల సాంస్కృతిక అస్తిత్వాన్ని దిగమింగే చర్య ఇది. 'ఆర్‌ఎస్‌ఎస్ ఆదివాసీలను హిందువులుగా పేర్కొనడాన్ని నేను అంగీకరించను' అంటారు జార్ఖండ్‌కు చెందిన ప్రఖ్యాత ఆదివాసి కవి అనుజ్ లుగూన్. 'ఆదివాసీలు ప్రత్యేక అస్తిత్వం ఉన్నవారు. హిందువుల నమ్మకాల కంటే మా విశ్వాసాలు వేరు. మా తాత్విక చింతనే వేరు' అంటారాయన. వర్ణాశ్రమ ధర్మం హిందువులకు కీలకం. ఆదివాసీలకు దానికి సంబంధమే లేదు. వర్ణాశ్రమ పద్ధతికి వెలుపల వారుంటారు.

'సర్నా' మతాన్ని అనుమతించకపోతే తానే జనాభా లెక్కల్లో ఒ.ఆర్.పి (అదర్ రెలిజియస్ ప్రాక్టీసెస్) అని రాస్తాన'ని లుగూన్ తెగేసి చెప్పారు. 'ఆదివాసీల సాంస్కృతిక వారసత్వం, మతపరమైన తాత్విక చింతన, ఆదివాసీ గ్రూపులు ఎంత భిన్నమైనవైనా అవన్నీ 'జల్, జంగల్, జమీన్'తో ముడిపడి వున్నాయి" అంటారు లుగూన్. 'ఆదివాసీల డిమాండ్‌ను అంగీకరించడం మంచిది. ఎందుకంటే అది రాజకీయాలతో సంబంధం లేనిది. అది ఆదివాసీల సాంస్కృతిక అస్తిత్వంతో ముడిపడి ఉంది' అని లుగూన్ తేల్చి చెప్పారు.

ఒక మతం వారిని మరో మతంలో బలవంతంగా కలిపే ప్రయత్నం గాని, లేదా ఒప్పించే ప్రయత్నంగాని సంక్లిష్టమైనవి. ఇది ఊహించలేని పరిణామాలకు దారితీయవచ్చు. లోతులు తెలియనంత క్రోధాన్ని రగిలించవచ్చు. తనపై సాంస్కృతిక కార్యక్రమాల ద్వారా గిరిజనులను హిందువుల్లో కలిపేసుకోవచ్చని ఆర్‌ఎస్‌ఎస్ భావిస్తోంది. ఇంత తీవ్రమైన ప్రతిఘటన రావడంతో సర్ సంఘ్ చాలక్ నుండి సామాన్య కార్యకర్త వరకు ఆర్‌ఎస్‌ఎస్ పరివారం గందరగోళంలో పడింది.

/'కారవాన్' సౌజన్యంతో/

ఎందుకింత నిర్లక్ష్యం?

అభిప్రాయం

ఒక తెలుగు పాట రచయితను ప్రపంచమే గుర్తించి హారతి పడుతున్న వేళ...కవులు, రచయితలు, కళాకారులతో ఈ తెలుగు నేల కళకళలాడాల్సిన చోట...ఒక ప్రకృతి పండుగ అందునా కవుల పండుగగా చెప్పుకునే తెలుగు సంవత్సరాది ఉగాది వేడుకలు కూడా చేయలేని భావ దారిద్ర్యంలో ఆంధ్ర రాష్ట్రం ఉండటం సిగ్గుచేటు. ఈ నాలుగేళ్లలో సాహిత్య, సాంస్కృతిక ఉత్సవాలకు అంత ప్రాధాన్యత ఇస్తున్నట్టు మచ్చుకైనా ఒక కార్యక్రమం జరిపిన దాఖలా లేదు. కవులు, కళాకారులు, రచయితలు, సాహితీవేత్తల వివరాలు కూడా ఈ ప్రభుత్వం దగ్గర పూర్తిగా ఉన్నట్టు లేదు. లబ్ధప్రతిష్టులకు వైయస్సార్ లైఫ్ టైం అఛీవ్‌మెంట్ అవార్డు ఇవ్వటం తప్ప మరి ఇతర కార్యక్రమాల్ని జరపడం లేదు. సాహిత్య సాంస్కృతిక ఉత్సవం అంటే కేవలం వైయస్సార్ పురస్కారం ఒక్కటే కాదు. సాంస్కృతిక శాఖ, దానికి చైర్మన్లు, అధికార భాషా సంఘాలు, సాహిత్య అకాడమీలు, డైరెక్టర్లు అంతా అలంకారప్రాయమైన వ్యవస్థగా ఉండంతో కవులు, రచయితలు కళాకారులకు శాపంగా మారింది.

అంతర్జాతీయ కవితా దినోత్సవాలు జరపడం లేదు. మాతృభాషా దినోత్సవాలు కూడా మొక్కుబడి కార్యక్రమాలు అయిపోయాయి. ఈ ప్రభుత్వం కవులు, కళాకారులు, రచయితలను ఎందుకు పక్కన పెట్టేసింది? ఎందుకు ఈ ప్రభుత్వానికి సాహిత్య, సాంస్కృతిక విషయాల పట్ల అంత నిర్లక్ష్యం? మీరు స్కూళ్లల్లో పిల్లలు చదువుకునే పాఠ్యాంశాలు రాయడానికి, వాళ్ల క్రమశిక్షణకు, ఉన్నతికి, వ్యక్తిత్వానికి అవసరమైన కథలు రచనలు అందించడానికి కవులు, రచయితలు, కళాకారులు కావాలి. కానీ పురస్కారాలు ఇవ్వడానికి వీరు అర్హులు కాదు. బహుశా కవుల్ని, సాహితీవేత్తల్ని, రచయితల్ని, కళాకారులని నిషేధించిందా ఈ ప్రభుత్వం? ఎందుకింత వివక్ష? తెలుగు భాషకి, ప్రజల ఆచార సాంప్రదాయాలకు సంస్కృతికి మూలమైన ఈ సాహిత్య, సాంస్కృతిక శాఖలను ఎందుకు చీకటిలోకి నెట్టారు. రాష్ట్రమంతా ఉగాది కవి సమ్మేళనాలతో, పురస్కారాలతో కవులు, సాహితీవేత్తల సంబరాలతో సంతోషంగా ఉండాల్సిన ఈ ఉగాదిని చూస్తుంటే ప్రతి కవీ కళాకారుడు సాహితీవేత్త నేడు మాకు ఉగాదులు లేవు..ఉషస్సులు లేవు...అన్నట్టు రస హీనంగా, కళావిహీనంగా ఆంధ్రదేశముంది. కలెక్టర్ల ఆధ్వర్యంలో ప్రతి జిల్లాలోనూ ఉగాది వేడుకలు జరిగేవి. ఆయా జిల్లా కవులు, రచయితలు, కళాకారులు, సాహితీవేత్తలతో సంతోష సంబరాలు సాగేవి. ఇప్పుడు అవి ఏమీ లేక కోకిల కూయని వసంతంలా మిగిలిపోయింది ఆంధ్ర రాష్ట్రం. ఆంధ్ర రాష్ట్ర మొత్తం తిరిగినా 5,000 మంది కవులకు మించి ఉండరు. అంతమందికి సన్మాన సత్కారాలు, పురస్కారాలు ఇచ్చినా, సంబరాలు జరిపినా సంవత్సరానికి ఒక్కసారి కోటి రూపాయలు కూడా కావు. అందరి సంక్షేమం కోరే ఈ ప్రభుత్వం కవులు, కళాకారుల, రచయితల, సాహితీవేత్తల ఆదరణను ఎందుకు విస్మరించింది? ప్రతి కళాకారుడికి రచయితకు, కవులకు, గుర్తింపు కార్డులు ఇచ్చి వారికి ప్రతి నెలా గౌరవ వేతనం ఇచ్చి, వారంతా రాష్ట్ర వ్యాప్తంగా సాహితీ సభలు, సమావేశాలకు వెళ్లేందుకు వీలుగా బస్సు, రైలు వంటి ప్రయాణాలు కోసం ఉచిత పాసులు ఏర్పాటు చేయడం ఈ ప్రభుత్వానికి ఏమంత భారం?

కరోనా అనంతరం గొప్ప గొప్ప కవులు, కళాకారులు, రచయితలు, సాహితీవేత్తలు ఒక్కొక్కరుగా అనారోగ్యాల పాలై కనుమరుగు అవుతున్నారు. ఇట్లాంటి సందర్భంలోనైనా రాబోయే తరాలకు వారసులుగా యువ కవుల్ని, రచయితల్ని, కళాకారుల్ని, మధ్యతరం కవుల్ని, కళాకారుల్ని, రచయితల్ని, వృద్ధ కళాకారుల్ని, కవులు రచయితల్ని ఒక పూర్తి కాల ప్రభుత్వ పాలనలో ఒక్కసారైనా గౌరవించుకోవాల్సిన బాధ్యత, సత్కరించుకోవాల్సిన ఆవశ్యకత ఈ ప్రభుత్వానికి కనిపించడం లేదా? దళిత బహుజన మైనార్టీ వంటి అస్తిత్వవాద కవులకు రచయితలకు కళాకారులకు సాహితీవేత్తలకు పూర్తిగా ఆదరణ లేకుండా పోయింది. వారు పుస్తకాలు అచ్చు వేసుకోవడానికి కూడా ఈ ప్రభుత్వం ఆసరా కాలేకపోతున్నది. వేసిన పుస్తకాల్ని కూడా మొక్కుబడిగానే గ్రంథాలయాలకు 5 లేక 10 కాపీలు చొప్పున తీసుకుని వారి కళ్ళ నీళ్ల తుడిచారు. ఆ విషయాన్ని ఈ ప్రభుత్వం గుర్తించాల్సిందిగా కోరుతున్నాం. ఒకసారి ఈ వైపుగా ఆలోచన చేయవలసిందిగా ఈ ప్రభుత్వాన్ని అడుగుతున్నాం.

- శిఖా ఆకాష్,
అభ్యుదయ రచయితల సంఘం రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు.

సర్వర్ షట్ డౌన్..

- నిలిచిన ప్రభుత్వ సేవలు
- ఇబ్బందులు పడ్డ జనం

ప్రజాశక్తి-హిందూపురం

ప్రభుత్వ సర్వర్ మంగళవారం ఒక్కసారిగా షట్ డౌన్ అయింది. దీంతో ప్రభుత్వ ఉద్యోగులతో పాటు ప్రజలు ఇబ్బందులు పడ్డారు. ప్రభుత్వ ఉద్యోగులు ప్రతి రోజూ ఉదయం విధులకు హాజరైన వెంటనే ప్రభుత్వం రూపొందించిన ప్రత్యేక యాప్‌లో ముఖ ఆధారిత హాజరు వేయాల్సి ఉంటుంది. అయితే ఉదయం నుంచి సర్వర్ పని చేయకపోవడంతో ప్రభుత్వ అధికారులు, ఉద్యోగులు ముఖ ఆధారిత హాజరు సైతం వేయలేకపోయారు. దీంతో పాటు నిత్యం కళకళలాడే సబ్ రిజిస్ట్రార్ కార్యాలయం ఒక్కసారిగా బోసిపోయింది. ఆర్థిక సంవత్సరం చివరి నెల కావడంతో పట్టణ ప్రజలు ఇంటి పన్నులు, నీటి పన్నులతో పాటు ఇతర పన్నులు చెల్లించడానికి మంగళవారం పురపాలక సంఘం కార్యాలయానికి పెద్ద ఎత్తున వచ్చారు. సర్వర్ పని చేయకపోవడంతో నిరాశగా వెనుతిరిగారు. వాణిజ్య పన్నుల శాఖ కార్యాలయం, మండల తహశీల్దార్, మండల పరిషత్ కార్యాలయం ఇలా అన్ని ప్రభుత్వ కార్యాలయాల్లో సర్వర్ పనిచేయకపోవడంతో ప్రభుత్వ సేవలన్నీ ఒక్కసారిగా నిలిచిపోయాయి. సర్వర్ పనిచేయక పోవడంతో పనులు లేక అధికారులు, సిబ్బంది కార్యాలయంలో ఖాళీగా కూర్చున్నారు. దీంతో ఒక్క సబ్ రిజిస్టర్ కార్యాలయం నుంచి ప్రభుత్వానికి వచ్చే ఆదాయం దాదాపు రూ.ఐదు లక్షలకు పైగా నష్టం జరిగింది. దీంతో పాటు మున్సిపల్, వాణిజ్య పన్నుల శాఖ, రవాణ శాఖ తరపున అందే ఆదాయం అంతా నిలచిపోయింది.

పేపర్ లీకేజీ నిందితులకు 14 రోజుల రిమాండ్

ప్రజాశక్తి - హైదరాబాద్ బ్యూరో

టిఎస్‌పిఎస్‌సి పేపర్ లీకేజీ వ్యవహారంలో పోలీసులు అరెస్టు చేసిన ప్రధాన నిందితుడు ప్రవీణ్‌తో పాటు మరో 8 మందికి నాంపల్లి కోర్టు 14 రోజుల రిమాండ్ విధించింది. నిందితులను చంచల్‌గూడ జైలుకు తరలించారు. పోలీసులు కోర్టుకు సమర్పించిన రిమాండ్ రిపోర్టులో పలు కీలక విషయాలు వెల్లడించారు. ఎఇ, టౌన్ ప్లానింగ్ బిల్డింగ్ ఓవర్సీస్ పరీక్ష పత్రాలను ప్రవీణ్ తన వద్దే ఉంచుకున్నాడని... 24 పేజీల ఎఇ పరీక్ష పేపర్ నకళ్లు, 25 పేజీల టౌన్ ప్లానింగ్ బిల్డింగ్ ఓవర్సీస్ పరీక్ష పత్రాల నకళ్లు ప్రవీణ్ నుంచి స్వాధీనం చేసుకున్నామని పోలీసులు రిమాండ్ రిపోర్టులో పేర్కొన్నారు. నిందితుల నుంచి మరింత సమాచారం రాబట్టాల్సి ఉందని, 10 రోజుల కస్టడీకి ఇవ్వాలని కోరుతూ బేగంబజార్ పోలీసులు కస్టడీ పిటిషన్ దాఖలు చేశారు.

సిట్‌కు బదిలీ

మరో వైపు టిఎస్‌పిఎస్‌సి పేపర్ లీకేజీ కేసును సిట్‌కు బదిలీ చేస్తూ హైదరాబాద్ సిపి ఆనంద్ ఉత్తర్వులు జారీ చేశారు. అదనపు సిపి ఏఆర్ శ్రీనివాస్ ఆధ్వర్యంలో దర్యాప్తు కొనసాగుతుందని ఉత్తర్వుల్లో పేర్కొన్నారు. వదంతులు నమ్మొద్దని టిఎస్‌పిఎస్‌సి ఛైర్మన్ జనార్దన్‌రెడ్డి విజ్ఞప్తి చేశారు. కమిషన్‌లో నమ్మిన వాళ్లే గొంతు కోశారని ఆవేదన వ్యక్తం చేశారు.

రాష్ట్రాలు దాటించిన ఫేస్‌బుక్ ప్రేమ

ప్రజాశక్తి- చిత్తూరు అర్బన్: జార్ఖండ్ రాష్ట్రానికి చెందిన ఓ యువతి బెంగుళూరుకు చెందిన యువకుడికి ఫేస్‌బుక్ ప్రేమాయణం నడిచింది. ప్రియుడ్ని కలిసేందుకు ఇంట్లో తల్లిదండ్రలకు చెప్పకుండా జార్ఖండ్ నుంచి బెంగుళూరుకు రైలు ఎక్కింది. చిత్తూరు రాగానే బెంగుళూరు అనుకొని రైల్వేస్టేషన్‌లో దిగిపోయింది. యువతి ఆటు ఇటు తచ్చాడుతుంటే రైల్వేపోలీసులు పట్టుకొని ఆరా తీశారు. ఫేస్‌బుక్ ప్రేమాయాణాన్ని రైల్వే పోలీసులకు చెప్పడంతో చిత్తూరు ప్రభుత్వ ఆసుపత్రి ఆవరణంలో వన్‌స్టాఫ్ సెంటర్‌కు సమాచారం అందించి,సెంటర్‌కు తీసుకెళ్లారు. అనంతరం యువతికి ఫేస్‌బుక్ ప్రేమల వల్ల కలిగే అనర్థాలను మహిళా పోలీసులు కౌన్సిలింగ్ ఇచ్చారు. కన్నీరు పెట్టుకున్న యువతితో బెంగుళూరులోని ప్రియుడితో మాట్లాడించారు. చివరకు తల్లిదండ్రులతో వెళ్ళేందుకు యువతి అంగీకరించడంతో వారిని చిత్తూరుకు రప్పించి అప్పగించారు.

వినియోగదారుల చట్టంపై అవగాహన అవసరం : ఎల్‌వి చలం

ప్రజాశక్తి-పలాస (శ్రీకాకుళం జిల్లా)

వినియోగదారులు చైతన్యం కావాలని, అందుకు వినియోగదారుల రక్షణ చట్టంపై అవగాహన పెంచుకోవాలని వినియోగదారుల సంఘాల సమాఖ్య రాష్ట్ర వైస్ చైర్మన్ ఎల్.వి.చలం అన్నారు. బుధవారం ప్రపంచ వినియోగదారుల దినోత్సవం సందర్భంగా మంగళవారం 'ప్రజాశక్తి'తో మాట్లాడారు. వినియోగదారుల రక్షణ చట్టం 2019 గతం కంటే సత్వర న్యాయం అందిస్తోందన్నారు. నిత్య జీవితంలో రోజూ వస్తువులు కొనుగోలు చేస్తుంటామని. కల్తీ, నకిలీ వస్తువులపై అప్రమత్తంగా ఉండాలని అన్నారు. నాణ్యత ప్రమాణాల్లో లోపాలు కనిపిస్తే సంబంధిత అధికారులకు ఫిర్యాదు చేయాలన్నారు. మోసపోయే సందర్భంలో ఉదాసీన వైఖరి వహించక సంబంధిత అధికారులకు ఫిర్యాదు చేయాలన్నారు. విద్యార్థి దశ నుంచే ఈ చట్టంపై అవగాహన పెంచుకోవాల న్నారు. వినియోగదారులు నష్టపోయే సందర్భంలో కమిషన్‌ను ఆశ్రయించాలన్నారు.



పోలవరం ప్రాజెక్టు డివిజన్-1 ఇఇగా వెంకటరమణ

ప్రజాశక్తి - పోలవరం

పోలవరం ప్రాజెక్టు డివిజన్-1 ఇఇగా పోలవరం ప్రాజెక్టు హెడ్‌వర్క్స్ జంగారెడ్డిగూడెం డివిజన్-8 ఇఇ పి.వెంకటరమణ మంగళవారం అదనపు బాధ్యతలు స్వీకరించారు. ఇప్పటి వరకూ డివిజన్-1 ఇఇగా పని చేసిన పి.ఆదిరెడ్డి గుండెపోటుతో సోమవారం హఠాన్మరణం చెందిన సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు అదనపు బాధ్యతలు స్వీకరించినట్లు ఇఇ వెంకటరమణ తెలిపారు.

వాహనాలను తగలబెట్టిన మావోయిస్టులు

ప్రజాశక్తి-చింతూరు (అల్లూరి సీతారామరాజు జిల్లా)

ఛత్తీస్‌గఢ్ రాష్ట్రంలోని బీజాపూర్ జిల్లాలో మంగళవారం మధ్యాహ్నం మావోయిస్టులు మూడు ఇసుక రవాణా వాహనాలను తగలబెట్టారు. జిల్లా అడిషనల్ ఎస్పీ చంద్రకాంత్ తెలిపిన వివరాల ప్రకారం... కొడపాల్ క్యాంపు సమీపంలోని రెండు కిలోమీటర్ల దూరంలో ఇసుక తీసుకు వెళుతున్న మూడు వాహనాలను మావోయిస్టులు అటకాయించి వాటిపై డీజిల్ పోసి తగలబెట్టారు. ఈ ఘటన మేడ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది.

టాటా క్యాపిటల్ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్

TATA
సంప్రదించు చిరునామా: 11వ అంతస్తు, టవర్ ఎ, పెనిన్సుల బిజినెస్ పార్కు, గణపత్రావ్ కదం మార్గ్, లోవర్ ప్యారెల్, ముంబయి 400013 CIN no. U67190MH2008PLC187552
సంప్రదించాల్సిన చిరునామా: 11వ అంతస్తు, టవర్ ఎ, పెనిన్సుల బిజినెస్ పార్కు, గణపత్రావ్ కదం మార్గ్, లోవర్ పారెల్, ముంబై-400013 సంప్రదించాల్సిన నం.: నెం.(022) 61827414, (002) 61827375.

స్వాధీనతా ప్రకటన (స్థిరాస్తి కొరకు)

(సెక్యూరిటీ ఇంటెరెస్ట్ ఎన్‌ఫోర్స్‌మెంట్ రూల్స్, 2002 యొక్క రూల్ 8(1) ప్రకారం)

ఏదైతే, క్రింది సంతకందారు ది **టాటా క్యాపిటల్ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్** యొక్క అధీకృత అధికారిగా, ది సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటెరెస్ట్ యాక్ట్, 2002 క్రింద మరియు ది సెక్యూరిటీ ఇంటెరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 యొక్క రూల్ 3తో చదువబడే సెక్షన్ 13(12) క్రింద సంక్రమించిన అధికారాలను వినియోగించుకొని,దిగువ చూపినట్లుగా తేదీన డిమాండ్ నోటీసు జారీచేసి, రుణగ్రహీతలను సదరు నోటీసు తేది నుండి 60 రోజుల్లోగా నోటీసులో పేర్కొనబడిన మొత్తాలను తిరిగి చెల్లించవలసిందిగా కోరబడినది.
రుణగ్రహీత, మొత్తాలను తిరిగి చెల్లించుటలో విఫలం చెందియున్నందున, ఇందుమూలంగా ప్రత్యేకించి రుణగ్రహీతను మరియు సర్వజనులకు ప్రకటన ఇవ్వడమేమనగా, క్రింది సంతకందారు సదరురూల్స్ యొక్క రూల్ 8తో చదువబడే సదరు చట్టం యొక్క సెక్షన్ 13(4) క్రింద అతనికి సంక్రమించిన అధికారాలను వినియోగించుకొని ఇందు దిగువ వివరించిన ఆస్తిని స్వాధీనంలోకి తీసుకున్నారు. ప్రత్యేకించి రుణగ్రహీత, మరియు సర్వజనులను ఇందుమూలంగా హెచ్చరించడమేమనగా, ఆస్తితో లావాదేవీలు జరుపరాదని మరియు ఆస్తితో ఏవేని లావాదేవీలు జరుపుట అనునది, **టాటా క్యాపిటల్ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్** వారికి దిగువ పేర్కొన్న మొత్తాలను మరియు డిమాండ్ నోటీసు తేది నుండి దానిపై వడ్డీ మరియు ఫైనల్ వడ్డీ, చార్జీలు, ఖర్చులు మొ॥వాటిని చెల్లించుటకులోబడి ఉంటుంది.
సెక్యూర్డ్ అసెట్స్‌ను విడిపించుకొనుటకు, అందుబాటులోగల సమయంకు సంబంధించి, చట్టంలోని సెక్షన్ 13 యొక్క సబ్-సెక్షన్(8) యొక్క నియమాలపై రుణగ్రహీత శ్రద్ధ వహించవలసిందిగా కోరబడుచున్నది.

రుణ ఖాతా సంఖ్య	బాధ్యులు/చట్టబద్ధ వారసులు/చట్టబద్ధ ప్రతినిధుల పేరు	మొత్తం & డిమాండ్ నోటీసు తేది	స్వాధీనతా తేది
10514991 & 10687761	1. శ్రీ పడాల గోపి, 2. శ్రీమతి పడాల అనురాధ, 3. వర్ధన్ కిరాణా	31.01.2022 నాటికి మొత్తం రూ॥2,06,518/- మరియు రూ.13,95,487/- మరియు 31.01.2022	09-03-2023 భౌతిక స్వాధీనత

సెక్యూర్డ్ / స్థిరాస్తుల యొక్క వివరణ: అంశం-1: కృష్ణాజిల్లా, నున్న సబ్ రిజిస్ట్రార్, విజయవాడ రూరల్ మండలం, నున్న గ్రామ పంచాయతీ మరియు గ్రామం ఆర్.ఎస్.నం.758/2, సైట్ కొలిచే 2200 చ.గజాలు. ఉన్న హద్దులు: తూర్పు: బి.భాస్కర్ రెడ్డి యొక్క ఆస్తి మరియు రోడ్డు, దక్షిణం: జెట్టి సాయి బాబా యొక్క ఆస్తి, పడమర: సిహెచ్. వెంకటేశ్వరరావు యొక్క ఆస్తి, ఉత్తరం: వై. వెంకటరెడ్డి మరియు ఇతరుల ఆస్తి. ఈ సరిహద్దుల మధ్య విస్తీర్ణం 2200 చ.గజాలు. లేదా 1839.48 చ.మీటర్లు. రెసిడెన్షియల్ సైట్, ఆ బ్లాక్ నం.1లో నిర్మించిన 1200 చ.గజాలు. లేదా 1003.32 చ.మీటర్లు. ఉమ్మడి సైట్ యొక్క బయట పేర్కొనబడని వాటా పరిధిలో 25 చ.గజాలు. లేదా 20.90 చ.మీటర్లు.
అంశం-2: పైన పేర్కొన్న అంశం నం.1 ఆస్తి "మహేశ్వరాయ్ టవర్స్" పేరు మరియు శైలితో నిర్మించిన అపార్ట్‌మెంట్లు బ్లాక్ నం.1, 3వ అంతస్తు ఫ్లాట్ నం.టిఎఫ్-జి, బేరింగ్ ఎఎస్‌ఎస్‌టి నం.3327, డో.నం.14-175/4జి ఉన్న **హద్దులు:** తూర్పు: ఓపెన్ టు స్కై, మెట్లకేస్ మరియు కామన్ కారిడార్, దక్షిణం: ఓపెన్ టు స్కై, పడమర: ఫ్లాట్ నం.టిఎఫ్-హెచ్, ఉత్తరం: కామన్ కారిడార్. ఈ పై సరిహద్దుల మధ్య 3వ అంతస్తులో ఫ్లాట్ నం.టిఎఫ్-జి కొలిచే 680 చ.అడుగులు. ఫ్లింత్ ఏరియా, 20 చ.అడుగుల కామన్ ఏరియా, 100 చ.అడుగుల కార్ పార్కింగ్, తో అన్నీ సౌకర్యాలు, ఫిక్చర్లు, ఫిట్టింగులు, తో కలిసి కామన్ ఏరియాలలో ఉమ్మడి హక్కులు మరియు సౌకర్యాలు, తో దానికి సంబంధించిన అన్నీ సౌలభ్య హక్కులు.

ప్రదేశం: విజయవాడ — సం/- అధీకృత అధికారి
తేది: 09.03.2023 — టాటా క్యాపిటల్ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్ తరపున

यूनियन बैंक ऑफ इंडिया / యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

(భారత ప్రభుత్వ రంగ సంస్థ)
అజిత్‌సింగ్ నగర్ బ్రాంచి : అజిత్‌సింగ్ నగర్, విజయవాడ - 520015

స్వాధీనత ప్రకటన (స్థిరాస్తుల కొరకు)
SCHEDULE 6 (RULE 8(1)) of Security Interest (Enforcement) Rules 2002)

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ & ఇంటరెస్ట్ చట్టం, 2002 (2002 యొక్క యాక్ట్ నెం.54) ప్రకారము యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, అజిత్‌సింగ్ నగర్ బ్రాంచి యొక్క అధీకృత అధికారి [illegible] రూ. 24,15,652.01 [illegible] 29-11-2022 [illegible]

[illegible]

తేది : 14-03-2023 — సం/- అధీకృత అధికారి,
స్థలం : విజయవాడ — యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

అమరావతి బ్రాంచ్ (00091): మెయిన్ రోడ్డు, అమరావతి, పల్నాడు జిల్లా - 522020

స్వాధీనత ప్రకటన (స్థిరాస్తుల కొరకు)
(RULE 8(1) of Security Interest (Enforcement) Rules 2002)

[illegible] రూ. 48,37,553.13/- [illegible] 14-12-2022 [illegible] 13-03-2023 [illegible]

స్థిరాస్తి వివరములు

[illegible]

తేది : 13-03-2023 — సం/- అధీకృత అధికారి,
స్థలం : అమరావతి — యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

అమరావతి బ్రాంచ్ (00091): మెయిన్ రోడ్డు, అమరావతి, పల్నాడు జిల్లా - 522020

స్వాధీనత ప్రకటన (స్థిరాస్తుల కొరకు)
(RULE 8(1) of Security Interest (Enforcement) Rules 2002)

[illegible] రూ. 32,35,395.89/- [illegible] 06-12-2022 [illegible] 13-03-2023 [illegible]

స్థిరాస్తి వివరములు

[illegible]

తేది : 13-03-2023 — సం/- అధీకృత అధికారి,
స్థలం : అమరావతి — యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

SBI స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

యస్‌యంఇసి, గుంటూరు, డోర్ నెం.6-17-24, రామ్స్ ప్రైమీ, ఆరండల్‌పేట, 18/1, గుంటూరు-522002, ఫోన్: 0863-2233094 Email: sbi.21596@sbi.co.in

స్వాధీనతా ప్రకటన
(Rule 8(1)) (చర మరియు స్థిరాస్తుల కొరకు)

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 ప్రకారము **స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా** యొక్క అధీకృత అధికారి అయిన ఈ దిగువ సంతకందారు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్సు 2002 నందలి సెక్షన్ 13(12)కు అనుబంధమైన రూలు 8 ప్రకారము సంక్రమించిన అధికారములతో **ఋణగ్రహీత: మెస్సర్స్ వాసవి టైల్స్, ప్రొప్రయిటర్: శ్రీ బండి సుబ్బారావు,** డోర్ నెం.494-1, హనుమాన్ వే బ్రిడ్జ్ ప్రక్కన, హోసన్న మందిర్ దగ్గర, ఇండియన్ ఆయిల్ పెట్రోల్ బంక్ దగ్గర, అమరావతి రోడ్డు, గోరంట్ల, గుంటూరు-522034. **హామీదారు: శ్రీ పచ్చిపాల సురేష్ బాబు,** తండ్రి: సాంబశివ రావు, హెచ్ నెం.7-128, ఇ.బి.సి.కాలనీ, కరణం గారి వీధి, తక్కెళ్లపాడు, పెదకాకాని మండలం, గుంటూరు జిల్లా-522509 వారు **తేది.30-12-2022** నాటికి చెల్లించవలసిన బకాయి మొత్తం **రూ.25,38,837/-** (అక్షరాల ఇరవై ఐదు లక్షల ముప్పై ఎనిమిది వేల ఎనిమిది వందల ముప్పై ఏడు రూపాయలు మాత్రమే) + తదుపరి వడ్డీ, వ్యయాలు, కాస్ట్స్ ఛార్జీలు, ఇతరఖర్చులు మొదలగునవి కలిపి నోటీసు తేది నుండి 60 రోజులలోగా చెల్లించవలసినదిగా **తేది.30-12-2022న డిమాండ్ నోటీసు** జారీ చేయబడినది.

ఋణగ్రహీతలు/హామీదారులు బకాయి సొమ్మును తిరిగి చెల్లించుటలో విఫలమైనందున ఈ దిగువ సంతకందారు సదరు చట్టములోని సెక్షన్ 13(4)కు అనుబంధమైన సదరు రూల్సు నందలి రూల్సు 8 & 9 ప్రకారము దిగువ పేర్కొన్న ఆస్తిని **తేది.09-03-2023 స్వాధీనత** తీసుకోవడమైనదని ప్రత్యేకంగా ఋణగ్రహీతలు/చట్టపరమైన వారుసులు/హామీదారులు మరియు సాధారణ ప్రజానీకమునకు ఇందుమూలముగా తెలియజేయడమైనది.

ఈ ఆస్తి విషయమై ఎవరు ఎటువంటి లావాదేవీలు జరుపరాదని, ఎటువంటి లావాదేవీలైనా **తేది.30-12-2022** నాటికి చెల్లించవలసిన బకాయి మొత్తం **రూ.25,38,837/-** (అక్షరాల ఇరవై ఐదు లక్షల ముప్పై ఎనిమిది వేల ఎనిమిది వందల ముప్పై ఏడు రూపాయలు మాత్రమే) (డిమాండ్ నోటీసు జారీ చేసిన తరువాత చెల్లించిన మొత్తములు తీసివేయబడును) + తదుపరి వడ్డీ, వ్యయాలు, కాస్ట్స్ ఛార్జీలు, ఇతరఖర్చులు **స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా** వారి ఛార్జీకి లోబడి వుండునని ప్రత్యేకించి ఋణగ్రహీత/హామీదారు మరియు సాధారణ ప్రజానీకానికి హెచ్చరించడమైనది. .

చట్టం యొక్క సెక్షన్ 13 యొక్క సబ్ సెక్షన్ (8) నిబంధనల ప్రకారం ఋణగ్రహీతలు/హామీదారులు తమ తనఖా ఆస్తులను విడిపించుకోవడానికి ఉన్న కాలవ్యవధిని వినియోగించడమునకై శ్రద్ధ వహించవలెను.

బ్యాంకు తనఖాలో ఉన్న చర మరియు స్థిరాస్తులు

షెడ్యూల్-సి: పార్ట్-1: హైపోతికేషన్ లో ఉన్న స్టాక్స్.

పార్ట్-2: బ్యాంకు తనఖాలో ఉన్న స్థిరాస్తి:

శ్రీ పచ్చిపాల సురేష్ బాబు, తండ్రి: సాంబశివ రావు గారికి చెందిన ఆస్తి:

షెడ్యూల్: గుంటూరు జిల్లా, గుంటూరు సబ్ డిస్ట్రిక్ట్, గుంటూరు, రామచంద్రాపురం అగ్రహారం, గుంటూరు పట్టణం, గుంటూరు మున్సిపల్ కార్పొరేషన్ ఏరియా, పట్టా నెం.1053, పైమిషీ నెం.67, బ్లాక్ నెం.27, గుంటూరు అర్బన్ ల్యాండ్ సీలింగ్ కార్యాలయం ద్వారా తదుపరి విభజన ప్రకారం, ఆర్.అగ్రహారం గ్రామం, డి.నెం.51/2ఎలోని ఎ.15.50 సెంట్లలలో ఎ.5.00 సెంట్లలలో దక్షిణంవైపు ఎ.1.50 సెంట్ల భూమిని ప్లాట్స్‌గా విభజించిన తరువాత ప్లాన్ ప్రకారం ప్లాట్ నెం.17 మరియు 18లలోని 335 చ॥గ॥లు లేదా 280.10 చ॥మీ॥ల సమీప డోర్ నెం.25-19-110తోగల ఖాళీ ఇంటిస్థలం. **హద్దులు: తూర్పు:** దండమూడి వెంకట సుబ్బయ్య గారి భూమి-45'00", **దక్షిణం:** ప్లాట్ నెం.24లోని స్థలం-67'-00", **పడమర:** కొత్తమాసు వెంకటేశ్వర్లు గారి ప్లాట్ నెం.16-45'-00". **ఉత్తరం:** 20 అ॥ల వెడల్పు రోడ్డు-67'-00".

(రిజిష్టర్డ్ సేల్ డీడ్ డాక్యుమెంట్ నెం.13199/2014, తేది.25-09-2014, యస్ఆర్ఓ గుంటూరు ప్రకారం)

తేది : 09-03-2023 — సం/- అధీకృత అధికారి
ప్రదేశం : గుంటూరు — స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

పూనావాలా హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్

POONAWALLA HOUSING FINANCE — Apna Ghar, Apni Pehchan
(గతంలో మాగ్మా హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్)
రిజిస్టర్డ్ ఆఫీస్: 602, 6వ అంతస్తు, జీరో వన్ ఐటి పార్క్, ఎస్.ఆర్. నెం. 79/1, ఘోర్పాడి, ముంద్వారోడ్డు, పూనే-411036.

SARFAESI చట్టం 2002 యొక్క సెక్షన్ 13(2) కింద డిమాండ్ నోటీసు

ఈ క్రింద ప్రస్తావించిన రుణగ్రహీత, సహ-రుణగ్రహీత, హామీదారులైన మీరు మీ యొక్క స్థిరాస్తి తాకట్టు పెట్టడం ద్వారా ఆస్తి సౌకర్యం(లు) పై పూనావాలా హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్ (గతంలో మాగ్మా హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్) "యమ్ హెచ్ ఎఫ్ ఎల్" నుంచి హోమ్‌లోన్/లోన్స్ వినియోగించుకున్నారు. వీటిని [illegible] విఫలమైనారు కావున మీ యొక్క లోన్/లు నిరర్ధక ఆస్తులుగా వర్గీకరించడమైనది. మొత్తం బకాయిలను తిరిగి రాబట్టుకునేందుకు సెక్యూరిటైజేషన్ [illegible] అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంట్రెస్ట్ యాక్ట్ 2002 యొక్క విభాగము 13(2) క్రింద దిగువ పేర్కొనబడిన రుణగ్రహీత/ హామీదారుల [illegible] చిరునామాకు డిమాండ్ నోటీసు జారీ చేయగా అవి అందజేయబడక తిరిగి వచ్చినందున ప్రత్యామ్నాయ మార్గంగా ఇందులో ఉన్న అంశాలను సెక్యూరి[illegible] నిభంధనలు, 2002 యొక్క నిబంధన 3(1) తో చదివే చట్టంలోని సెక్షన్ 13(2) ప్రకారం ప్రచురించవలసి వచ్చినది. రుణగ్రహత, సహ-[illegible] సెక్యూరిటీలు, బకాయి మొత్తం, సెక్షన్ 13(2) క్రింద పంపిన డిమాండు నోటీసు తేదీ, అందులో పేర్కొన్న మొత్తం యొక్క వివరాలు ఈ క్రింది వి[illegible]

క్ర. సం	రుణగ్రహీత, సహ-రుణగ్రహీత, హామీదారు పేర్లు మరియు లోన్ మొత్తం	సెక్యూర్డ్ అసెట్ యొక్క వివరాలు	డిమాండు నోటీసు తేది	బకాయి మొత్తం
1.	సయ్యద్ జఫ్ఫార్ షరీఫ్, సయ్యద్ అల్మా అంజుం, లోన్ మొత్తం: రూ. 18,37,999/-, లోన్ నెం. HM/0219/H/16/100217	గుంటూరు జిల్లా, నల్లపాడు ఉపజిల్లా, మండపాడు గ్రామ పంచాయతీ ఏరియా, మండపాడు గ్రామం యొక్క మొత్తం ఆ ముక్క మరియు పార్శిల్ డో.నం.188, ఆర్‌సిసి దాబా ఇంటి యొక్క డో.నం.3-8, మూల్యాకంనం నం.386 అందులో కవర్‌చేయబడిన పరిధిలో 185.59 చ.గజాలు. ఉన్న హద్దులు: తూర్పు: సయ్యద్ బాలషాహీద్ యొక్క ఇల్లు 28.9 అడుగులు., దక్షిణం: పులి పోలేరు మరియు ఇతరుల యొక్క సైట్ 59.3 అడుగులు., పడమర: పంచాయతీ రోడ్డు 28.9 అడుగులు., ఉత్తరం: బజార్ 56.9 అడుగులు.	11-Feb-23	[illegible]

ఈ నోటీసు తేదీ నుంచి పైన ప్రస్తావించినట్లుగా డిమాండు చేసిన మొత్తం బకాయిలను భవిష్యత్తు వడ్డీతో పాటుగా 60 రోజులలోగా చెల్లించవలసినది[illegible] రుణగ్రహీత/లు, హామీదారులైన మీకు సమాచారం ఇవ్వడమైనది. విఫలమైన పక్షంలో దిగువ సంతకందారు చట్టం ప్రకారము పైన ప్రస్తావించిన [illegible] చేసుకొనుటకు చర్యలు తీసుకుంటారని తెలియజేయడమైనది. సదరు చట్టంలోని సెక్షన్ 13(13) ప్రకారం పైన పేర్కొన్న సెక్యూరిటీలను మా అనుమ[illegible] లీజు ఇతర మార్గాల ద్వారా బదాలీ చేయకుండా మీరు నిరోధించబడినారని దయచేసి గమనించగలరు.

ప్రదేశం : గుంటూరు — పూనావాలా హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్ తరపున
తేది: 15.03.2023 — (గతంలో మాగ్మా హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్) అధీకృత అధికారి

చోళమండలం ఇన్వెస్ట్‌మెంట్ అండ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్

Chola — Enter a better life
కార్పొరేట్ ఆఫీస్: 1వ అంతస్తు, 'దారె హౌజ్' నం.2, ఎన్.ఎస్.సి.బోస్ రోడ్, చెన్నై-600001.

ఇ-వేలం అమ్మకపు ప్రకటన (ఇ-బిడ్డింగ్ ద్వారా మాత్రమే అమ్మకం)

ది సెక్యూరిటీ ఇంటెరెస్ట్ (ఎన్ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 యొక్క రూల్ 8(6)కు నియమాలతో చదువబడే ది సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటెరెస్ట్ యాక్ట్, 2002 క్రింద స్థిరాస్తుల అమ్మకం కొరకు ఇ-వేలం అమ్మకపు ప్రకటన.

ఇందుమూలంగా సర్వజనులకు మరియు **కాలం (ఎ)**లో సూచించబడిన ప్రత్యేకించి రుణగ్రహీతలు మరియు హామీదారులుకు ప్రకటన ఇవ్వడమేమనగా, **కాలం (సి)**లో దిగువ వివరించిన స్థిరాస్తులు వివరించబడినవి, తాకట్టుపెట్టిన/చార్జ్‌చేయబడిన ఆస్తులు సెక్యూర్డ్ క్రెడిటర్‌కు నిర్మాణాత్మక/భౌతిక స్వాధీనంచేయబడినవి ఏదైతే, **కాలం (డి)**లో వివరించినట్లుగా హౌసింగ్ **చోళమండలం ఇన్వెస్ట్‌మెంట్ & ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్** సెక్యూర్డ్ క్రెడిటర్ యొక్క అధీకృత అధికారిచేత దిగువ పేర్కొన్న వివరాల ప్రకారం "ఏది ఎక్కడ ఎలా ఉన్నది అది అక్కడ అలాగే ఉంటుంది" ప్రాతిపదికన విక్రయించబడుతుంది.
ఇందుమూలంగా రుణగ్రహీత/తాకట్టుదారులు/చట్టబద్ధ వారసులు, చట్టబద్ధ ప్రతినిధులు (తెలిసిన లేదా తెలియని), ఎగ్జిక్యూటర్‌లు, అడ్మినిస్ట్రేటర్‌లు, సక్సెసర్స్ మరియు సదరు రుణగ్రహీతలు/తాకట్టుదారులు (మరణించినవారు) యొక్క అసైన్, ది సెక్యూరిటీ ఇంటెరెస్ట్ (ఎన్ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 యొక్క రూల్ 8(6) క్రింద **కాలం (ఎ)**లో సూచించుట జరిగింది.
అమ్మకం యొక్క వివరణాత్మక నియమాలు& నిబంధనల కొరకు, దయచేసి **చోళమండలం ఇన్వెస్ట్‌మెంట్ & ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్** సెక్యూర్డ్ క్రెడిటర్స్ వెబ్‌సైట్ అనగా., https://www.cholamandalam.com & www.auctionfocus.inలో ఇవ్వబడిన లింకును పరిశీలించండి.

క్ర. సం.	[A] ఖాతా నం. & రుణగ్రహీత/, తాకట్టుదారుల/ హామీదారుల పేర్లు	[B] రికవరీచేయాల్సిన బకాయి మొత్తాలు (సెక్యూర్డ్ డెట్స్)	[C] స్థిరాస్తి / సెక్యూర్డ్ అసెట్ వివరణ (1చ.మీ. 19.76చ.అ.తకు సమానం)	[D] స్వాధీనత రకం	[E & F] రిజర్వు ధర (లో) / ధరావత్తు మొత్తం (లో)	[G] ఇ-వేలం తేదీ & సమయం
1.	లోన్ అగ్రిమెంట్ నం.: HL04RAS000007911 1. శ్రీనివాస రావు పూరంశెట్టి 2) అనురాధ పూరంశెట్టి, ఇరువురి నివాసం: డోర్ నం.1-613/2, కారంపూడి, ఆం.ప్ర.-522614.	13.03.2023 నాటికి బకాయి రూ. 45,92,770/- (రూపాయలు నలభై ఐదు లక్షల తొంబై రెండు వేల ఏడు వందల డెబ్బై మాత్రమే)	గుంటూరు జిల్లా, నర్సారావుపేట రిజిస్ట్రేషన్ జిల్లా, గురజాల సబ్-డిస్ట్రిక్ట్, కారంపూడి మండలం, కారంపూడి గ్రామపంచాయతీ, కారంపూడి గ్రామం, డోర్ నం.301/3ఎ, బ్లాక్ నం.3, లింకు పత్రం ప్రకారం డోర్ నం.3-76 సమీపాన ప్రస్తుతం డోర్ నం.3-31 సమీపాన, 100-83చ.గ.లతో 808-25చ.అ.తుల ఫ్లింత్ ఏరియాలో గ్రౌండ్ ఫ్లోర్ మరియు మొదటి అంతస్తుతో 10 సం॥ల పాత ఆర్.సి.సి. భవనముతో సైటు, అసెస్మెంట్ నం.3057, ఎలక్ట్రిక్ సర్వీస్ నం.3629తోపాటు దానిపై అన్ని ఫిక్చర్స్& ఫిటింగ్స్‌తో. **సరిహద్దులు: తూర్పు:** పంచాయత్ బజారు-23'-00", **దక్షిణం:** ముచెర్ల అంజనేయులు & కొండూరి సోమసుందరం ఇల్లు-43-05", **పడమర:** కొండూరి సోమసుందరం సైటు-21-00", మరియు **ఉత్తరం:** పూరంశెట్టి శ్రీనివాస రావు సైటు-39'-00".	భౌతిక స్వాధీనత	Rs. 2700000/- (రూపాయలు ఇరువై ఏడు లక్షలు మాత్రమే) / Rs. 270000/- (రూపాయలు రెండు లక్షల డెబ్బై వేలు మాత్రమే)	31-03-2023న మ.02:00గం.ల నుండి సా.04.00 గం.లు (టెండరు పత్రం యొక్క నియమాలలో ప్రతిసారి 5 నిమిషాల అపరిమిత పొడిగింపుతో)

1. పరిశీలన తేదీ& సమయం: 29.03.2023.
2. కనీస బిడ్ పెంపుదల మొత్తాలు: 10,000/-
3. ధరావత్తు మొత్తం దాఖలుచేయుటకు చివరి తేదీ: 29.03.2023న లేదా ముందుగా.

చెల్లింపు/ రియలైజేషన్ తేదీ వరకు వెచ్చించిన ఇన్సిడెంటల్ వ్యయాలు, ఖర్చులు, చార్జీలు మొ॥వాటితో రుణ అగ్రిమెంట్ యొక్క నియమాలలో వర్తించబడు తదుపరి వడ్డీతోసహా.
ఆస్తి పరిశీలించుటకు ఏవేని సహాయం కొరకు, లేదా బిడ్ పత్రం పొందుట కొరకు మరియు ఏవేని ఇతర వివరాల కొరకు, దయచేసి **చోళమండలం ఇన్వెస్ట్‌మెంట్ & ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్ యొక్క అధికారి బీరం గంగాధరం మొబైల్ నం.8885615656** తో సంప్రదించవలసిందిగా కోరబడుచున్నది మరియు **చోళమండలం ఇన్వెస్ట్‌మెంట్ & ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్ యొక్క అధీకృత అధికారి** కి తెలిసినంత వరకు పై స్థిరాస్తులు/ సెక్యూర్డ్ అసెట్స్‌కు సంబంధించి రుణభారాలు ఏవీ లేవు.

తేది: 14.03.2023, — అధీకృత అధికారి,
ప్రదేశం: నర్సారావుపేట. ఆం. ప్ర., — మెసర్స్ చోళమండలం ఇన్వెస్ట్‌మెంట్ అండ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్. తరపున

ఐడిఎఫ్‌సి ఫస్ట్ బ్యాంక్ లిమిటెడ్

IDFC FIRST Bank
(గతంలో క్యాపిటల్ ఫస్ట్ లిమిటెడ్ మరియు ఐడిఎఫ్‌సి బ్యాంక్ లిమిటెడ్‌తో కలవడమైనది మరియు ప్రస్తుతం ఐడిఎఫ్‌సి ఫస్ట్ బ్యాంక్ లిమిటెడ్‌గా పిలువడమైనది) CIN : L65110TN2014PLC097792
నమోదిత కార్యాలయం: కెఆర్ఎం టవర్స్, 8వ అంతస్తు, హర్రింగ్‌టన్ రోడ్, చెట్‌పట్, చెన్నై-600031.
టెలీ :+91 44 4564 4000 ఫ్యాక్స్: +91 44 4564 4022.

సెక్యూరిటైజేషన్ అండ్ రికన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్ 2002 సెక్షన్ 13(2) కింద నోటీసు

ఏదైతే ఐడిఎఫ్‌సి ఫస్ట్ బ్యాంక్ లిమిటెడ్ (గతంలో క్యాపిటల్ ఫస్ట్ లిమిటెడ్ మరియు ఐడిఎఫ్‌సి బ్యాంక్ లిమిటెడ్‌తో కలవడమైనది మరియు ప్రస్తుతం ఐడిఎఫ్‌సి ఫస్ట్ బ్యాంక్ లిమిటెడ్‌గా పిలువడమైనది) నుంచి దిగువ తెలిపిన రుణగ్రహీతలు మరియు సహ-రుణగ్రహీతలు దిగువ తెలియపరిచిన సెక్యూర్డ్ లోన్స్‌ను తీసుకొని ఉన్నారు. రుణగ్రహీతలు మరియు సహ రుణగ్రహీతలు వారు వారి యొక్క ఆస్తులను తనఖా పెట్టి లోన్‌ను తీసుకున్నారు. వారు వారి యొక్క లోన్ అగ్రిమెంట ప్రకారం ఉన్న నియమాలు మరియు నిభందనలు పాటించడంలో విఫలమైనారు మరియు వారి యొక్క లోన్‌ను ఆర్‌బిఐ గైడ్ లైన్స్ ప్రకారం ఎన్‌పిఏ లుగా వర్గీకరించబడినాయి. వారు సదరు (గతంలో క్యాపిటల్ ఫస్ట్ లిమిటెడ్ మరియు ఐడిఎఫ్‌సి బ్యాంక్ లిమిటెడ్‌తో కలవడమైనది మరియు ప్రస్తుతం ఐడిఎఫ్‌సి ఫస్ట్ బ్యాంక్ లిమిటెడ్‌గా పిలువడమైనది) బ్యాంకు వారికి బకాయి ఉన్న మొత్తంను నోటీసులో జారీ చేయబడిన విధంగా దిగువ టేబుల్‌లో వివరింపబడ్డాయి మరియు బకాయిల మీద తదుపరి వడ్డీ కూడా ఉంటుంది మరియు అదే కాంట్రాక్టువల్ రేటు ప్రకారం తెలిపిన తేదీలలో ఆమోదించబడతాయి.

క్ర. సం	లోను అకౌంట్ నెం	లోను రకం	రుణగ్రహీత మరియు సహ-రుణగ్రహీతల యొక్క పేరు	సెక్షన్ 13(2) యొక్క నోటీసు తేది	సెక్షన్ 13(2) యొక్క నోటీసు ప్రకారం బకాయి మొత్తం	ఆస్తి యొక్క చిరునామా
1	19939513 & 33649569	ఆస్తి పై రుణం	1. ఆవుల గీత, 2. ఆవుల సుబ్బారావు, 3. మౌని పాకింగ్స్	24.02.2023	INR 2,11,04,779.51/-	గుంటూరు జిల్లా, గుంటూరు ఉపజిల్లా, గుంటూరు మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని గుంటూరు సిటీ, బ్రాడీపేట, లక్ష్మీపురం వద్ద ఉన్న ఆస్తి మొత్తం ఆ ముక్క మరియు పార్శిల్ పాత మున్సిపల్ వార్డు నం.2, కొత్త వార్డు నం.3, బ్లాక్ నం.1, టి.ఎస్.నం.4/1, ఎసి.8-21 సెంట్లు., టౌన్ ప్లానింగ్ ప్లాన్ ప్రకారం వైడ్ బి.పి/డి.బి.పి.నం.46/46, ప్లాన్ నం.18: అంశం నం.1: సైట్ విస్తీర్ణం 177-7/9 చ.గజాలు. తో ఆర్‌సిసి భవనం కలిగి ఉన్న జి+2 తో బేరింగ్ డో.నం.5-89-21/1 బేరింగ్ ఎలక్ట్రికల్ ఎస్.సి.నం.59491 తో అన్నీ ఫిక్చర్లు మరియు ఫిట్టింగులు హద్దులు: తూర్పు: 9'9" అడుగుల వెడల్పు ఉమ్మడి పాసేజ్, పడమర: ఎ.గోవిందరావు యొక్క ఆస్తి, ఉత్తరం: ఆవుల సదాశివ కుమార్ మరియు ఆవుల అనుసూయమ్మ యొక్క ఆస్తి, దక్షిణం: మున్సిపల్ రోడ్డు. అంశం నం.2 : సైట్ విస్తీర్ణం 27 చ.గజాలు. హద్దులు: తూర్పు: ఆవుల రమేష్‌బాబు, ఎ.మంగపతి రావు మరియు ఎ.సదాశివకుమార్ యొక్క ఆస్తి 49'-10 1/2", పడమర: ఆవుల సుబ్బారావు యొక్క మిగిలిన స్థలం 49'-10 1/2", ఉత్తరం: ఆవుల రమేష్‌బాబు, ఎ.మంగపతిరావు మరియు ఎ.సదాశివకుమార్ యొక్క ఆస్తి 4'-10 1/2", దక్షిణం: మున్సిపల్ రోడ్డు 4'-10 1/2".

మీకు తెలియజేయవలసినది ఏమనగా గతంలో క్యాపిటల్ ఫస్ట్ లిమిటెడ్ మరియు ఐడిఎఫ్‌సి బ్యాంక్ లిమిటెడ్‌తో కలవడమైనది మరియు ప్రస్తుతం ఐడిఎఫ్‌సి ఫస్ట్ బ్యాంక్ లిమిటెడ్‌గా పిలువడమైనది) కు బకాయిలను చెల్లిచవలసిందిగా మరియు టేబుల్ లో చూపించిన దాని ప్రకారం కాంట్రాక్టువల్ రేటు ప్రకారం దాని యొక్క తేదీలతో పాటుగా ఇతర ఖర్చులు, చార్జీలు మరియు ఇతరమైనవి ఈ నోటీసు ప్రచురించిన 60 రోజులలోగా చెల్లించవలెను., ఒక వేళ మీరు గనుక చెల్లించడంలో విఫలమైనచో దిగువ సంతకాదారుడు SARFAESI చట్టం యొక్క సెక్షన్ 14 మరియు సెక్షన్ 13(4) ప్రకారం గతంలో క్యాపిటల్ ఫస్ట్ లిమిటెడ్ మరియు ఐడిఎఫ్‌సి బ్యాంక్ లిమిటెడ్‌తో కలవడమైనది మరియు ప్రస్తుతం ఐడిఎఫ్‌సి ఫస్ట్ బ్యాంక్ లిమిటెడ్‌గా పిలువడమైనది) బ్యాంకు వారు వారి యొక్క ప్రక్రియ మొదలుపెడతారు. కనుక మీరు సెక్షన్ 13(13) ప్రకారం మీరు మీ యొక్క సెక్యూర్డ్ ఆస్తులను అమ్మడం/లీసు కు ఇవ్వడం గానీ లేదా ఇతర పనులు చేయడానికి మీకు అనుమతి లేదు.

తేది: 15.03.2023 — సం/- అధీకృత అధికారి
ప్రదేశం: గుంటూరు — ఐడిఎఫ్‌సి ఫస్ట్ బ్యాంక్ లిమిటెడ్ (గతంలో క్యాపిటల్ ఫస్ట్ లిమిటెడ్ మరియు ఐడిఎఫ్‌సి బ్యాంక్ లిమిటెడ్‌తో కలవడమైనది మరియు ప్రస్తుతం ఐడిఎఫ్‌సి ఫస్ట్ బ్యాంక్ లిమిటెడ్‌గా పిలువడమైనది)

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము

స్పెషల్ కలక్టరు (భూసేకరణ) వారి కార్యాలయము, పోలవరం ఇరిగేషన్ ప్రాజెక్టు, రాజమహేంద్రవరం

Ref. B1/104/2023 — **ఫారం-సి** — ది.13-03-2023

ప్రకటన ద్వారా పబ్లిక్ నోటీసు
(10 ఎ మినహాయింపు ఇచ్చినప్పుడు చట్టంలోని 11వ విభాగం క్రింద)
(6/12 నియమం చూడండి)
ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం
అల్లూరి సీతారామరాజు జిల్లా

క్రింది చూపిన విధముగా ప్రజా ప్రయోజనం అనగా **పోలవరం ఇరిగేషన్ ప్రాజెక్టు క్రింద ముంపునకు గురగుచు భూమిని కోల్పోయి నిర్వాసితులు అవుతున్న వరరామచంద్రపురం మండలం, ఇస్సురు గ్రామంలోని గిరిజన రైతులకు భూమిని కేటాయించు నిమిత్తం** భూమి స్థలసేకరణ నిమిత్తం ఏటపాక మండలం, నల్లకుంట గ్రామము నందు ఎ.13.98 సెంట్లు భూమి అవసరమని స్పెషల్ కలెక్టర్ (భూసేకరణ), పోలవరం ఇరిగేషన్ ప్రాజెక్టు, రాజమహేంద్రవరం వారు భావిస్తున్నారు.

షెడ్యూలు

మండలం: ఏటపాక — గ్రామం: నల్లకుంట

క్రమ సంఖ్య	సర్వే నెం. సబ్ డివిజన్	పూర్తి విస్తీర్ణం ఎకరాలు నెం.	భూసేకరణకు సేకరించిన విస్తీర్ణం ఎకరాలు	భూ స్వభావం	యజమాని/ పట్టాదారుని పేరు లేదా అనుభవదారుని పేరు	దిక్కులు వివరములు: ఉత్తరం	తూర్పు	దక్షిణం	పడమర	భూమిపై వున్న భవనములు లేదా మొక్కలు లేదా ఇతరములు
(1)	(2)	(3)	(4)	(5)	(6)	(7)	(8)	(9)	(10)	(11)
1	34/1/A	1.23	1.23	జిరాయితీ పుంజ	మొగిలి సత్తిరాజు తండ్రి: బుచ్చి రామయ్య	సర్వే నెం. 29/1	సర్వే నెం. 34/1B	సర్వే నెం. 35/8	సర్వే నెం. 31/5	జామాయిల్
2	34/5/A	0.87	0.87	జిరాయితీ పుంజ	మొగిలి సత్తిరాజు తండ్రి: బుచ్చి రామయ్య	సర్వే నెం. 34/1B	సర్వే నెం. 30/2b	సర్వే నెం. 35/8	సర్వే నెం. 31/5	బీడు
3	34/1/B	1.22	1.22	జిరాయితీ పుంజ	మొగిలి నరసింహారావు తండ్రి: బుచ్చి రామయ్య	సర్వే నెం. 29/1	సర్వే నెం. 30/2c	సర్వే నెం. 35/8	సర్వే నెం. 34/1A	బీడు
4	58/1	1.57	1.57	జిరాయితీ పుంజ	గుండెపూడి జగన్మోహిని భర్త: బసవయ్య	సర్వే నెం. 57	సర్వే నెం. 590/	సర్వే నెం. 57	సర్వే నెం. 57	జామాయిల్
5	59/3	1.16	1.16	జిరాయితీ పుంజ	గుండెపూడి సత్యనారాయణ తండ్రి: బసవయ్య	సర్వే నెం. 59/3	సర్వే నెం. 23	సర్వే నెం. 61/1	సర్వే నెం. 56	వరి
6	81/1	0.50	0.50	జిరాయితీ పుంజ	మంతెన వెంకటాచారి తండ్రి: సూర్యనారాయణ	సర్వే నెం. 81/2	సర్వే నెం. 69/1	సర్వే నెం. 79/3A	సర్వే నెం. 66/1A	జామాయిల్
7	81/2	7.43	7.43	జిరాయితీ పుంజ	మంతెన వెంకటాచారి తండ్రి: సూర్యనారాయణ	సర్వే నెం. 77/1	సర్వే నెం. 69/1	సర్వే నెం. 81/1	సర్వే నెం. 66/1A	జామాయిల్
	మొత్తం:	13.98	13.98							

పని గంటల సమయంలో ఏదేని పని రోజున పని గంటలలో (సమయంలో) స్పెషల్ కలెక్టర్ (భూసేకరణ), పోలవరం ఇరిగేషన్ ప్రాజెక్టు, రాజమహేంద్రవరం వారి కార్యాలయంలో భూమి యొక్క ప్లానును పరిశీలించవచ్చు. స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ (భూసేకరణ), పోలవరం ఇరిగేషన్ ప్రాజెక్టు, ఏటపాక యూనిట్-1, చింతూరు వారు మరియు వారి సిబ్బంది భూమిలోకి ప్రవేశించి సర్వే చేయడానికి ఏదైనా భూమి మట్టాలను తీసుకోవడానికి, భూమి క్రింద పొరను త్రవ్వడానికి లేదా తొలచడానికి మరియు వారి పనిని సరిగ్గా అమలు చేయడానికి అవసరమైన అన్నీ ఇతర చర్యలను చేయడానికి స్పెషల్ కలెక్టర్ (భూసేకరణ), పోలవరం ఇరిగేషన్ ప్రాజెక్టు, రాజమహేంద్రవరం వారు అధికారాన్ని ఇవ్వడమైనది.

స్పెషల్ కలెక్టర్ (భూసేకరణ), పోలవరం ఇరిగేషన్ ప్రాజెక్టు, రాజమహేంద్రవరం వారి యొక్క ముందస్తు అనుమతి లేకుండా ఈ ప్రకటన ప్రచురించిన తేదీ నుండి ఏ వ్యక్తి లావాదేవీలు చేయకూడదు లేదా అటువంటి భూమి పై ఏ విధమైన ఋణ భారములను సృష్టించరాదు.

భూ సేకరణకు ఏవైనా అభ్యంతరాలు వుంటే, మరియు నష్ట పరిహారం సంప్రదింపుల ద్వారా పరిష్కారం కోసం ఆసక్తి ఉన్న/ ప్రభావిత వ్యక్తులందరి క్లెయిములను ఈ ప్రకటన ప్రచురించిన తేదీ నుండి 15 (పదిహేను) రోజులు లోపు భూమిపై ప్రయోజనం వున్న వ్యక్తి దాఖలు చేయవచ్చును.

సం/- **సి.వి.ప్రవీణ్ ఆదిత్య,** IAS, స్పెషల్ కలెక్టర్ (భూసేకరణ) (FAC), **పోలవరం ఇరిగేషన్ ప్రాజెక్టు, రాజమహేంద్రవరం**



ఆవిర్భావ సభకు ర్యాలీగా వెళ్తూ ప్రజలకు అభివాదం చేస్తున్న పవన్



ఆత్మహత్య చేసుకున్న రైతు కుంటుబాలకు చెక్ అందజేస్తున్న పవన్ కల్యాణ్, చిత్రంలో నాదెండ్ల తదితరులు

ప్రజల ఆశీస్సులే జనసేనకు అండ

(మొదటిపేజీ తరువాయి)

రాజకీయాలు రావాలని కోరుకుంటున్నామన్నారు.

మూడు రాజధానుల పేరుతో మోసం

మూడు రాజధానుల పేరుతో ప్రజలను మోసగిస్తున్నారని జనసేన అధినేత పవన్ మండిపడ్డారు. జనసేనకు ప్రభుత్వ బాధ్యతలు అప్పగిస్తే ప్రజలకు జవాబుదారీగా ఉంటామన్నారు. ప్రశ్నించడం ప్రజాస్వామ్యంలో చాలా అవసరమని తెలిపారు. అవినీతిపై రాజీలేని పోరాటం చేస్తామని, ఉపకార వేతనాలు, విదేశీ విద్య కోసం ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటామన్నారు. అరాచకాలు జరుగుతుంటే ప్రజల్లో ఆవేదన లేకపోతే ఎలా అని పవన్ ప్రశ్నించారు. క్రిమినల్ రాజకీయాలు పోయి జవాబుదారీ రాజకీయాలు రావాలని ఆకాంక్షించారు. జనసేన అధికారంలోకి వస్తే కులాలకు సమాన ప్రాతినిధ్యం ఇస్తామన్నారు. సంపూర్ణ మద్యపాన నిషేధం అసాధ్యమని గతంలోనే చెప్పానని, మద్యం అమ్మవద్దని ఆయా ప్రాంతాల్లో నిర్ణయిస్తేనే మద్యపాన నిషేధం సాధ్యమవుతుందని పేర్కొన్నారు. అంచెలంచెలుగా రాష్ట్రమంతా మద్యపాన నిషేధం అమలు చేయవచ్చన్నారు.

కౌలు రైతుల కుటుంబాలకు ఆర్థిక సాయం

చనిపోయిన 47 మంది కౌలు రైతుల కుటుంబాలకు రూ.లక్ష చొప్పున పవన్ ఆర్థిక సాయం అందించారు. రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల నుంచి భారీ జన సైనికులు తరలి వచ్చారు. మధ్యాహ్నం విజయవాడ నుంచి పవన్ వారాహి వాహనంలో ర్యాలీగా మచిలీపట్నం చేరుకున్నారు.

ప్రభుత్వం దుర్మార్గమైన కుట్ర చేసింది : నాదెండ్ల

జనసేన పిఎసి చైర్మన్ నాదెండ్ల మనోహర్ మాట్లాడుతూ జనసేన ఎదగకూడదని, నాయకత్వం లేకుండా చేయాలని చూశారని, పార్టీ నిర్మాణం కోసం పవన్ పర్యటనలు చేస్తుంటే అనేక ఇబ్బందులు పెట్టారని అన్నారు. ప్రజల కోసం పాతికేళ్ల తన జీవితాన్ని అంకితం చేస్తున్నట్టు గతంలో చెప్పారని, గతేడాది పార్టీ ఆవిర్భావ సభ కోసం ఇప్పటం రైతులు భూములిస్తే ప్రభుత్వం కక్షసాధించిందని విమర్శించారు.

రోడ్డు షోకు అపూర్వ స్పందన

జనసేన అధినేత పవన్ కల్యాణ్ విజయవాడ నుంచి మచిలీపట్నం వరకు వారాహి వాహనంపై నిర్వహించిన రోడ్డు షోకు అపూర్వ స్పందన లభించింది. పోలీస్ ఆంక్షలు లెక్కచేయకుండా ఉప్పొంగిన అభిమానంతో జనసైనికులు, వీర మహిళలు కదం తొక్కారు. విజయవాడలో ప్రారంభమైన రోడ్డు షో ఆటో నగర్, పెనమలూరు, కంకిపాడు, పామర్రు, నిడుమోలు మీదుగా మచిలీపట్నం వరకు కొనసాగింది. విజయవాడ నుంచి అడుగడుగునా అభిమానుల హర్షధ్వానాల మధ్య పవన్ కల్యాణ్ ముందుకు కదిలారు. అభిమానులు, పార్టీ కార్యకర్తలు ఆయనకు దారి పొడవునా పూలవర్షం కురిపించారు. ఆయా గ్రామాల వద్ద ప్రజలు ఎదురెళ్లి ఘనస్వాగతం పలికారు. తమ అభిమాన నాయకుడుతో కరచాలనం చేసేందుకు కాన్వాయ్ వద్దకు దూసుకొళ్లారు. పెనమలూరు, పామర్రు నియోజకవర్గాలకు చెందిన వేలాది మంది కార్యకర్తలు రోడ్ షో లో పాల్గొన్నారు.

మహిళలకు సమాన వేతనం బిల్లు

- స్త్రీల రక్షణ, ప్రోత్సాహంకు బ్రెజిల్‌లోని లూలా ప్రభుత్వ ప్యాకేజి

బ్రాసిలియా : బ్రెజిల్‌లో ఇప్పటి వరకూ బోల్సోనారో ప్రభుత్వ పాలనలో ఎదురుదెబ్బలు తిన్న మహిళల రక్షణకు, ప్రోత్సాహానికి చర్యలను కొత్త అధ్యక్షులు లూలా డిసిల్వా అమలుచేయనున్నారు. ఒకే విధమైన ఉద్యోగం చేస్తున్న మహిళలు, పురుషులకు సమాన వేతనం హామీ ఇచ్చే బిల్లుతో సహా 25కు పైగా చర్యల ప్యాకేజీని లూలా తాజాగా ప్రకటించారు. రాజధాని బ్రాసిలియాలో ఇటీవల జరిగిన ఒక వేడుకలో లూలా ఈ ప్రకటన చేశారు. గృహ హింస బాధితులకు షెల్టర్లను నిర్మించడానికి 372 మిలియన్ల రియాస్ (సుమారు 72 మిలియన్ల అమెరికా డాలర్లు), మహిళల నేతృత్వంలోని సైన్స్ ప్రాజెక్టులకు 100 మిలియన్ల రియాస్ (సుమారు 19.3 మిలియన్ల అమెరికా డాలర్లు)ను వ్యయం చేయనున్నట్లు కూడా లూలా తెలిపారు. గత ఏడాది అక్టోబర్‌లో జరిగిన అధ్యక్ష ఎన్నికల్లో తనకు ఓట్లు వేసిన మహిళలకు లూల ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలిపారు. కాగా, ఇప్పటికే పేద, బలహీన వర్గాల మహిళలందరికీ ఉచితంగా నాపికిన్ ప్యాడ్లను పంపిణీ చేయడానికి లూలా ప్రభుత్వం ఇప్పటికే ఉత్తర్వులు జారీ చేసింది. లూలా ప్రభుత్వంలో రికార్డు స్థాయిలో 11 మంది మహిళలు (మొత్తం మంత్రుల సంఖ్య 37) ఉన్నారు. గతంలో బోల్సోనారో మంత్రివర్గంలో కేవలం ఇద్దరే మహిళా మంత్రులు ఉన్న సంగతి తెలిసిందే.

ట్రాన్స్‌జెండర్లకు పబ్లిక్ టాయిలెట్ల నిర్మాణం కోసం

- ఢిల్లీ ప్రభుత్వానికి 8 వారాల గడువు

న్యూఢిల్లీ : ట్రాన్స్ జెండర్ల వ్యక్తుల కోసం ఎనిమిది వారాల్లోగా పబ్లిక్ టాయిలెట్లను నిర్మించాలని ఢిల్లీ ప్రభుత్వాన్ని ఆ రాష్ట్ర హైకోర్టు మంగళవారం ఆదేశించింది. ట్రాన్స్‌జెండర్ల కోసం పబ్లిక్ టాయిలెట్ల నిర్మాణ ప్రక్రియ కొనసాగుతోందని ప్రభుత్వం నివేదిక ఇచ్చినా.. ఇప్పటికి వరకూ కనీసం ఒక్క టాయిలెట్‌ను కూడా నిర్మించలేదని హైకోర్టు విమర్శించింది. ఎనిమిది వారాల్లోగా పబ్లిక్ టాయిలెట్లను నిర్మించాలని ప్రభుత్వాన్ని ప్రధాన న్యాయమూర్తి సతీష్ చంద్ర శర్మ నేతృత్వంలోని ధర్మాసనం ఆదేశించింది. ట్రాన్స్‌జెండర్ల వ్యక్తుల కోసం పబ్లిక్ టాయిలెట్ల నిర్మించేలా రాష్ట్ర ప్రభుత్వానికి మార్గదర్శకాలు ఇవ్వాలని జాస్మిన్ కౌర్ ఛబ్రా అనే వ్యక్తి దాఖలు చేసిన పిల్ విచారణలో ఢిల్లీ హైకోర్టు ఈ ఆదేశాలు ఇచ్చింది. తదుపరి విచారణను జులై 14కు వాయిదా వేసింది.

పిల్లల హక్కులకు భంగం కలిగిస్తే సహించం

- ఎపి బాలల హక్కుల పరిరక్షణ కమిషన్
- ప్రభుత్వ మానసిక వైద్యశాలలో అరకొర సదుపాయాలపై సీరియస్

ప్రజాశక్తి - ఎంవిపి.కాలనీ (అల్లూరి సీతారామరాజు జిల్లా)

పిల్లల హక్కులకు, వారి సంక్షేమానికి భంగం కలిగించే ఎంతటి వారినైనా ఉపేక్షించేది లేదని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ ఛైర్మన్ కేసలి అప్పారావు, సభ్యులు గొండు సీతారాం అన్నారు. మంగళవారం చినవాల్తేరులోని ప్రభుత్వ మానసిక వైద్యశాలను వారు ఆకస్మికంగా సందర్శించారు. ఆసుపత్రిలో 18 ఏళ్లలోపు బాలలు మానసికంగా ఎదుర్కొంటున్న వివిధ సమస్యలను పరిశీలించేందుకు చిన్న పిల్లల వార్డుల్లో కలియదిరిగారు. సౌకర్యాలపై ఆరా తీశారు. భోజన వసతులు, శుచీ, శుభ్రతలపై సూపరింటెండెంట్ హరికృష్ణను వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఒపి విభాగంలో నమోదైన చిన్న పిల్లలకు సంబంధించిన కేసుల రికార్డులు పరిశీలించారు. అనంతరం అప్పారావు, సీతారాం మాట్లాడుతూ 18 సంవత్సరాలలోపు బాలలకు ప్రత్యేకించి ఒక విభాగం కేటాయించి వారికి మెరుగైన వైద్యం అందించాలన్నారు. వివిధ మానసిక వ్యాధులతో చికిత్స పొందుతున్న వారితో కలిపి ఎట్టి పరిస్థితుల్లోనూ చికిత్స అందించవద్దని ఆదేశాలు జారీ చేశారు. అనుభవజ్ఞులైన వైద్యుల పరిశీలనలో త్వరితగతిన కోలుకునేలా నిర్విరామ వైద్యం అందేలా చర్యలు చేపట్టాలన్నారు.

రికార్డులేవీ ?

బాలలకు సంబంధించి పూర్తి స్థాయి రికార్డులు నిర్వహించకపోవడంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. అందరికీ అందుబాటులో ఫిర్యాదుల పెట్టె ఉండాల్సింది పోయి మారుమూల ప్రాంతంలో అమర్చడంపై ప్రశ్నించారు. వైద్యం పొందుతున్న చిన్నారులు భోజనం, టిఫిన్లలో నాణ్యతా ప్రమాణాలు లేవని, మెనూ ప్రకారం ఆహార పదార్థాలు అందడం లేదని, కాంట్రాక్టర్ అరకొరగా అందిస్తున్నారని తమ దృష్టికి తెచ్చినట్టు వారు తెలిపారు. తక్షణమే కాంట్రాక్టర్‌కు మెమో జారీచేయాలని ఆదేశించినట్టు చెప్పారు. అవసరమైతే కాంట్రాక్టర్‌ను బ్లాక్ లిస్ట్‌లో పెట్టేందుకు సంబంధిత ఉన్నతాధికారులకు ఆదేశాలిచ్చేందుకు సిద్ధంగా ఉన్నామని అన్నారు. వారి వెంట ఆసుపత్రి సూపరింటెండెంట్ హరికృష్ణ, సిఎస్ఆర్ఎంఒ హైమావతి, విజయనగరం జిల్లా బాలల సంరక్షణ విభాగం అధికారి అల్లు సత్యనారాయణ ఉన్నారు.

పార్వతీపురం మన్యంలో ఐదు స్కిల్ హబ్‌లు

ప్రజాశక్తి - కలెక్టరేట్ (పార్వతీపురం మన్యం జిల్లా)

రాష్ట్ర నైపుణ్య అభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో జిల్లాలో ఐదు స్కిల్ హబ్‌లను ఏర్పాటు చేయనున్నామని, ఏప్రిల్ 1నుంచి కోర్సులు ప్రారంభం కానున్నాయని జిల్లా నైపుణ్య అభివృద్ధి అధికారి యు.సాయికుమార్ తెలిపారు. ఇందులో ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల గుమ్మలక్ష్మీపురం, ప్రభుత్వ ఐటిఐ కళాశాల సాలూరు, ప్రభుత్వం డిగ్రీ కళాశాల సాలూరు, ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల-పార్వతీపురం, ప్రభుత్వ ఐటిఐ కళాశాల సీతంపేటలో ఏర్పాటు చేశామని తెలిపారు. గుమ్మలక్ష్మీపురం స్కిల్‌హబ్‌లో డేటా ఎంట్రీ ఆపరేటర్, కుట్టు మిషన్ ఆపరేటర్ కోర్సులకు ట్రైనింగ్ ఇచ్చామన్నారు. ట్రైనింగ్ అనంతరం వారికి ఉపాధి అవకాశం ఇస్తామన్నారు. వీరి విద్యార్హత 8వ తరగతి నుంచి డిగ్రీ వరకు చదువుకున్న యువతీ యువకులు అర్హులన్నారు. ఆసక్తి గలవారు 33497878878557 ఫోన్ నెంబర్లను సంప్రదించాలన్నారు. పార్వతీపురం స్కిల్ హబ్‌లో రిటైల్ సేల్స్ అసోసియేట్, మొబైల్ ఫోన్ అసెంబ్లింగ్ కోర్సులో శిక్షణ ఇవ్వనున్నట్లు తెలిపారు. శిక్షణ అనంతరం వారికి ఉపాధి అవకాశాలు కల్పిస్తామన్నారు.

జి-20 సదస్సుకు 40 దేశాల ప్రతినిధుల రాక

- విశాఖ జిల్లా కలెక్టర్ డాక్టర్ మల్లికార్జున

ప్రజాశక్తి - ఎంవిపి.కాలనీ (అల్లూరి సీతారామరాజు జిల్లా)

విశాఖలో ప్రతిష్టాత్మక జి-20 సదస్సును ఈ నెల 28 నుంచి 30వ తేదీ వరకూ నిర్వహించబోతున్నట్టు జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎ.మల్లికార్జున తెలిపారు. మంగళవారం సాయంత్రం ఎయు కన్వెషన్ హాల్‌లో పోలీసు కమిషనర్ సిహెచ్.శ్రీకాంత్, జివిఎంసి కమిషనర్ పి.రాజాబాబులతో కలిసి ఆయన మీడియా సమావేశం నిర్వహించారు. జి-20 సదస్సుకు సంబంధించిన వివరాలను కలెక్టర్ వెల్లడించారు. ఈ నెల 27వ తేదీ నుంచి వివిధ దేశాలకు చెందిన డెలిగేట్స్ విశాఖ చేరుకుంటారని తెలిపారు. సుమారు 40 దేశాలకు చెందిన ప్రతినిధులు జి-20 సదస్సులో పాల్గొంటారని అన్నారు. విశాఖ విమానాశ్రయంలో విదేశాల నుంచి వచ్చే ప్రతినిధులకు మన సాంప్రదాయాల ప్రకారం స్వాగత ఏర్పాట్లు ఉంటాయన్నారు. 28వ తేదీన ప్రతినిధుల ప్యానల్ చర్చలు ఉంటాయని, అదే రోజు రాత్రి అతిథులకు గాలా డిన్నర్ ఏర్పాటు చేశామని తెలిపారు. రాష్ట్ర ముఖ్యమంత్రి అందులో పాల్గొంటారని చెప్పారు. 29వ తేదీ ఉదయం యోగా, మెడిటేషన్ కార్యక్రమాలు ఉంటాయని, అనంతరం ప్యానల్ చర్చలు జరుగుతాయని అన్నారు. 30న ప్యానల్ చర్చలు అనంతరం విశాఖ మున్సిపల్ కమిషనర్ ఎంపిక చేసిన మూడు ప్రాంతాలను విదేశీ ప్రతినిధులకు చూపిస్తామని తెలిపారు. 31వ తేదీ ఉదయం సిటీ ప్లానర్స్, మున్సిపల్ కమిషనర్స్, ఇతర ఉన్నత అధికారులతో వర్క్‌షాప్ ఉంటుందన్నారు. అదే విధంగా ఈ నెల 18 నుంచి 26వ తేదీ వరకు 'జన్ భాగీదారీ' కింద వివిధ కార్యక్రమాలను జిల్లా యంత్రాంగం ఏర్పాటు చేసిందన్నారు. ఆ రోజు ఉదయం సిటీలో యోగా డ్రైవ్ ఉంటుందన్నారు. 19వ తేదీన ఆర్‌కె.బీచ్ నుంచి 3, 5, 10కె మారథాన్లు నిర్వహించనున్నట్టు తెలిపారు. ఇందుకోసం ఆన్‌లైన్ ద్వారా రిజిస్ట్రేషన్ చేసుకోవచ్చునన్నారు. 22న మాక్ జి-20 సదస్సు నిర్వహణ, 24న జివిఎంసి ఆధ్వర్యాన సాగర తీర స్వచ్ఛతా కార్యక్రమం, 25న ఫ్రీ ఆర్ట్ కాంటెస్ట్, 26న వైజాగ్ కార్నివాల్ కార్యక్రమాలు ఏర్పాటు చేస్తామన్నారు.



పోలీసు కమిషనర్ సిహెచ్.శ్రీకాంత్ మాట్లాడుతూ జి-20 సదస్సు ప్రశాంతమైన వాతావరణంలో జరిగేందుకు 2350 మంది పోలీసు సిబ్బందిని వినియోగిస్తున్నామన్నారు. డెలిగేట్స్ విమానాశ్రయం చేరిన దగ్గర నుంచి వారికి ఏర్పాటు చేసిన వసతి, వారు సందర్శించే ప్రాంతాలలో పటిష్ట బందోబస్తు ఉంటుందన్నారు. అదే సమయంలో సామాన్య ప్రజలకు ఎటువంటి ఇబ్బందులూ కలగకుండా ట్రాఫిక్ తదితర అంశాలపై దృష్టి సారిస్తామన్నారు. జివిఎంసి కమిషనర్ పి.రాజాబాబు మాట్లాడుతూ ఈ నెల 18 నుంచి 31వ తేదీ వరకు వివిధ కార్యక్రమాలు నగరంలో జరుగుతున్నందున ఈ నెల 22 నాటికి నగర సుందరీకరణ పనులు పూర్తి చేస్తామన్నారు. అందుకోసం సుమారు రూ.100 కోట్లు ఖర్చు చేయనున్నట్టు తెలిపారు. అనంతరం జి-20 సదస్సుకు సంబంధించిన టీ షర్టులను ఆవిష్కరించారు.

విపత్తులపై ప్రత్యేక దృష్టి

- ఐటిడిఎ ఎపిఒ శ్రీనివాసరావు

ప్రజాశక్తి - రంపచోడవరం (అల్లూరి సీతరామరాజు జిల్లా)


రంపచోడవరం నియోజకవర్గ పరిధిలోని 11 మండలాలలో విపత్తుల సంభవించినప్పుడు వెంటనే తగు చర్యలు తీసుకునే విధంగా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రత్యేక దృష్టి పెట్టినట్లు రంపచోడవరం ఐటిడిఎ అసిస్టెంట్ ప్రాజెక్టు అధికారి జనరల్ సిహెచ్ శ్రీనివాసరావు తెలిపారు. మంగళవారం స్థానిక యూత్ ట్రైనింగ్ సెంటర్ సమావేశ మందిరంలో 11 మండలాలకు సంబంధించిన వందమంది వాలంటీర్లతో విపత్తుల సమయంలో సహాయక చర్యలపై శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విపత్తులు సంభవించినప్పుడు వెంటనే తగు చర్యలు తీసుకోవడానికి ఒక్కొక్క పంచాయితీ నుండి ఒక్కొక్కరిని ఎంపిక చేసి మొత్తం 100 మంది వాలంటీర్లకు ఈ నెల 14 నుండి 25వ తేదీ వరకు 12 రోజుల పాటు 15 శాఖలకు సంబంధించిన అధికారులతో శిక్షణ ఇవ్వడం జరుగుతుందని తెలిపారు.

రంపచోడవరం మండల అధ్యక్షురాలు బంధం శ్రీదేవి మాట్లాడుతూ ఆపదలో ఉన్నవారిని కాపాడేందుకు ఇది ఒక గొప్ప అవకాశమని తెలిపారు. ఏజెన్సీలోని వయస్సుతో సంబంధం లేకుండా అనేకమంది వ్యాధుల పట్ల అవగాహన లేక చనిపోతున్నారని, వారికి అందించాల్సిన సేవలు గురించి తెలుసుకొని అవగాహన కల్పించాలని కోరారు.

జెడ్పిటిసి సభ్యురాలు పండ వెంకటలక్ష్మి, రంపచోడవరం సర్పంచ్ ఎం.బొజ్జయ్య మాట్లాడుతూ ఏజెన్సీలో వర్షాకాలంలో ఉరుములు మెరుపులు వచ్చినప్పుడు చెట్ల కింద ఉండరాదన్న విషయంపై ప్రజలకు అవగాహన కల్పించాలని సూచించారు. డివిజనల్ అభివృద్ధి అధికారి కె.కోటేశ్వరరావు మాట్లాడుతూ విపత్తుల సమయంలో ఎక్కడ ప్రాణ, ఆస్తి నష్టం జరగకుండా తగు చర్యలు తీసుకునే విధంగా ఈ శిక్షణ ఇవ్వడం జరుగుతుందని చెప్పారు. డివిజనల్ పంచాయతీ అధికారి శ్రీనివాసరావు, విపత్తుల కోర్సు శిక్షణ డైరెక్టర్ శ్రీనివాసరావు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్రంలో ఐదు వేల మందికి విపత్తుల ఎదుర్కొనే విధంగా ఆపద మిత్రులకు శిక్షణ ఇవ్వడం జరిగిందని చెప్పారు. ఈ ఆపదమిత్ర శిక్షణ పొందుతున్న వారికి ఎనిమిది లక్షలు వరకు ఇన్సూరెన్స్ చేయించడం జరుగుతుందని, ఐడెంటీ కార్డులు, విపత్తుల ఎదుర్కొనే విధంగా కిట్లు ఇస్తామని తెలిపారు. రంపచోడవరం ఎంపీడీవో ఎంవిఆర్ కుమార్ బాబు, ఇఒపిఆర్‌డి జాన్ విల్సన్, ఈపీఎం కిరణ్మై పాల్గొన్నారు

బెంగళూరు- మైసూర్ ఎక్స్‌ప్రెస్‌వేపై టోల్ వసూలు

- వెల్లువెత్తుతున్న నిరసనలు
- టోల్ చెల్లించమని ఎదురుతిరుగుతున్న ప్రయాణీకులు
- పోలీసుల్ని మోహరించి మరీ టోల్ వసూలు



బెంగళూరు : ప్రధానమంత్రి నరేంద్ర మోడీ చేతులుగా కొన్ని రోజుల క్రితమే ప్రారంభమైన బెంగళూరు-మైసూర్ ఎక్స్‌ప్రెస్‌వేపై మంగళవారం నుంచి టోల్ వసూలు చేయడం ప్రారంభించడంపై నిరసనలు వెల్లువెత్తుతున్నాయి. టోల్ చెల్లించమని కొంత మంది ప్రయాణీకులు ఎదురుతిరుగుతుండటంతో ఉద్రిక్త పరిస్థితులు ఏర్పడుతున్నాయి. దీంతో భారీ సంఖ్యలో పోలీసుల్ని మోహరించి మరీ టోల్ వసూలు చేస్తున్నారు.

త్వరలో అసెంబ్లీ ఎన్నికలు జరుగుతున్న కర్ణాటకలో ఈ నెల ప్రారంభంలో బెంగళూరు-మైసూర్ ఎక్స్‌ప్రెస్‌వేను ప్రధానమంత్రి మోడీ ప్రారంభించిన సంగతి తెలిసిందే. ఈ ఎక్స్‌ప్రెస్‌వేపై మంగళవారం నుంచి టోల్ వసూలు చేయాలని నేషనల్ హైవే ఆథారటీ ఆఫ్ ఇండియా (ఎన్‌హెచ్ఎఐ) నిర్ణయం తీసుకుంది. దీంతో ఎక్స్‌ప్రెస్‌వేపై ఏర్పాటు చేసిన టోల్ గేట్ల వద్ద నుంచి టోల్ వసూలు చేస్తున్నారు. దీనికి వ్యతిరేకంగా ప్రజలు టోల్ గేట్ల వద్ద నిరసనలకు దిగుతున్నారు. మరికొన్ని టోల్ గేట్ల వద్ద టోల్ చెల్లించమని ప్రయాణీకులు ఎదురుతిరుగుతున్నారు. ఈ నేపథ్యంలో భారీ సంఖ్యలో పోలీసుల్ని మోహరించి మరీ టోల్ వసూలు చేస్తున్నారు. మరోవైపు టోల్ వసూలు ప్రారంభించిన తొలి రోజు కావడంతో సాంకేతిక ఇబ్బందులు కూడా ఎదురవుతున్నాయి. ఫాస్ట్‌ట్యాగ్‌లను రీడ్ చేయడంలో సెన్సార్లు పనిచేయకపోవడం వంటి ఇబ్బందులు ఎదురవుతున్నాయి. దీంతో ట్రాఫిక్ జామ్‌లు ఏర్పడి వాహనాలు ఎక్కడిక్కడ నిలిచిపోతున్నాయి. ప్రయాణీకులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.

టోల్ వసూలు చేయడంపై ప్రతిపక్ష పార్టీలు కూడా విమర్శలకు దిగుతున్నాయి. ఈ ప్రాజెక్టు ఇంకా పూర్తి కాలేదని, ముందుగానే టోల్ చెల్లింపులు ప్రారంభించడం ఏమిటని జెడి(ఎస్) నాయకులు ప్రశ్నిస్తున్నారు. అలాగే, మరో వైపు టోల్‌పై బిఎంటిసి, కెఎస్ఆర్‌టిసి సిబ్బంది కూడా అసంతృప్తితో ఉన్నారు. ఫాస్టాగ్ పాస్‌లు పొందే వరకూ సర్వీస్ రోడ్డుపై వెళ్ళాలని డిపోల నుంచి ఆదేశాలు రావడంతో కొందరు బిఎంటిసి, కెఎస్ఆర్‌టిసి డ్రైవర్లు, కండక్టర్లు కూడా టోల్‌పై అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు.

15 నుంచి ఒంటిపూట బడులు నిర్వహించాలి

- యుటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి మహేశ్వరరావు

ప్రజాశక్తి -దుంబ్రిగూడ (అల్లూరి సీతారామరాజు జిల్లా)

రాష్ట్రంలో ఎండల తీవ్రత పెరుగుతున్న నేపథ్యంలో ఈ నెల 15 నుంచి ఒంటిపూట బడులు నిర్వహించాలని యుటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి వి మహేశ్వరరావు డిమాండ్ చేశారు. ఏటా మార్చి 15 నుంచి ఒంటిపూట బడులు నిర్వహించడం సంప్రదాయబద్ధంగా గత అర్ధ శతాబ్ద కాలంగా కొనసాగుతోందన్నారు. విద్యార్థుల ఆరోగ్యం, శ్రేయస్సును పరిగణనలోకి తీసుకొని, విద్యాలయాల్లో ఒంటిపూడ బడుల నిర్వహణపై ప్రభుత్వం తక్షణమే నిర్ణయం తీసుకుని ప్రకటించి అమలు చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో సంఘం జిల్లా కౌన్సిలర్లు ఎస్.కన్నయ్య, కె.రఘునాథ్, స్థానిక మండల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు ఎల్ నారాయణ, ఎస్ బాలకృష్ణ, జి దుక్కు, ఆనంద్, మోహన్, మేఘనాథ్ పాల్గొన్నారు.

తాగునీటి ఇబ్బందులు లేకుండా చర్యలు

నెల్లిమర్ల నీటి పథకాలను పరిశీలించిన డిప్యూటీ స్పీకర్

ప్రజాశక్తి-విజయనగరం టౌన్

వేసవి దృష్ట్యా ప్రజలకు తాగునీటి ఇబ్బందులు లేకుండా చర్యలు చేపడుతున్నామని డిప్యూటీ స్పీకర్ కోలగట్ల వీరభద్రస్వామి అన్నారు. మంగళవారం నెల్లిమర్ల వాటర్ వర్క్స్ ప్రాంతాలను నగర పాలక వర్గ సభ్యులు, ఇంజినీరింగ్ అధికారులతో కలసి కోలగట్ల పరిశీలించారు. బావులలో నీటిమట్టాలు, పంపింగ్ విధానం, జనరేటర్ పనితీరు తదితర అంశాలపై ఇంజినీరింగ్ అధికారులతో మాట్లాడి తగు ఆదేశాలు జారీ చేశారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ తాము అధికారం చేపట్టిన దగ్గరనుంచి మంచినీటి సమస్య లేకుండా చేయాలనే ఉద్దేశంతో పని చేస్తున్నామని అన్నారు. రోజు విడిచిరోజు నీరు అందిస్తున్నామన్నారు. నీటి సరఫరాలో అసౌకర్యం లేకుండా చూస్తున్నామన్నారు. ముందుజాగ్రత్త చర్యలు తీసుకోవడం వల్లే తాగు నీటి విషయంలో ప్రజలకు ఎటువంటి ఇబ్బందులూ రాలేదన్నారు. ప్రజలకు మౌలిక సదుపాయాల కొరత లేకుండా చేస్తున్నామన్నారు. ప్రతి ఒక్కరికి తాగునీటి సౌకర్యం కల్పించాలనే ఉద్దేశంతో 200 రూపాయల కనెక్షన్లను అందించేందుకు చర్యలు చేపట్టామన్నారు. అర్హత ఉండి 200 రూపాయలకే కుళాయి కనెక్షన్లు పొందలేనివారు తక్షణం ఆయా డివిజన్ల కార్పొరేటర్లను సంప్రదించాలని చెప్పారు. అపార్ట్మెంట్లు, గ్రూప్ హౌస్ లలో కుళాయి కనెక్షన్లను కూడా ఏర్పాటు చేస్తున్నామన్నారు. వేసవికాలంలో తాగునీరు సమృద్ధిగా ఉండాలన్న ఉద్దేశంతో చంపావతి వాటర్ వర్క్స్ పరిస్థితులను అడిగి తెలుసుకున్నామన్నారు. అవసరమైతే తోటపల్లి నుండి నీటిని రప్పించేందుకు అధికారులతో సంప్రదింపులు జరిపామన్నారు. పర్యటనలో నగర మేయర్ వెంపడాపు విజయలక్ష్మి, నగర డిప్యూటీ మేయర్ లు కోలగట్ల శ్రావణి, ఇసరపు రేవతి దేవి, పార్టీ నగరపాలక అధ్యక్షులు ఆశపు వేణు, పార్టీ

జెఎన్‌టియులో ముగిసిన నేషనల్ లెవెల్ టెక్నికల్ సింపోజియం

ప్రజాశక్తి-విజయనగరం టౌన్

జెఎన్‌టియు జివిలో ఎలక్ట్రికల్ అండ్ ఎలక్ట్రానిక్స్ ఇంజినీరింగ్ విభాగం ఆధ్వర్యంలో రెండు రోజుల పాటు జరిగిన నేషనల్ లెవెల్ టెక్నికల్ సింపోజియం మంగళవారంతో ముగిసింది. కార్యక్రమానికి గౌరవ అతిథిగా హాజరైన యూనివర్సిటీ కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ కె.శ్రీకుమార్ విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ కష్టపడితే ఎటువంటి పనిలోనైనా విజయాన్ని సాధించవచ్చునని అన్నారు. ఎన్నో అవకాశాలు అందుబాటులో ఉన్నాయని, వాటిని సరిగ్గా ఉపయోగించుకొంటే భవిష్యత్తులో మంచి స్థాయిని చేరుకోగలుగుతామని అన్నారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ట్రాన్స్‌కో ఎస్ఇ బి.కోటేశ్వరరావు మాట్లాడుతూ జీవితంలో ప్రతి దాన్ని బ్యాలెన్స్ చేసుకోగలిగితే ఎటువంటి పనిలోనైనా విజయాన్ని సాధించవచ్చునని అన్నారు. కన్వీనర్ డాక్టర్ విఎస్ వకుళ, అసిస్టెంట్ ప్రొఫెసర్ ఇఇఇ విభాగం వ్యవహరించారు. సదస్సులో ఇఇఇ విభాగాధిపతి ఎ.పద్మజ పాల్గొని ప్రసంగించారు. కార్యక్రమంలో అసిస్టెంట్ ప్రొఫెసర్లు (కాంటాక్ట్), విద్యార్థులు పాల్గొన్నారు.

పాత డిజైన్ ప్రకారమే మంచిప్ప రిజర్వాయర్ నిర్మిస్తాం : రేవంత్‌రెడ్డి

ప్రజాశక్తి - హైదరాబాద్ బ్యూరో

సిఎం కెసిఆర్ కేవలం ధనార్జన కోసం మంచిప్ప రిజర్వాయర్‌ను రీ డిజైన్ చేయిస్తున్నారని, ఆయకట్టు విస్తీర్ణం పెరగకున్నా ముంపు పెంచాడని, దాంతో ఊర్లకు ఊర్లే ముంపునకు గురవుతున్నాయని పిసిసి అధ్యక్షులు రేవంత్‌రెడ్డి ఆరోపించారు. ఇంత జరుగుతున్నా స్థానిక రూరల్ ఎమ్మెల్యే బాజిరెడ్డి గోవర్ధన్ ముంపు బాధితుల గోడు పట్టించుకోవడం లేదని, బాధితులను పరామర్శించలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. రానున్న ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తుందని, రాగానే రీ డిజైన్ పనులు నిలిపివేసి పాత డిజైన్ ప్రకారమే పనులు చేపడతామని తెలిపారు. రేవంత్ రెడ్డి ప్రారంభించిన హాత్ సే హాత్ జోడో పాదయాత్ర మంగళవారం నిజామాబాద్ జిల్లా మంచిప్ప మీదుగా డిచ్‌పల్లి వరకు సాగింది. ముందుగా మంచిప్ప మండలంలోని నర్సింగ్‌పల్లిలో ఇందరూర్ తిరుమలలో జరుగుతున్న బ్రహ్మోత్సవాల్లో పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా ఆధ్యాత్మిక ప్రకృతి సేద్యం చేస్తున్న మాపల్లె వాసులను అభినందించారు. అనంతరం కాళేశ్వరం ప్యాకేజీ 21 పనుల్లో భాగంగా మంచిప్ప రిజర్వాయర్‌ను పరిశీలించారు. ముంపు బాధిత కమిటీ నాయకులతో, బాధితులతో మాట్లాడారు. పాదయాత్రలో ఎమ్మెల్యే సీతక్క, మాజీ మంత్రి సుదర్శన్ రెడ్డి, నాయకులు ఇరవత్రి అనిల్, నగేష్ రెడ్డి, గంగారెడ్డి, మాజీ ఎంపీపీ యాదగిరి కే సూర్య రెడ్డి, శేఖర్ గౌడ్, మోపాల్ మండల అధ్యక్షుడు బూస్నీ రవి పాల్గొన్నారు.

కాలుష్య భారతం

- టాప్ 50 కాలుష్య నగరాల్లో 39 మనవే
- అత్యంత కాలుష్య రాజధానిగా రెండో స్థానంలో ఢిల్లీ
- ప్రపంచ దేశాల్లో భారత్ ఎనిమిదో స్థానం
- 'వరల్డ్ ఎయిర్ క్వాలిటీ' నివేదిక

న్యూఢిల్లీ : ప్రపంచంలోని ఇతర దేశాలతో పోల్చుకుంటే భారత్‌లో కాలుష్య పరిస్థితులు ఆందోళన కలిగిస్తున్నాయి. దేశ రాజధాని మొదలుకొని ఇతర మెట్రో నగరాలు, ద్వితీయ శ్రేణి నగరాలు, పట్టణాలు ఈ సమస్యను ఎదుర్కొంటున్నాయి. గతేడాది ప్రపంచవ్యాప్తంగా ఉన్న అత్యంత 50 కాలుష్య నగరాల్లో 39 నగరాలు భారత్ నుంచే ఉన్నాయి. అలాగే భారత్ ప్రపంచంలోనే అత్యధిక కాలుష్య దేశాల్లో ఎనిమిదో స్థానంలో ఉన్నది. 2021లో ఈ సూచిలో భారత్ ఐదో స్థానంలో నిలిచిన సంగతి తెలిసిందే. స్విస్‌కి చెందిన సంస్థ ఐక్యూఎయిర్ 'వరల్డ్ ఎయిర్ క్వాలిటీ' నివేదిక పేరుతో ఈ జాబితాను విడుదల చేసింది.

ప్రపంచవ్యాప్తంగా 131 దేశాల నుంచి 30 వేలకు పైగా ప్రభుత్వ, ప్రభుత్వేతర సంస్థల మానిటర్‌ల నుంచి ఈ సమాచారాన్ని సేకరించింది. ఆరోగ్య నిపుణులు, శాస్త్రవేత్తలు సూచించిన పీఎం 2.5 స్థాయిపై ఆధారపడి ఈ నివేదికను రూపొందించింది. 7,300 కంటే ఎక్కువ నగరాలను కలిగి ఉన్న ఈ జాబితాలో భారత్‌లోని పలు నగరాలు కాలుష్యంలో ముందు వరుసలో ఉండటం ఆందోళన కలిగిస్తున్నది.

చాద్ రాజధాని ఫస్ట్.. ఢిల్లీకి రెండో స్థానం

ఢిల్లీ ఇప్పటివరకు ప్రపంచంలోనే అత్యంత కాలుష్య రాజధానిగా ఉన్నది. అయితే ఈ ఏడాది నివేదికలో గ్రేటర్ ఢిల్లీ, న్యూఢిల్లీల మధ్య తేడాను చూపించింది. అయితే రెండూ కూడా టాప్ 10లోనే ఉండటం గమనార్హం. న్యూఢిల్లీ 2వ స్థానంలో నిలవగా, ప్రపంచంలోనే అత్యంత కాలుష్య రాజధానిగా చాద్ రాజధాని ఎన్‌డ్జమెనా నిలిచింది. ఎన్‌డ్జమెనా జనాభా పది లక్షల కంటే తక్కువగా ఉండగా.. న్యూఢిల్లీ జనాభా 40 లక్షల మంది కంటే ఎక్కువగానే ఉండటం గమనించాల్సిన అంశం. 31 నగరాలు కాలుష్య స్థాయిలలో రెండెంకల శాతం క్షీణతను నమోదు చేశాయి. వీటిలో పది యూపీలో ఉండగా, ఏడు హర్యానాలో ఉన్నాయి.

జాబితాలో మెట్రో నగరాలు.. హైదరాబాద్ ర్యాంకు199

దేశంలోని ఆరు మెట్రో నగరాలో ఢిల్లీ ప్రపంచవ్యాప్తంగా నాలుగో స్థానంలో ఉండగా.. పశ్చిమబెంగాల్ రాజధాని కోల్‌కతా 99వ ర్యాంకులో ఉన్నది. ఈ మెట్రో నగరాల్లో ప్రపంచ ఆరోగ్య సంస్థ (డబ్ల్యూహెచ్ఓ) భద్రతా ప్రమాణాలతో పోల్చి చూస్తే తమిళనాడు రాజధాని చెన్నై తక్కువ కాలుష్యాన్ని కలిగి ఉన్నది. ముంబయి (137), హైదరాబాద్ (199), బెంగళూరు (440), చెన్నై (682) ల స్థానాలు వంద మీదనే నమోదు కావడం గమనార్హం.

ప్రపంచవ్యాప్తంగా ఇలా..

పాకిస్థాన్‌లోని పంజాబ్ రాష్ట్ర రాజధాని లాహోర్ ప్రపంచవ్యాప్తంగా అత్యంత కాలుష్య నగరాల్లో ఒకటో స్థానంలో నిలిచింది. భారత్‌లో రాజస్థాన్‌లో గల భివండి మూడో స్థానంలో ఉన్నది. ఢిల్లీ నాలుగో స్థానం, పెషావర్ (పాకిస్థాన్) ఐదో స్థానంలో ఉన్నాయి. ఇలా టాప్ 20 అత్యంత కాలుష్య నగరాల్లో భారత్ నుంచే 14 నగరాలు ఉండటం గమనార్హం.

20న విచారణకు గవర్నర్ తమిళిసైపై పిటిషన్

ప్రజాశక్తి-న్యూఢిల్లీ బ్యూరో

బిల్లులు ఆమోదించాలని తెలంగాణ గవర్నరు తమిళిసై సౌందరరాజన్‌ను ఆదేశించాలంటూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం దాఖలు చేసిన పిటిషన్ సుప్రీం కోర్టులో ఈ నెల 20న విచారణకు రానుంది. శాసనసభ ఆమోదించిన పది కీలక బిల్లులను గవర్నరు ఆమోదించేలా ఆదేశించాలని తెలంగాణ ప్రభుత్వం దాఖలు చేసిన పిటిషన్‌ను విచారణకు తీసుకోవాలని ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ డివై చంద్రచూడ్ ధర్మాసనం ఎదుట రాష్ట్ర ప్రభుత్వం తరపున సీనియర్ న్యాయవాది దుష్యంత్ దవే మంగళవారం ప్రస్తావించారు.

విద్యుత్ ఉద్యోగుల సమ్మెకు ఇఇఎఫ్ఐ సంఘీభావం

న్యూఢిల్లీ : విద్యుత్ రంగ ప్రైవేటీకరణ ప్రయత్నాలను నిరసిస్తూ ఉత్తరప్రదేశ్, కర్ణాటకల్లో విద్యుత్ కార్మికులు పోరాట బాటలో వున్నారు. ఈ నెల 16, 18 తేదీల్లో యుపిలో మూడు రోజుల పాటు, 16న కర్ణాటకలో ఒక రోజు సమ్మె చేస్తున్నారు. ఇరు రాష్ట్రాలకు చెందిన సమ్మె చేస్తున్న విద్యుత్ సిబ్బందికి భారత విద్యుత్ ఉద్యోగుల సమాఖ్య (ఇఇఎఫ్ఐ) మద్దతును, సంఘీభావాన్ని ప్రకటించింది. సమ్మె చేస్తున్న కార్మికుల ఇబ్బందులను, సమస్యలను పరిష్కరించేందుకు యుపి, కర్ణాటక ప్రభుత్వాలు చర్యలు తీసుకోవాలని ఇఇఎఫ్ఐ కోరింది.

ప్రభుత్వ ఆధ్వర్యంలో వున్న యుపి పవర్ కార్పొరేషన్‌లో ట్రాన్స్‌మిషన్, ఉత్పత్తి రంగాలను ఔట్‌సోర్సింగ్‌కు ఇవ్వడానికి యుపి ప్రభుత్వం చేస్తున్న ప్రయత్నాలను విద్యుత్ ఉద్యోగులు తీవ్రంగా నిరసిస్తున్నారు. ఉద్యోగుల సంఘం, ప్రభుత్వానికి మధ్య గతేడాది చివరిలో కుదిరిన ఒప్పందాన్ని ప్రభుత్వం పూర్తిగా విస్మరించి ముందుకు సాగడం తీవ్ర ఉల్లంఘన చర్య అని ఇఇఎఫ్ఐ విమర్శించింది. మరోవైపు, కర్ణాటక పవర్ ట్రాన్స్‌మిషన్ కార్పొరేషన్ లిమిటెడ్ (కెపిటిసిఎల్) కార్మికుల వేతన పరిష్కారం గతేడాది ఏప్రిల్ నుండి పెండింగ్‌లో వుంది. 40 శాతం వేతన పెంపును వారు కోరుతున్నారు. కాగా 22 శాతమే పెంచుతామని కెపిటిసిఎల్ చెబుతోంది. ఈనేపథ్యంలో రాష్ట్ర ప్రభుత్వ కార్మిక వ్యతిరేక వైఖరిని నిరసిస్తూ వారు 16న సమ్మెకు పిలుపిచ్చారు. విద్యుత్ రంగ ఉద్యోగులు, కార్మికులపై ఎలాంటి అణచివేత చర్యలనైనా ప్రతిఘటిస్తామని ఇఇఎఫ్ఐ పేర్కొంది.

భోపాల్ కేసులో కేంద్ర క్యురేటివ్ పిటిషన్ కొట్టివేత

న్యూఢిల్లీ : భోపాల్ గ్యాస్ విషాద బాధితులకు యూనియన్ కార్బైడ్ కార్పొరేషన్ (యుసిసి) మరింత అదనంగా నష్టపరిహారం చెల్లించేలా చూసేందుకు ప్రభుత్వం వేసిన క్యురేటివ్ పిటిషన్‌ను సుప్రీం కోర్టు మంగళవారం తోసిపుచ్చింది. ప్రపంచంలోనే అతిపెద్ద పారిశ్రామిక విపత్తుగా పేర్కొనే ఈ ప్రమాదంలో 39ఏళ్ల తర్వాత తీసుకున్న ఆలస్యమైన ప్రయత్నంగా వ్యాఖ్యానించింది. నష్టపరిహారాన్ని పెంచేందుకు చేసే ఏ ప్రయత్నమైనా తక్షణమే జరగాలి, అంతేకానీ దాదాపు నాలుగు దశాబ్దాల తర్వాత కాదని జస్టిస్ సంజయ్ కిషన్ కౌల్ నేతృత్వంలోని రాజ్యాంగ బెంచ్ పేర్కొంది. సంక్షేమ రాజ్యంగా భారత ప్రభుత్వం దారుణమైన నిర్లక్ష్యాన్ని ప్రదర్శించిందని, బాధితులకు సంబంధిత బీమా విధానం తీసుకోవడం ద్వారా లోపాన్ని సరిదిద్దకుండా వ్యవహరించిందని ధర్మాసనం వ్యాఖ్యానించింది. ఈ మేరకు ఐదుగురు న్యాయమూర్తుల ధర్మాసనం ఏకగ్రీవంగా తీర్పును వెలువరించింది. 470 మిలియన్ల డాలర్లకు (అప్పటి మారకపు రేటు రూ.725 కోట్లకు) అదనంగా నష్టపరిహారాన్ని పెంచాలని కోరుతూ కేంద్రం క్యురేటివ్ పిటిషన్ వేసిందని, దీనికి ఎలాంటి చట్టబద్ధమైన ప్రాతిపదిక లేదని జస్టిస్ కౌల్ వ్యాఖ్యానించారు. ఆనాటి సెటిల్‌మెంట్ ఫైనల్ అని కోర్టు పేర్కొంది. యుసిసితో కుదిరిన ఒప్పందం చెల్లుబాటు కాదని, అవినీతితో కూడినదని తేలినట్లైతే దాన్ని పక్కన బెట్టవచ్చని కోర్టు పేర్కొంది.

లఖింపూర్ ఖెరి కేసులో విచారణ నత్తనడకన సాగడం లేదు !

- సుప్రీం వ్యాఖ్య

న్యూఢిల్లీ : లఖింపూర్ ఖెరి కేసులో విచారణ నత్తనడకన సాగడం లేదని సుప్రీం కోర్టు వ్యాఖ్యానించింది. కేంద్ర మంత్రి అజయ్ కుమార్ మిశ్రా కుమారుడు ఆశిష్ మిశ్రా తదితరులు విచారణ ఎదుర్కొంటున్న ఈ కేసులో భవిష్యత్‌లో తలెత్తే పరిణామాల గురించి తమకు తెలియజేయాల్సిందిగా సంబంధిత సెషన్స్ న్యాయమూర్తిని ఆదేశించింది. ఈ కేసు విచారణను తాము ప్రత్యక్షంగా పర్యవేక్షించకపోయినా, పరోక్ష పర్యవేక్షణ వుంటుందని వ్యాఖ్యానించింది. ఈ కేసులో ఆశిష్ మిశ్రాకు 8వారాల పాటు తాత్కాలిక బెయిల్ ఇస్తూ జనవరి 25న జారీ చేసిన తాత్కాలిక ఉత్తర్వులు అమల్లో వుంటాయని జస్టిస్ సూర్యకాంత్, జస్టిస్ జె.కె.మహేశ్వరిలతో కూడిన బెంచ్ పేర్కొంది. బాధిత కుటుంబాల తరపున వాదిస్తున్న న్యాయవాది ప్రశాంత్ భూషణ్ మాట్లాడుతూ, ఈ కేసులో 200మంది సాక్షులను విచారించాల్సి వుందని, విచారణ నత్తనడకన సాగుతోందని ఆందోళన చెందుతున్నట్లు తెలిపారు. దానిపై కోర్టు స్పందిస్తూ, విచారణ నెమ్మదిగా సాగడం లేదని, విచారణ జరుపుతున్న న్యాయమూర్తి నుంచి తమకు మూడు లేఖలు అందాయని తెలిపింది. ఆ లేఖల ద్వారా తమకు విషయాలు తెలిశాయని, ఇప్పటికి ముగ్గురు సాక్షులను విచారించారని, మరొకరి క్రాస్ ఎగ్జామినేషన్ కొనసాగుతోందని తెలిపింది.

ప్రతిపక్ష నాయకులే టార్గెట్

- ఇడి, సిబిఐ కేసుల పేరుతో వేధింపులు..
- ప్రతిపక్ష నాయకుల్ని ఒంటరి చేయాలన్నదే ఎజెండా
- బిజెపిలో చేరగానే కేసులు ఎత్తేస్తారా?

: సీతారాం ఏచూరి



న్యూఢిల్లీ : ప్రతిపక్ష నాయకులను వేధించటమే లక్ష్యంగా ఈడీ, సీబీఐలను కేంద్రం ప్రయోగిస్తోందని సిపిఐ (ఎం) ప్రధాన కార్యదర్శి సీతారాం ఏచూరి అన్నారు. ఆయా కేసుల్లో ఇరుక్కున్నవారికి బీజేపీలో చేరగానే..కేసుల నుండి విముక్తి ఎలా కలుగుతోందని ప్రశ్నించారు. కేంద్ర దర్యాప్తు సంస్థలను మోడీ సర్కార్ దుర్వినియోగం చేస్తోందన్నారు. మంగళవారం న్యూఢిల్లీలో జరిగిన ఒక కార్యక్రమంలో పాల్గొన్న ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. గత తొమ్మిదేళ్లుగా ప్రతిపక్ష నాయకులపై నమోదైన కేసుల్లో నేర నిరూపణ రేటు ఎంతుందో బయటపెట్టాలని కేంద్రాన్ని డిమాండ్ చేశారు. "కేంద్ర దర్యాప్తు సంస్థలకు మేం వ్యతిరేకంగా కాదు. కానీ గత తొమ్మిదేళ్లుగా ఇడి నమోదుచేసిన కేసుల్లో నేర నిరూపణ రేటు ఎంతుందో? గమనించాలి. ఇది 0.5శాతం మాత్రమే. చట్టాన్ని అతిక్రమించారని కేంద్ర దర్యాప్తు సంస్థలు భావిస్తే, న్యాయస్థానాల్లో ఎందుకు నిరూపించటం లేదు?" అని ప్రశ్నించారు. ఆయన ఇంకా ఏమన్నారంటే..

బిజెపిలో చేరితే కేసులుండవు..

ఇప్పుడు ఇడి దాడులు, సిబిఐ కేసులు.. అంటే ప్రతిపక్ష నాయకులని వేధించటం తప్ప మరోటి కాదు. ప్రతిపక్షాల ఐక్యతను దెబ్బతీయటం, ప్రతిపక్ష నాయకుల్ని ఒంటరి చేయటం మోడీ సర్కార్ ఎజెండా. ఈ ఎజెండా కేంద్ర దర్యాప్తు సంస్థల ద్వారా అమలవుతోంది. కేసులు నమోదైన తర్వాత కొంతమంది బిజెపిలో చేరటంతో, వారిపై కేసులు కనిపించకుండా పోతున్నాయి.

రాజకీయ పొత్తులపై...

ఎన్నికల ఫలితాలు వెలువడ్డాకే పొత్తులు, రాజకీయ కూటములు ఉంటాయని ఏచూరి అన్నారు. యుపిఎ -1 సర్కార్ అలాగే ఏర్పాటైందన్నారు. గత తొమ్మిదేళ్లుగా దేశంలో ప్రజాస్వామ్యం దెబ్బతింటోందన్నారు. మన ప్రజాస్వామ్యం ఎన్నికలు, ఓట్లకు మాత్రమే పరిమితం అయ్యింది. ఈ పాలనలో ప్రజలకు జవాబుదారీతనం లేదు. అదానీ - హిండెన్‌బర్గ్ అంశమే ఇందుకు ప్రత్యక్ష ఉదాహరణ. సంయుక్త పార్లమెంటరీ కమిటీ వేయకపోవటం కేంద్రం తన బాధ్యతను విస్మరించటమే. ప్రజాస్వామ్యం ప్రమాదంలో పడినప్పుడల్లా ప్రతిపక్షాలు ఒక్కటవుతాయి. ఇప్పుడు కూడా అదే జరుగుతోందని అన్నారు.

సిబిఐ విచారణకు హాజరుకాని తేజస్వి యాదవ్

వరసగా మూడోసారి కూడా సిబిఐ విచారణకు బీహార్ ఉప ముఖ్యమంత్రి తేజస్వీ యాదవ్ హాజరు కాలేదు. ల్యాండ్ ఫర్ జాబ్స్ స్కామ్‌లో మంగళవారం విచారణకు హాజరుకావాలని ఇచ్చిన నోటీసులకు తేజస్వీ యాదవ్ స్పందించలేదని సిబిఐ అధికారులు తెలిపారు. ఈ నెల 4, 11 తేదీల్లో విచారణకు హాజరుకావాలని సిబిఐ ఇచ్చిన నోటీసులకు కూడా తేజస్వీ యాదవ్ స్పందించని సంగతి తెలిసిందే. ఈ కేసులో సిబిఐ ఇప్పటికే తేజస్వీ యాదవ్ తల్లిదండ్రులు, బీహార్ మాజీ ముఖ్యమంత్రులు రబ్రీదేవి, లాలూ ప్రసాద్ యాదవ్‌లను ఢిల్లీ, పాట్నాల్లో విచారించింది. 2004 నుంచి 2009 వరకూ లాలూ ప్రసాద్ రైల్వే మంత్రిగా ఉన్న సమయంలో నిబంధనలు ఉల్లంఘించి ఉద్యోగాలు ఇచ్చారని సిబిఐ ఆరోపిస్తోంది.

పార్లమెంటులో అదేసీను

- ఉభయ సభలు వాయిదా



ప్రజాశక్తి-న్యూఢిల్లీ బ్యూరో

పార్లమెంటులో రెండో రోజు మంగళవారం కూడా అదే సీను కొనసాగింది. ఉభయ సభలు ప్రారంభమైన కాసేపటికే వాయిదాలు పడ్డాయి. లోక్‌సభ ప్రారంభం కాగానే అధికార బిజెపి ఎంపిలు రాహుల్ గాంధీ క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేస్తూ తమ స్థానాల్లో నిల్చోని నినాదాలు చేశారు. ప్రతిపక్ష ఎంపిలు ప్రధాని మోడీ గతంలో ఇతర దేశాల్లో చేసిన వ్యాఖ్యలతో కూడిన ప్లకార్డులను చేబూని నినాదాలు హోరెత్తించారు. దీంతో సభలో తీవ్రమైన గందరగోళం నెలకొంది. వెంటనే లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లా సభను మధ్యాహ్నం రెండు గంటలకు వాయిదా వేశారు. అనంతరం ప్రారంభమైన సభలోనూ పరిస్థితి మారలేదు. దాంతో సభను బుధవారానికి వాయిదా వేశారు.

రాజ్యసభలో ఆస్కార్ విజేతలకు అభినందనలు

ఆర్ఆర్ఆర్ సినిమాలో 'నాటు నాటు' సాంగ్‌కు, ద ఎలిఫెంట్ విస్పరర్స్ డాక్యుమెంటరీకి ఆస్కార్ అవార్డులు రావడంపై రాజ్యసభ హర్షం వ్యక్తం చేసింది. ఈ మేరకు ఆస్కార్ విజేతలకు అన్ని పార్టీల సభ్యులూ అభినందనలు తెలిపారు. రాజ్యసభ ప్రారంభం కాగానే ఆస్కార్ గ్రహీతలకు అభినందనలు తెలుపుతూ అన్ని పార్టీల నేతలు మాట్లాడారు. అనంతరం రాహుల్ గాంధీ అంశాన్ని కేంద్ర మంత్రి పియూష్ గోయల్ ప్రస్తావించారు. బిజెపి ఎంపిలు తన స్థానాల్లో లేచి నినాదాలు చేశారు. దీనికి కౌంటర్‌గా ప్రతిపక్ష ఎంపిలు కూడా లేచి నినాదాలు చేపట్టారు. పియూష్ గోయల్‌పై కాంగ్రెస్ ఎంపి శక్తిసింహ గోహిల్ సభా హక్కుల ఉల్లంఘన నోటీసులు ఇచ్చారు. లోక్‌సభ సభ్యుని గురించి సత్యదూరమైన విషయాలను రాజ్యసభలో ప్రస్తావించడం సభాహక్కుల ఉల్లంఘనేనని పేర్కొన్నారు. ఉద్దేశపూర్వకంగా కించపరిచే వ్యాఖ్యలు చేశారని అన్నారు. అంతకుముందు పార్లమెంటు గేటు నెంబర్ 1 వద్ద కాంగ్రెస్, ఆప్, బిఆర్ఎస్ ఎంపిలు వేర్వేరుగా ఆందోళన చేపట్టారు.

దళితులపై దాడులకు వ్యతిరేకంగా ఐక్య పోరాటాలు

- ధర్నాలో ఎఐఎడబ్ల్యుయు ప్రధాన కార్యదర్శి బి వెంకట్

ప్రజాశక్తి-న్యూఢిల్లీ బ్యూరో

దేశంలో దళితులు, సామాజికంగా అణచివేతకు గురైన ఇతర వర్గాలపై దాడులకు వ్యతిరేకంగా ఐక్య పోరాటాలు నిర్వహించాలని ఎఐఎడబ్ల్యుయు ప్రధాన కార్యదర్శి బి వెంకట్ పిలుపునిచ్చారు. మంగళవారం జంతర్ మంతర్ వద్ద దళిత్ శోషణ్ ముక్తి మంచ్ (డిఎస్ఎంఎం), అఖిల భారత వ్యవసాయ కార్మిక సంఘం (ఎఐఎడబ్ల్యుయు) ఆధ్వర్యంలో ఆందోళన జరిగింది. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి వెంకట్, డిఎస్ఎంఎం ఢిల్లీ కార్యదర్శి నత్తు ప్రసాద్ ప్రసంగించారు. దళితులు, ఆదివాసీలు, మహిళలు వంటి అణగారిన వర్గాలకు ఉపయోగపడుతున్న ఉపాధి హామీ నిధుల్లో కోతపెట్టి తీవ్ర అన్యాయం చేశారని విమర్శించారు. బిజెపి ప్రభుత్వ హయాంలో రాజ్యాంగంపై దాడులు పెరిగాయని, దీనిని ప్రతిఘటించాలని కోరారు. దళితులు, సమాజంలోని ఇతర సామాజికంగా అణగారిన వర్గాలపై పెరుగుతున్న హింసకు వ్యతిరేకంగా దేశవ్యాప్తంగా ఆందోళన చేపట్టాలన్నారు. దేశంలోని దళితులు, అణగారిన వర్గాల సంక్షేమానికి సంబంధించిన ఇతర డిమాండ్లతో పాటు ప్రైవేట్ రంగంలో రిజర్వేషన్ అమలు, కుల గణన, అట్రాసిటీ నిరోధక చట్టాన్ని మెరుగ్గా అమలు చేయడంపై పోరాడాలని పిలుపునిచ్చారు. దేశంలో దళితులపై పెరుగుతున్న అఘాయిత్యాలు అధికార ఆర్ఎస్ఎస్-బిజెపి అనుసరిస్తున్న మనువాద రాజకీయాలకు అద్దం పడుతోందన్న వాస్తవాన్ని ఎత్తిచూపుతూ సమావేశం ఒక తీర్మానాన్ని ఆమోదించింది. ఆర్ఎస్ఎస్-బిజెపి మత, కులతత్వ పాలనను ఓడించేందుకు ఒక సమగ్ర సామాజిక, ఆర్థిక ఎజెండాతో ఐక్య పోరాటానికి పిలుపునిస్తూ తీర్మానాన్ని ఆమోదించింది.

వ్యవసాయానికి తగ్గిన కేటాయింపులు


- మూడేళ్లలో వ్యవసాయశాఖ ఖర్చు చేయని మొత్తం రూ.44 వేల కోట్లు
- వెనక్కి పంపిన మంత్రిత్వశాఖ
- నిధులు వెనక్కి పంపడం మానుకోవాలి
- స్పష్టం చేసిన పార్లమెంటరీ స్టాండింగ్ కమిటీ

ప్రజాశక్తి-న్యూఢిల్లీ బ్యూరో

కేంద్ర బడ్జెట్‌లో డిపార్ట్‌మెంట్ బడ్జెట్ కేటాయింపు వ్యవసాయానికి సంబంధించి 2020-21లో 4.41 శాతం నుంచి 2023-24లో 2.57 శాతానికి తగ్గాయని పార్లమెంటరీ స్టాండింగ్ కమిటీ స్పష్టం చేసింది. దేశంలోని రైతులు ఇబ్బంది పడుతుంటే, వ్యవసాయం సంక్షోభంలో ఉంటే, మరోవైపు కేంద్ర వ్యవసాయ మంత్రిత్వశాఖ ఖర్చు చేయకుండా మూడేళ్లలో రూ.44 వేలకోట్లను వెనక్కి పంపిందని పేర్కొంది. లోక్‌సభలో పార్లమెంటరీ స్టాండింగ్ కమిటీ నివేదికను సమర్పించింది. వ్యవసాయం, రైతు సంక్షేమ మంత్రిత్వశాఖ గత మూడేళ్లలో తన బడ్జెట్‌లో రూ.44,015.81 కోట్లను ఖర్చు చేయకుండా వెనక్కి పంపిందని తెలిపింది. నిధులు వెనక్కి పంపడం మానుకోవాలని కోరింది. 2020-21లో రూ.23,824.54 కోట్లు, 2021-22లో రూ.429.22 కోట్లు, 2022-23లో రూ.19,762.05 కోట్లు నిధులు వెనక్కి పంపినట్లు నివేదిక పేర్కొంది.

షెడ్యూల్డ్ కులాలు, షెడ్యూల్డ్ తెగల తరగతుల సంక్షేమం కోసం ఉద్దేశించిన పథకాలకు తక్కువ ఖర్చు చేయడం కారణంగానే మంత్రిత్వశాఖ నిధులు వెనక్కి పంపినట్లు నివేదిక పేర్కొంది. నిధుల వెనక్కి పంపడం ప్రధానంగా ఈశాన్య రాష్ట్రాలు, షెడ్యూల్డ్ కులాల సబ్ ప్లాన్, ట్రైబల్ ఏరియా సబ్‌ప్లాన్ కాంపోనెంట్‌ల కింద తక్కువ ఖర్చు చేయడం వల్ల నిధులు వెనక్కి పంపినట్లు రిపోర్టులో తెలిపింది. నిధులు వెనక్కి పంపే పద్ధతిని ఇకపై అన్ని విధాలుగా నివారించాలని సూచించింది. తద్వారా పథకాలతో జరిగే ప్రయోజనం కింద స్థాయికి చేరుకోవడానికి అవకాశం ఉంటుందని పేర్కొంది. 'నిధులను అప్పగించడానికి దారితీసే కారణాలను గుర్తించి, నిధులు పూర్తిగా, సమర్థవంతంగా ఉపయోగించడానికి దిద్దుబాటు చర్యలు తీసుకోవాలి' అని స్పష్టం చేసింది.

కేంద్ర బడ్జెట్‌లో డిపార్ట్‌మెంట్ బడ్జెట్ కేటాయింపులు 2020-21లో 4.41 శాతం నుండి 2023-24లో 2.57 శాతానికి తగ్గాయని నివేదిక స్పష్టం చేసింది. 'బడ్జెట్‌లో వ్యవసాయానికి కేటాయింపులు 2020-21లో 4.41 శాతం, 2021-22లో 3.53 శాతం, 2022-23లో 3.14 శాతం, 2023-24లో 2.57 శాతం తగ్గుతూ వచ్చింది' అని నివేదిక పేర్కొంది. 2020-21లో కేంద్ర ప్రభుత్వ బడ్జెట్ మొత్తం రూ.30,42,230.09 కోట్లు కాగా, అది 2023-24లో రూ.45,03,097.45 కోట్లకు పెరిగింది. దేశంలోని గ్రామీణ జీవనోపాధి, ఉపాధి కల్పన, ఆహార భద్రతలో వ్యవసాయం పోషించే ముఖ్యమైన పాత్రను పరిగణనలోకి తీసుకుని, బడ్జెట్ కేటాయింపుల సమస్యను కేంద్ర పూల్ నుండి శాతాల వారీ ఆర్థిక మంత్రిత్వశాఖతో చేపట్టాలి' అని పేర్కొంది. ప్రధాన మంత్రి ఫసల్ బీమా యోజన కింద బీమా కంపెనీల క్లెయిమ్‌ల పరిష్కారంలో జాప్యానికి గల కారణాలను పరిశీలించాలని కూడా కమిటీ శాఖను కోరింది. అవసరమైన చర్యలు తీసుకోవాలని, వాటిని సాధ్యమైనంత పరిష్కరించడానికి సమగ్ర ప్రయత్నాలు చేయాలని వ్యవసాయశాఖను కోరింది.



అమెరికాలో రెండవ అతి పెద్ద బ్యాంక్ అయిన సిలికాన్ వ్యాలీ బ్యాంక్ (ఎస్‌విబి), సిగ్నేచర్ బ్యాంక్ దివాళాతీయడంతో ఈ రెండు బ్యాంకులను ఫెడరల్ ప్రభుత్వం టేకోవర్ చేసింది. ఈ నేపథ్యంలో కాలిఫోర్నియాలోని శాంటా క్లారాలో ఎస్‌విబి హెడ్‌క్వార్టర్స్ ఎదుట డబ్బులు విత్‌డ్రా చేసుకునేందుకు బారులు తీరిన డిపాజిటర్లు.

2025 నాటికి 15.7 లక్షల మందికి కేన్సర్

న్యూఢిల్లీ : రానున్న ఏళ్లలో దేశంలో క్యాన్సర్ కేసులు మరింతగా పెరుగుతాయని కేంద్ర ప్రభుత్వం అంచనా వేస్తోంది. ఇండియన్ కౌన్సిల్ ఆఫ్ మెడికల్ రీసెర్చ్ - నేషనల్ క్యాన్సర్ రిజిస్ట్రీ ప్రోగ్రామ్ (ఐసిఎంఆర్-ఎన్‌సిఆర్‌పి) సమాచారం ప్రకారం దేశంలో 2022లో 14.6 లక్షల క్యాన్సర్ కేసులు నమోదయ్యాయని, 2025లో 15.7 లక్షల కేసులు నమోదవుతాయని అంచనా వేస్తున్నామని కేంద్ర ఆరోగ్య శాఖ సహాయ మంత్రి భారతి ప్రవీణ్ పవార్ మంగళవారం రాజ్యసభలో తెలిపారు. మధుమేహం, రక్తపోటు, సాధారణ క్యాన్సర్ వంటి వ్యాధులు నివారణ, నియంత్రణకు జాతీయ ఆరోగ్య మిషన్, సమగ్ర ప్రాథమిక ఆరోగ్య సంరక్షణ కింద తీసుకుంటున్న చర్యలు గురించి మంత్రి వివరించారు. 30 ఏళ్ల కంటే ఎక్కువ వయసు ఉన్న వారికి మూడు రకాల పరీక్షలను నిర్వహిస్తున్నట్లు చెప్పారు. ఒక ప్రశ్నకు ఇచ్చిన లిఖితపూర్వక సమాధానంలో మంత్రి ఈ వివరాలు వెల్లడించారు.

అస్సాంలో 10వ తరగతి పేపర్ లీక్

గౌహతి : అస్సాంలో 10వ తరగతి జనరల్ సైన్స్ ప్రశ్నాపత్రం లీకైన కేసులో 22 మందిని పోలీసులు అరెస్టు చేశారు. వీరిలో ఉపాధ్యాయులు, విద్యార్థులు కూడా ఉన్నారని పోలీసు ఉన్నతాధికారులు వెల్లడించారు. ఈ కేసు గురించి రాష్ట్ర విద్యా శాఖ మంత్రి రనోజ్ పెగు మాట్లాడుతూ కొంత మందిని అరెస్టు చేశామని మాత్రమే చెప్పారు. వివరాలు చెప్పడానికి నిరాకరించారు. ఈ పేపర్ లీక్‌పై అస్సాం పోలీసులు మంగళవారం క్రిమినల్ కేసును నమోదు చేసి, విచారణను సిఐడికి అప్పగించారు. గౌహతి, ఉత్తర లఖింపూర్, దేమాజి, సాదియా, దిబ్రూగఢ్, తింసూకియా ప్రాంతాల నుంచి మొత్తం 22 మందిని అరెస్టు చేసినట్లు రాష్ట్ర డిజిపి జ్ఞానేంద్ర ప్రతాప్ సింగ్ మంగళవారం ట్వీట్ చేశారు.



పాక్‌లో ఉద్రిక్తత

- ప్రధాన నగరాల్లో నిరసనల హోరు
- పోలీసులతో ఇమ్రాన్ మద్దతుదారుల ఘర్షణ

ఇస్లామాబాద్ : పిటిఐ చైర్మన్ ఇమ్రాన్ ఖాన్ పిలుపు మేరకు ఆ పార్టీ మద్దతుదారులు వీధుల్లోకి వచ్చి పెద్దయెత్తున ఆందోళనలకు దిగారు. ప్రధాన నగరాలైన ఇస్లామాబాద్, పెషావర్, కరాచీల్లో ఇమ్రాన్ మద్దతు దారులు పోలీసులతో నేరుగా ఘర్షణకు తలపడడంతో తీవ్ర ఉద్రిక్త పరిస్థితులేర్పడ్డాయి. లాహోర్‌లోని జమాన్ పార్క్ సమీపంలోని ఇమ్రాన్ నివాసం వద్ద జరిగిన ఘర్షణలో ఇస్లామాబాద్ డిఐజి గాయపడ్డారు. ఇమ్రాన్ ఇంటి పై కప్పు ఎక్కి మరీ రాళ్ళు విసరడంతో మరో ఐదుగురు అధికారులు కూడా గాయపడినట్లు పోలీసులు తెలిపారు. దీంతో పోలీసులు బాష్పవాయు గోళాలను ప్రయోగించారు. పార్క్ బయట పోలీసులు మకాం వేశారు. ఇమ్రాన్ నివాసానికి పోలీసులు రాకుండా అడ్డుకునేందుకు రహదారిని పిటిఐ కార్యకర్తలు దిగ్బంధించారు. ఇమ్రాన్‌కు వ్యతిరేకంగా నాన్ బెయిలబుల్ అరెస్టు వారెంట్లు జారీ అయినందున ఏ క్షణంలోనైనా ఆయనను అరెస్టు చేయవచ్చని పరిశీలకులు భావిస్తున్నారు. ఈ నేపథ్యంలో పిటిఐ చీఫ్ తనకు సంఘీభావంగా పెద్ద ఎత్తున కదలిరావాల్సిందిగా పార్టీ మద్దతుదారులకు పిలుపునిచ్చారు. మంగళవారం వరుసగా జరిగిన సంఘటనల పట్ల తాను తీవ్రంగా కలత చెందినట్లు పాక్ అధ్యక్షుడు అల్వి చెప్పారు. కాగా మరోవైపు ఇమ్రాన్‌ఖాన్‌పై జారీఅయిన అరెస్టు వారంట్లను నిరసిస్తూ పిటిఐ దాఖలు చేసిన పిటిషన్‌పై బుధవారం విచారణ జరగనుంది. పోలీసు అధికారులు, సిబ్బంది ఎవరైనా గాయపడితే అందుకు ఇమ్రాన్ బాధ్యత వహించాల్సి వుంటుందని మరియం నవాజ్ చెప్పారు.



ప్రైవేటీకరణకు స్వస్తి పలకాలి

- ఖాళీలు భర్తీ చేయాలి
- డిఎను విడుదల చేయాలి
- కేంద్ర, రాష్ట్ర ఉద్యోగుల సమాఖ్య ఆందోళనలో సిపిఎం ఎంపి ఎలమరం కరీం

ప్రజాశక్తి-న్యూఢిల్లీ బ్యూరో

కేంద్ర, రాష్ట్ర ఉద్యోగులు ఎదుర్కొంటున్న పలు సమస్యలను పార్లమెంటులో లేవనెత్తుతామని సిపిఎం రాజ్యసభ పక్ష నేత ఎలమరం కరీం అన్నారు. ప్రభుత్వ రంగ సంస్థల ప్రైవేటీకరణకు స్వస్తి పలకాలని, ఖాళీలను తక్షణమే భర్తీ చేయాలని, పద్దెనిమిది నెలలుగా నిలుపుదల చేసిన డిఎ విడుదల చేయాలని, కాంట్రాక్టు ఉద్యోగులను క్రమబద్ధీకరించాలని డిమాండ్ చేస్తూ కేంద్ర, రాష్ట్ర ఉద్యోగుల సమాఖ్య మంగళవారం జంతర్ మంతర్ వద్ద పార్లమెంటు మార్చ్‌ను చేపట్టింది. ఈ మార్చ్‌ను సిపిఎం ఎంపి ఎలమరం కరీం ప్రారంభించారు. మినిమమ్ గవర్నమెంటు, మ్యాగ్జిమమ్ గవర్నెన్స్ నినాదాన్ని ఇచ్చిన బిజెపి ప్రభుత్వం, ప్రభుత్వ రంగాన్ని పూర్తిగా ప్రైవేట్ శక్తులకు అప్పగిస్తోందని విమర్శించారు. రైల్వేలు పూర్తి ప్రైవేటీకరణ అంచున ఉన్నాయని అన్నారు. బెంగాల్‌లో డిఎ పెంచాలని డిమాండ్ చేస్తూ ఉద్యోగులు తీవ్ర ఆందోళనకు దిగారని, మహారాష్ట్రలో నిరవధిక సమ్మె ప్రారంభమైందని తెలిపారు. కార్మిక సమస్యలను లేవనెత్తే వేదికైన ఇండియన్ లేబర్ కాన్ఫరెన్స్ ఎప్పుడూ జరగదని, ప్రధాని మోడీకి కార్మికుడనే పదం కూడా వినిపించదని అన్నారు. లేబర్ కోడ్‌లతో పారిశ్రామిక రంగంలో కేంద్రం ఇదే విధమైన హానికరమైన విధానాన్ని అనుసరిస్తోందని విమర్శించారు. దేశ సంపదకు అసలైన నిర్మాతలైన శ్రామిక సమాజం దేశం కోసం ఐక్యంగా నిలబడాలని ఎలమరం కరీం పిలుపునిచ్చారు. ఆల్ ఇండియా స్టేట్ గవర్నమెంట్ ఎంప్లాయీస్ ఫెడరేషన్ ప్రధాన కార్యదర్శి ఎ శ్రీకుమార్ అధ్యక్షత వహించారు. సిఐటియు జాతీయ కార్యదర్శి ఎఆర్ సింధు, నేతలు ఆర్ ఎన్ పరేషర్, సుభాష్ లాంబా, శిస్కాంత్ రాయ్, తపన్ బోస్, జనార్ధన్ మజ్జుందార్ తదితరులు మాట్లాడారు.

పార్లమెంటులో ఆంధ్రప్రదేశ్

మూడేళ్లలో రూ.1,20,577 కోట్లు అప్పు

- ఎపి ప్రభుత్వానికి బ్యాంకులు ఎటువంటి రుణం ఇవ్వలేదు
- కేంద్ర ఆర్థిక సహాయ మంత్రి పంకజ్ చౌదరి

ప్రజాశక్తి-న్యూఢిల్లీ బ్యూరో

రాష్ట్రంలో వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత మూడేళ్లలో రూ.1,20,577 కోట్ల అప్పు చేసినట్లు కేంద్ర ఆర్థికశాఖ సహాయ మంత్రి పంకజ్ చౌదరి తెలిపారు. రాజ్యసభలో టిడిపి ఎంపి కనకమేడల రవీంద్ర కుమార్ అడిగిన ప్రశ్నకు కేంద్ర మంత్రి లిఖితపూర్వక సమాధానం ఇచ్చారు. ఆంధ్రప్రదేశ్ విభజన (2014 జూన్ 2) నాటికి రాష్ట్రానికి ఉన్న అప్పు రూ.97,176.82 కోట్లని తెలిపారు. 2018-19లో రూ.33,804 కోట్లు, 2019-20లో రూ.44,292 కోట్లు, 2020-21లో రూ.48,755 కోట్లు, 2021-22లో రూ.27,530 కోట్లు అప్పు చేసినట్లు వివరించారు. అయితే ఇందులో 2019-20 నుంచి 2021-22 వరకు మూడేళ్లలో రూ.1,20,577 కోట్లు ప్రస్తుత ప్రభుత్వం హయాంలో చేసిన అప్పు. డిపార్ట్‌మెంట్ ఆఫ్ ఫైనాన్షియల్ సర్వీసెస్ నుండి అందిన సమాచారం ప్రకారం 2014 జూన్ నుండి 2022 అక్టోబరు వరకు ప్రభుత్వ రంగ బ్యాంకులు (పిఎస్‌బి) ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వానికి ఎటువంటి రుణం ఇవ్వలేదని తెలిపారు. పిఎస్‌బిల నుంచి అందిన సమాచారం ప్రకారం 2014 జూన్ 3 నుండి 2022 డిసెంబర్ 31 వరకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వానికి చెందిన కార్పొరేషన్‌లు, పబ్లిక్ సెక్టార్ అండర్ టేకింగ్‌లకు 12 బ్యాంకులు, 118 కార్పొరేషన్లు, రాష్ట్ర ప్రభుత్వ రంగ సంస్థలకు రూ.94,027.04 కోట్ల అప్పు ఇచ్చాయని తెలిపారు. అందులో గత ప్రభుత్వ హయాంలో 60 సంస్థలకు రూ.38,437.75 కోట్లు, ప్రస్తుత ప్రభుత్వ హయాంలో 58 సంస్థలకు రూ.55,589.29 కోట్లు ప్రభుత్వ బ్యాంకులు అప్పు ఇచ్చినట్లు తెలిపారు. నేషనల్ బ్యాంక్ ఫర్ అగ్రికల్చర్ అండ్ రూరల్ డెవలప్‌మెంట్ (నాబార్డు) ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వానికి గ్రామీణ మౌలిక సదుపాయాల అభివృద్ధి నిధి (ఆర్ఐడిఎఫ్) కింద 2014 జూన్ (2014-15) నుంచి 2022-23 (2023 మార్చి 3) వరకు రూ.10,578.34 కోట్లు రుణం ఇచ్చినట్లు తెలిపారు. లాంగ్ టర్మ్ ఇరిగేషన్ ఫండ్ (ఎల్‌టిఐఎఫ్) అండ్ మైక్రో ఇరిగేషన్ ఫండ్ (ఎంఐఎఫ్) కింద రూ.1,105.47 కోట్లు రుణం ఇచ్చినట్లు పేర్కొన్నారు. వేర్‌హౌస్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ ఫండ్ కింద ఆంధ్రప్రదేశ్ స్టేట్ వేర్‌హౌసింగ్ కార్పొరేషన్‌కు 2018-19 నుంచి 2019-20 వరకు రూ.98.55 కోట్లు రుణం ఇచ్చినట్లు తెలిపారు. 7 పిఎస్‌యు, కార్పొరేషన్లకు రూ.16,108.47 కోట్లు ఇచ్చినట్లు పేర్కొన్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంతో సహా అన్ని రాష్ట్రాలు తమ ఆర్థిక బాధ్యత, బడ్జెట్ నిర్వహణ (ఎఫ్ఆర్‌బిఎం) చట్టాన్ని రూపొందించాయని, రాష్ట్ర ఎఫ్ఆర్‌బిఎం చట్టానికి అనుగుణంగా, రాష్ట్ర యాజమాన్యంలోని సంస్థల రుణాల పర్యవేక్షణతో సహా సంబంధిత రాష్ట్ర శాసనసభలు పర్యవేక్షిస్తాయని తెలిపారు.

ఎపిలో 2,163 గ్రామాల్లో పంచాయతీ భవనాల్లేవ్

ప్రజాశక్తి-న్యూఢిల్లీ బ్యూరో

ఆంధ్రప్రదేశ్‌లో 2,163, తెలంగాణలో 7,986 గ్రామాల్లో పంచాయతీ కార్యాలయ భవనాలు, ఎపిలో 3,308, తెలంగాణలో 8,333 పంచాయతీలకు కంప్యూటర్ సౌకర్యం లేదని కేంద్ర పంచాయతీరాజ్‌శాఖ సహాయ మంత్రి కపిల్ మోరేశ్వర్ పాటిల్ తెలిపారు. విజయవాడ ఎంపి కేశినేని నాని అడిగిన ప్రశ్నకు కేంద్ర మంత్రి లిఖితపూర్వక సమాధానమిచ్చారు.

నార్కోటిక్స్ కంట్రోల్ బ్యూరో (ఎన్‌సిబి) మధురై జోనల్ కార్యాలయాన్ని విశాఖపట్నం తరలించేందుకు ఆమోదం తెలిపినట్లు, హైదరాబాద్‌లోని సబ్ జోనల్ కార్యాలయాన్ని జోనల్ కార్యాలయం స్థాయికి పెంచినట్లు కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి నిత్యానందరాయ్ తెలిపారు. రాజమండ్రి ఎంపి మార్గాని భరత్ అడిగిన ప్రశ్నకు కేంద్ర మంత్రి లిఖితపూర్వక సమాధానమిచ్చారు.

బిజెపి ఎమ్మెల్యే విరూపాక్షప్పకు షాక్

- హైకోర్టు బెయిల్ మంజూరుపై సుప్రీంకు లోకాయుక్త

న్యూఢిల్లీ : కర్నాటక సబ్బులు, డిటర్జెంట్లు (కెఎస్‌డిఎల్) ఒప్పందం కుంభకోణంలో రాష్ట్ర హైకోర్టు నుంచి ముందస్తు బెయిల్ పొందిన బిజెపి ఎమ్మెల్యే మడల్ విరూపాక్షప్పకు షాక్ తగిలింది. హైకోర్టు బెయిల్‌ను సవాలు చేస్తూ కర్నాటక లోకాయుక్త వేసిన పిటిషన్‌ను విచారించడానికి భారత సర్వోన్నత న్యాయస్థానం ఆమోదం తెలిపింది. ఈ పిటిషన్‌పై తక్షణమే విచారణ జరపాల్సిందిగా కర్నాటక లోకాయుక్త సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి (సిజెఐ) డి.వై చంద్రచూడ్ నేతృత్వంలోని ధర్మాసనాన్ని కోరింది. దీనిపై విచారించడానికి కుదరదనీ, జస్టిస్ సంజయ్ కిషన్ కౌల్ నేతృత్వంలోని ధర్మాసనం ముందు దీని గురించి ప్రస్తావించాలని సీజేఐ సూచించారు. దీంతో వెంటనే జస్టిస్ సంజయ్ కిషన్ కౌల్ ధర్మాసనం వద్దకు వెళ్లిన లోకాయుక్త న్యాయవాది.. పిటిషన్‌పై తక్షణమే విచారణ జరపాలని కోరారు. ఇది బెయిల్ రద్దుకు సంబంధించిన అంశమనీ, సాధ్యమైనంత త్వరగా విచారిస్తామని జస్టిస్ సంజయ్ కౌల్ తెలిపారు.

కుమారుడి అరెస్టుతో అప్రమత్తమై..

కెఎస్‌డిఎల్ కార్యాలయంలో తన తండ్రి తరపున రూ. 40 లక్షల ముడుపులు తీసుకున్నారన్న ఆరోపణలపై బిజెపి ఎమ్మెల్యే కుమారుడు ప్రశాంత్ మడల్‌ను లోకాయుక్త పోలీసులు ఈనెల 2న అరెస్టు చేసిన విషయం తెలిసిందే. దీంతో అప్రమత్తమైన బిజెపి ఎమ్మెల్యే హైకోర్టులో ముందస్తు బెయిల్ పిటిషన్‌ను దాఖలు చేశారు. హైకోర్టు ఏకసభ్య ధర్మాసనం ఆయనకు బెయిల్ మంజూరు చేసింది. తన కుమారుడి అరెస్టుతో విరూపాక్షప్ప కెఎస్‌డిఎల్ ఛైర్‌పర్సన్ పదవికి రాజీనామా చేశారు. ప్రశాంత్ మడల్ అరెస్టు తర్వాత వారి ఇళ్లు, కార్యాలయాల్లో జరిపిన సోదాల్లో లోకాయుక్త పోలీసులు రూ.8.23 కోట్లకు పైగా నగదును స్వాధీనం చేసుకుంది. ఈ విషయం రాష్ట్రవ్యాప్తంగా తీవ్ర చర్చనీయాంశంగా మారిన విషయం విదితమే. ఈ ఏడాది మే నెలలో కర్నాటకలో షెడ్యూల్ ప్రకారం ఎన్నికలు జరగనున్న నేపథ్యంలో బిజెపి 40 శాతం కమీషన్ల వ్యవహారం మరోసారి ముందుకొచ్చింది.





మీకోసం

వంకాయలు ఉడుకుతున్నప్పుడు కొద్దిగా పసుపు, పాలు పోస్తే కూర కసరెక్కదు.

జీవన సౌరభం

విజయం కలిగిందని విర్రవీగకు. అపజయం కలిగిందని నిరాశపడకు. ఎందుకంటే విజయం అంతం కాదు. అపజయం చివరిమెట్టు కాదు.

హరిత 'ధనం'



హరితదనం మన
మంచికని తెలుసుకుందాం
హరితవనం జన
హితానికని మసలుకుందాం
అడవి అభివృద్ధిని కాంక్షిద్దాం
అటవీ సరకుల్ని ప్రోత్సహిద్దాం

అడవి తల్లిని నమ్మిన
అడవి బిడ్డల జీవికకు
ఆధారమవుదాం
పుట్టతేనె, చింతపండు
నేరేడు, మారేడు
తానికాయ, కరక్కాయ
రకరకాల ఔషధాలు
ఇలా ఎన్నో ఎన్నెన్నో
అటవీ ఉత్పత్తులేగా
అవి కొని ఊతమిద్దాముగా
హానికర వాయు
ఉద్గారాల్ని తగ్గించడం
నేల కోత నిలువరించడం

ప్రాణవాయువివ్వడం
కాలుష్యాన్ని నియంత్రించడం
పర్యావరణ సమతుల్యం దాని పనేగా
అందుకే అడవుల రక్షణ
మన విధిగా ఎంచుదాం
మూడోవంతుగా భూమిలో
అడవులను కాపాడుదాం
జీవ జంతు జాలాల
ఆలవాలమని గ్రహిద్దాం
అడవుల్ని రక్షిద్దాం
పచ్చదనాన్ని పెంపొందిద్దాం
సుందర భావి భారతాన్ని దర్శిద్దాం

– డా చిట్యాల రవీందర్
77988 91795

దారి చూపండి



చిన్నారులూ, దారి తప్పిపోయిన గొర్రె పిల్లకు గొర్రెల మందలోకి వెళ్లే దారి చూపి సాయం చేయరూ!

నేను గీసిన బొమ్మ






– కె. తేజస్వి,
6వ తరగతి,
రాయిలాపూర్,
మెదక్ జిల్లా.

పిల్లలూ, మీ కథలు, బొమ్మలూ పంపండి. ఇదిగో మెయిల్ ఐడీ: chinnaarips@gmail.com

పేదింటి అమ్మాయి కల ప్రపంచం చూస్తోంది..



ఆస్తి తగాదాల వల్ల తన తల్లిని బతికుండగానే తగలబెట్టే ప్రయత్నానికి ప్రత్యక్షసాక్షి ఆమె. ఆ సంఘటనతో ఇంటి నుండి బయటికి పరుగులు తీసిన క్షణం ఆమెకు ఇప్పటికీ గుర్తే.. అంతేనా.. కుటుంబ పోషణ కోసం డిజెగా పనిచేసింది. కారు ర్యాలీల్లో పాల్గొనేది. వీధుల్లో రొట్టెలు అమ్మింది. ఇన్ని కష్టాలు పడ్డ ఆమె మరెవరో కాదు.. ఆస్కార్ అవార్డు గెలుచుకున్న 'ద ఎలిఫెంట్ విస్పరర్స్' లఘుచిత్ర నిర్మాత గునీత్ మోంగా.

భారత్ నుండి ఒక్కసారి ఆస్కార్ బరిలో నిలవడమే గొప్ప విషయంగా భావిస్తున్న తరుణంలో ఏకంగా రెండుసార్లు అవార్డు గెలుచుకున్నారు గునీత్ మోంగా. 2019లో 'పీరియడ్.. ఎండ్ ఆఫ్ ద సెంటెన్స్'తో తొలిసారి ఆస్కార్ సొంతం చేసుకున్న మోంగా తాజాగా 'ద ఎలిఫెంట్ విస్పరర్స్'తో మరోసారి ఆస్కార్ కైవసం చేసుకున్నారు. మోంగా తన ప్రస్థానం గురించి ఇలా చెబుతారు :


'నేను ఢిల్లీలోని పంజాబీ మధ్య తరగతి కుటుంబంలో 1983 నవంబరు 21న పుట్టాను. ప్రపంచానికి మేము సంతోషంగా ఉన్నామని కనపడుతుంది. కాని నాలుగ్గోడల మధ్య మా కుటుంబం ఎంతో హింస చూసింది. ఆస్తి కోసం అమ్మను సజీవ దహనం చేయాలని చూశారు. ఆ రోజు మా నాన్న మమ్మల్ని పట్టుకుని పెద్దగా అరుస్తూ వీధిలోకి పరుగెత్తాడు' అంటూ ఆనాటి సంఘటనను ఆమె గుర్తు చేసుకుంటారు.

'ఇరుకు గదిలో కొన్నేళ్లపాటు జీవించిన మా అమ్మకు మూడు గదుల ఇంట్లో ఉండాలన్నది కల. ఆ కల నెరవేర్చడం కోసం నేను ఎన్నో పనులు చేశాను. స్కూలుకెళుతూనే రకరకాల పనులు చేసేదాన్ని. అప్పుడు నా వయసు 16. అమ్మ కల నెరవేర్చాలని ఎంతో పట్టుదలగా ఉండేదాన్ని. సినిమాలపై ఉన్న ఆసక్తితో మాస్ కమ్యూనికేషన్స్ చేసి ముంబయికి చేరాను. కోఆర్డినేటర్ స్థాయి నుండి ప్రొడక్షన్ మేనేజర్‌గా ఎదిగాను. కూడబెట్టిన సొమ్ముతో అమ్మ కలలుగన్న ఇంటిని కొన్నాను. అయితే ఆ ఇంట్లో ఎంతోకాలం గడిపే అవకాశం లేకుండా.. అనారోగ్యంతో అమ్మానాన్న ఇద్దరూ ఆరు నెలల తేడాతో చనిపోయారు. చాలా రోజులు ఆ బాధ నుండి తేరుకోలేకపోయాను' అంటున్న ఆమె మాట్లాడినప్పుడల్లా తల్లీదండ్రి లేని బాధ స్పష్టంగా కనిపిస్తుంది.

దు:ఖం నుండి బయటికి వచ్చేందుకు ఆ ఇంటిని అమ్మేసి ముంబయికి మకాం మార్చిన మోంగా చిత్రరంగంలోకి ప్రవేశించిన నాటి నుండి ఎన్నో ఎత్తుపల్లాలు చూశారు.

నేను ప్రపంచాన్ని చూడాలని నాన్న కల..

'స్కూలులో ఉండగా నన్ను ఓ ట్రిప్‌కు పంపించేందుకు నాన్న తరతరాలుగా వస్తున్న కడియాన్ని అమ్మేశారు. దాని విలువ కంటే నేను ప్రపంచాన్ని చూడడమే ఆయన గొప్పగా భావించారు. అందుకే నేను ఏ ప్రయాణం చేస్తున్నా వారు నా పక్కన ఉంటే బాగుండు అనిపిస్తుంది' అని ఇప్పటికీ ఆ సంఘటనని గుర్తుచేసుకుంటారు.


తల్లిదండ్రులతో...

2004లో మాస్ కమ్యూనికేషన్స్ చేసిన మోంగా ప్రొడక్షన్ కోఆర్డినేటర్‌గా అమెరికాకు వెళ్లి అంతర్జాతీయ ప్రొడక్షన్ హౌస్‌లో పలు హాలీవుడ్ సినిమాలకు పనిచేశారు. 2006లో ముంబయికి తిరిగివచ్చిన ఏడాదికి తొలి సినిమా 'సే సలామ్ ఇండియా'ను తన మొదటి ప్రొడక్షన్ హౌస్ 'స్పీకింగ్ ట్రీ ఫిలిమ్స్' బ్యానర్‌పై నిర్మించారు. అప్పుడు ఆమె వయసు 23. ఆ సినిమాను నిర్మించేందుకు స్నేహితుని నుండి రూ.75 లక్షలు అప్పు తీసుకున్నారు. సినిమా పూర్తి చేశాక ఆ సొమ్ము మొత్తం ఇస్తానని ఒప్పందం చేసుకున్నారు. అయితే ఆ సినిమా చిన్న పిల్లల క్రికెట్ ఆటపై రూపొందించింది. షూటింగ్ ముగిసే సమయానికి వరల్డ్ కప్‌లో ఇండియా ఓటమి చవిచూసి వెనుదిరిగింది. ఈ పరిస్థితుల్లో క్రికెట్ నేపథ్యం ఉన్న సినిమా తీసుకునేందుకు బయ్యర్లు ముందుకురాలేదు. పెట్టిన పెట్టుబడి కోసం మోంగా స్వయంగా రంగంలోకి దిగారు. తానే థియేటర్ రైట్స్ కొని స్కూలు పిల్లలకు అతి తక్కువ ఖర్చుకు సినిమా చూపిస్తామని ప్రకటించారు. అలా కొన్ని నెలల పాటు ఆ సినిమాను స్కూలు పిల్లల కోసం ప్రదర్శించారు. ఎలాగైతే పెట్టుబడి వచ్చింది. 'ఈ అనుభవం నాకు ఎన్నో పాఠాలు నేర్పింది' అంటున్న ఆమె ఆ తరువాత 2008లో 'శిఖ్యా ఎంటర్‌టైన్‌మెంట్' పేరుతో మరో ప్రొడక్షన్ హౌస్ స్థాపించారు.



అనురాగ్ కశ్యప్ నా గురువు..



తల్లిదండ్రులు పోయిన దు:ఖం నుండి తేరుకునేందుకు ముంబయికి మకాం మార్చిన మోంగా 2009లో అనురాగ్ కశ్యప్ ప్రొడక్షన్ హౌస్‌లో చేరారు. 'అనురాగ్ నా పై ఎంతో విశ్వాసం చూపించేవారు. రెండేళ్లకే తనతో కలసి సినిమాలు రూపొందించమని ప్రోత్సహించారు. అలా ఆ సంస్థతో రెండు సినిమాలు రూపొందించాను. చాలా చిన్న వయసుదాన్నైనా నాపై ఆయన ఉంచిన నమ్మకం నన్ను బాగా ఆకర్షించింది. అందుకే అనురాగ్ ఎప్పటికీ నా గురువు అని చెబుతాను' అంటూ అనురాగ్ గురించి గొప్పగా చెబుతారు.

2010 నుండి 'శిఖ్యా ఎంటర్‌టైన్‌మెంట్' నుండి వరుసగా సినిమాలు తీయడం ప్రారంభించిన మోంగా ప్రైవేటు సంస్థలతోనూ కలసి పనిచేశారు. మొత్తం 30కి పైగా చిత్రాలు నిర్మించారు. 'వన్స్ అపాన్ ఎ టైమ్ ఇన్ ముంబయి, దస్విదనియా, దట్ గాళ్ ఇన్ ఎల్లో బూట్స్, సైతాన్ చిత్రాలతో పాటు దక్షిణాదిలో ఆమె నిర్మించిన తొలి చిత్రం సురారైపోట్రు కూడా ఆ జాబితాలో ఉంది.

విరాళాలతో సినిమాలు..

2013లో ఆమె నిర్మాణంలో వచ్చిన 'ద లంచ్ బాక్స్' చిత్రాన్ని క్రౌడ్ ఫండింగ్ ద్వారా నిర్మించారు. రూ.22 కోట్ల బడ్జెట్‌తో తెరకెక్కిన ఆ చిత్రం రూ.110 కోట్ల వసూళ్లు చేసింది. తాజాగా ఆస్కార్ విజేతగా నిలిచిన 'ద ఎలిఫెంట్ విస్పరర్స్' లఘు చిత్రం కూడా ఆ కోవలోదే.

అంతర్జాతీయ ప్రొడక్షన్ హౌస్‌లో పనిచేసిన అనుభవంతో ఆమె ప్రతి సినిమా ప్రపంచ ప్రేక్షకులకు పరిచయమవుతూ వస్తోంది. 'పీరియడ్.. ఎండ్ ఆఫ్ సెంటెన్స్' చిత్రం ఆస్కార్ అవార్డు సొంతం చేసుకుంటే.. 'లంచ్ బాక్స్', 'మసాన్', 'హరామ్‌ఖోర్' చిత్రాలు విమర్శకుల ప్రశంసలు అందుకున్నాయి.

'సినిమాలపై ప్రేమైతే ఉంది కాని వాటిని నిర్మించే స్థోమత నాకు లేదు. కాని నాకున్న అభిరుచితో క్రౌడ్ ఫండింగ్ ద్వారానైనా సినిమాలను నిర్మిస్తున్నాను. 'మా ప్రతి సినిమా క్రౌడ్ ఫండింగ్ వల్లే నిర్మించాం. 'పెడ్లర్స్', 'హరాంఖోర్' చిత్రాలకైతే ఫేస్‌బుక్ ద్వారా కూడా సేకరించాం. లంచ్ బాక్స్ చిత్రానికి సేకరించిన సొమ్ము సరిపోక నా ఇంటిని సైతం అమ్మేశాను. నేను చేసిన మొత్తం ప్రాజెక్టుల్లో 20కి పైగా క్రౌడ్ ఫండింగ్ ద్వారా నిర్మించినవే' అంటున్న మోంగా డబ్బుల్లేకపోయినా సినిమాలు నిర్మిస్తూ.. అంతర్జాతీయ స్థాయిలో వాటికి గుర్తింపు తెస్తూ.. ఎంతోమంది యువతకు స్ఫూర్తిగా నిలబడుతున్నారు. ఆమె ప్రస్థానంలో మరిన్ని విజయాలు అందుకోవాలని కోరుకుందాం..

జిఎస్‌డిపి 13,17,728 కోట్లు

- తలసరి ఆదాయం రూ.2,19,518
- ఆరేళ్లలో రూ.లక్ష పెరుగుదల
- వ్యవసాయ రంగంలో 11.2 శాతం వృద్ధి
- కొత్త అంకెలు తయారుచేసిన ప్రణాళికశాఖ

ప్రజాశక్తి ప్రత్యేక ప్రతినిధి – అమరావతి

రాష్ట్ర వృద్ధిపై ప్రణాళికశాఖ తాజా గణాంకాలను సిద్ధం చేసింది. ప్రస్తుత పరిస్థితులకు భిన్నంగా ఈ గణాంకాలున్నట్లు కనిపిస్తోంది. వ్యవసాయ, పారిశ్రామిక, సేవా రంగాల్లో వృద్ధి జాతీయ సగటు వృద్ధి కన్నా ఎక్కువగా నమోదైందని అధికారులు తేల్చారు. ఇక తలసరి ఆదాయం కూడా కేవలం ఆరేళ్ల కాలంలో రూ.లక్ష పెరిగిందని నివేదికలో పేర్కొన్నారు. ఈ నివేదికను ఒకట్రెండు రోజుల్లో శాసనసభ, శాసనమండలిలో ప్రవేశపెట్టనున్నట్లు సమాచారం. ప్రస్తుత ధరల మేరకు జిఎస్‌డిపి రూ.13,17,728 కోట్లుగా నమోదైనట్లు పేర్కొన్నారు. ఇది గతేడాది కన్నా 16.22 శాతం వృద్ధిగా ఉన్నట్లు తేల్చారు. అయితే అంతకు ముందు ఏడాది 18.50 శాతంగా వృద్ధి నమోదైనట్లు లెక్కల్లో చూపించారు.

మూడు కీలక రంగాలకు సంబంధించి సేవా రంగంలో అత్యధికంగా 20.52 శాతం వృద్ధి నమోదుకాగా, పారిశ్రామిక రంగంలో 16.36 శాతం వృద్ధి, వ్యవసాయ–అనుబంధ రంగంలో 13.18 శాతం వృద్ధి రికార్డయినట్లు చూపించారు. రాష్ట్రంలో వృద్ధి జాతీయ సగటు కన్నా ఎక్కువగా రికార్డయినట్లు చూపించారు. సేవా రంగంలో వృద్ధి జాతీయ సగటు 17.4 శాతం కన్నా రాష్ట్రంలో మూడు శాతాన్ని ఎక్కువగా నమోదైనట్లు పేర్కొన్నారు. వ్యవసాయ రంగంలో కూడా రాష్ట్రంలో 13.18 శాతం వృద్ధి కాగా, జాతీయ సగటు 11.2 శాతంగా, పారిశ్రామిక రంగంలో రాష్ట్ర వృద్ధి 16.36 శాతం కాగా, జాతీయ సగటు 13.9 శాతం మాత్రమేనని చూపించడం విశేషం.

తలసరి ఘనంగా...

రాష్ట్రంలో తలసరి ఆదాయం గణనీయంగా పెరిగిపోయినట్లు చూపించారు. ప్రస్తుతం రూ.2,19,518 తేల్చారు. ఇది గతేడాది కన్నా 13.98 శాతం ఎక్కువగా వృద్ధి ఉన్నట్లు పేర్కొన్నారు. 2016–17 నుంచి గమనిస్తే మొత్తం తలసరి ఆదాయం ఇప్పటివరకు రూ.లక్ష వరకు పెరిగినట్లు చూపించడం గమనార్హం. 2016–17లో రూ.1,20,676 ఉన్న తలసరి ఆదాయం ఇప్పుడు రూ.2.19 కోట్లు దాటడం గమనార్హం.

రాష్ట్రంలో వృద్ధి వివరాలు (రూ.కోట్లలో)

విభాగం	విలువ	శాతం
వ్యవసాయం	4,39,645	13.18
పారిశ్రామిక	2,83,821	16.36
సేవా రంగం	4,91,496	20.52
జివిఎ	12,14,961	16.80
జిఎస్‌డిపి	13,17,728	16.22
తలసరి	2,19,518	13.98

హాట్ కేకుల్లా అమ్ముడైన వన్డే టికెట్లు

- 19న విశాఖలో భారత్, ఆసీస్ రెండో వన్డే మ్యాచ్

ప్రజాశక్తి-ఎంవిపి.కాలనీ, పిఎం.పాలెం (విశాఖపట్నం)

విశాఖలోని ఎసిఎ విడిసిఎ క్రికెట్ స్టేడియంలో ఈ నెల 19న భారత్, ఆసీస్ జట్ల మధ్య రెండో వన్డే మ్యాచ్ జరగనున్న నేపథ్యంలో మంగళవారం నుంచి ఆఫ్‌లైన్‌లో టికెట్ల అమ్మకాలు ప్రారంభమయ్యాయి. ఆఫ్‌లైన్ టికెట్లను పిఎం.పాలెంలోని ఎసిఎ విడిసిఎ క్రికెట్ స్టేడియం – బి గ్రౌండ్, జివిఎంసి ఇందిరాగాంధీ మున్సిపల్ స్టేడియం, గాజువాకలోని రాజీవ్‌గాంధీ క్రీడా ప్రాంగణం వద్ద విక్రయించారు. రూ.600, రూ.1500, రూ.2 వేలు, రూ.3 వేలు, రూ.3500, రూ.6 వేలు ధరల్లో టికెట్లను అందుబాటులో ఉంచారు. అమ్మకాలు ప్రారంభమైన కొద్ది సేపటికే రూ.600 టికెట్లు పూర్తయ్యాయి. టికెట్ల కోసం భారీ సంఖ్యలో తరలి వచ్చిన క్రికెట్ అభిమానులు అర్ధరాత్రి 2 గంటల నుండి క్యూ లైన్‌లో నిల్చున్నారు. ఎటువంటి అవాంఛనీయ సంఘటనలూ జరగకుండా పోలీసులు బందోబస్తు నిర్వహించారు. ఈ మ్యాచ్‌కు సంబంధించి ఇప్పటికే మూడు రోజులపాటు ఆన్‌లైన్ ద్వారా సుమారు 60 శాతం మేర టికెట్ల అమ్మకాలు జరిగిన సంగతి తెలిసిందే. ఆన్‌లైన్‌లో పేటీఎం ఇన్‌సైడర్ యాప్ ద్వారా ఇప్పటికే టికెట్లు బుక్ చేసుకున్న వారికి ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన కౌంటర్ల వద్ద బార్ కోడ్‌లతో కూడిన టికెట్లను అందించనున్నారు. మ్యాచ్ జరిగే రోజు బార్ కోడ్ కలిగిన టికెట్లు ఉన్నవారినే స్టేడియం లోపలకు అనుమతిస్తామని అధికారులు తెలిపారు. ఎసిఎ సిఇఒ గోపీనాథ్ రెడ్డి మాట్లాడుతూ ఈసారి స్టేడియాన్ని సరికొత్త హంగులతో తీర్చిదిద్దామని తెలిపారు. వీక్షకులకు అన్ని సౌకర్యాలూ కల్పించామని వెల్లడించారు.


ఎసిఎ విడిసిఎ క్రికెట్ స్టేడియం వద్ద టిక్కెట్ల కోసం బారులుతీరిన అభిమానులు

విశాఖకు తరలింపు అసెంబ్లీలో చెప్పండి

పిఎసి ఛైర్మన్ పయ్యావుల

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

విశాఖకు జులైలో వెళ్తామని ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి చీకట్లో మాట్లాడటం ఎందుకని టిడిపి ఎమ్మెల్యే, పిఎసి ఛైర్మన్ పయ్యావుల కేశవ్ ప్రశ్నించారు. బహిరంగంగా అసెంబ్లీలోనే సిఎం విశాఖే రాజధాని అని ప్రకటించవచ్చు కదా? అని అన్నారు. టిడిపి కార్యాలయం ఎన్‌టిఆర్ భవన్‌లో మంగళవారం ఆయన విలేకరులతో మాట్లాడారు. పాలసీ ప్రకటన చేయాల్సిన శాసనసభ, గవర్నరు ప్రసంగంలో ఒక్కమాట చెప్పలేదని విమర్శించారు. మూడు రాజధానుల గురించి ప్రస్తావనే లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఒక రాజధానిని మూడు రాజధానులు అన్నారని, తరువాత మరలా విశాఖ పరిపాలన రాజధాని అన్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. రాజధాని అంశంపై ప్రభుత్వం గవర్నరుకు పంపిందా? లేదా? పంపితే సుప్రీం కోర్టులో ఉన్న అంశాన్ని గవర్నరు మాట్లాడనని చెప్పారా? అని ప్రశ్నించారు. దీనిపై స్పష్టత ఇవ్వాలని డిమాండ్ చేశారు. 7 ఎమ్మెల్సీ స్థానాల్లో గెలవకపోతే మంత్రుల పదవులు తీసేస్తానని జగన్ చెప్పడం ఆయన అభద్రతాభావానికి నిదర్శనమని విమర్శించారు. శాసన సభ్యులు పార్టీ మారితే ఆటోమెటిక్‌గా అనర్హత వేటు వేయాలని చెప్పిన సిఎం ఇప్పుడు ఎందుకు భయపడుతున్నారని అన్నారు. తమ పార్టీ నుంచి వెళ్లిన నలుగురు ఎమ్మెల్యేలపై అనర్హత వేటు ఎందుకు వేయలేదన్నారు.

కదం తొక్కిన రైతులు, గిరిజనులు

నాసిక్ నుంచి ముంబయికి మార్చ్ • సిపిఎం ఆధ్వర్యంలో ర్యాలీ
• నేడు రైతు ప్రతినిధులతో 'మహా' సర్కారు సమావేశం

ముంబయి : మహారాష్ట్రలో రైతులు, గిరిజనులు కదం తొక్కారు. తమ డిమాండ్ల సాధన కోసం ఉత్తర మహారాష్ట్రలోని నాసిక్ జిల్లా నుంచి రాష్ట్ర రాజధాని ముంబయి వరకు మార్చ్‌ను ప్రారంభించారు. ఈ ప్రదర్శనలో వేలాది మంది రైతులు, గిరిజనులు పాల్గొన్నారు. డిమాండ్ల సాధన కోసం నినాదాలు వినిపించారు. ఉల్లి రైతులకు క్వింటాల్‌కు రూ.600 తక్షణ ఆర్థిక సాయం, 12 గంటల నిరంతరాయ విద్యుత్ సరఫరా, రైతు రుణ మాఫీ వంటి డిమాండ్లు ఇందులో ఉన్నాయి. పత్తి, సోయాబీన్ ధరల పడిపోవడంపై చర్యలు తీసుకోవాలనీ, ఇటీవల అకాల వర్షాలు, ఇతర ప్రకృతి వైపరీత్యాల కారణంగా తీవ్రంగా నష్టపోయిన రైతులకు తక్షణ సాయం అందించడం వంటివి కూడా ఇందులో ఉన్నాయి. సీపీఐ(ఎం) పార్టీ ఆధ్వర్యంలో ఈ ర్యాలీ జరిగింది. నాసిక్ జిల్లాలోని దిండోరి నుంచి ఈ మార్చ్ ప్రారంభమైంది. 200 కిలోమీటర్ల దూరాన్ని ఈ ర్యాలీ కవర్ చేసి ముంబయికి చేరుకుంటుంది. రాష్ట్రంలో రైతులు ఎదుర్కొంటున్న సమస్యలపై సిపిఎం ఎమ్మెల్యే వినోద్ నికోలే రాష్ట్ర అసెంబ్లీలో ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. ముందుగా నిర్ణయించిన ప్రకారం రాష్ట్ర ప్రభుత్వం, నిరసన చేస్తున్న రైతుల తరఫు ప్రతినిధుల మధ్య మంగళవారం జరగాల్సిన సమావేశం రద్దయిందని తెలిపారు. చాలా మంది నిరసనకారులు కాలి నడకన యాత్ర చేస్తున్నారనీ, ఎండాకాలం పరిస్థితుల నేపథ్యంలో ప్రభుత్వం.. రైతులతో తక్షణమే చర్చలు జరపాలని ప్రతిపక్ష నేత, ఎన్‌సిపి కీలక నాయకుడు అజిత్ పవార్ రాష్ట్ర అసెంబ్లీలో మహారాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. రైతు ప్రతినిధులతో బుధవారం ప్రభుత్వం సమావేశం జరుపుతుందని ఆ రాష్ట్ర మంత్రి దాదా భూసే చెప్పారు. ఈ చర్చల్లో రైతులు, గిరిజనులు లేవనెత్తిన సమస్యలపై ఏకాభిప్రాయం వస్తుందన్న ఆశాభావాన్ని ఆయన వ్యక్తం చేశారు.

ఐఎంఎఫ్‌కి బందీగా పాకిస్థాన్ : మరియం నవాజ్

లాహోర్ : అంతర్జాతీయ ద్రవ్యనిధి (ఐఎంఎఫ్) చేతిలో పాకిస్థాన్ బందీగా ఉందని పాకిస్థాన్ ముస్లిం లీగ్ (ఎన్) (పిఎంఎల్–ఎన్) సీనియర్ నాయకురాలు మరియం నవాజ్ విమర్శించారు. బిలియన్ డాలర్ల రుణం కోసం ఐఎంఎఫ్ ముందు పాకిస్థాన్ మోకరిల్లిందని అన్నారు. ఈ పరిస్థితికి పాకిస్తాన్ తెహ్రీక్–ఇ–ఇన్సాఫ్ ఛైర్మన్ ఇమ్రాన్ ఖాన్ కూడా కారణమని ఆమె విమర్శించారు. నగదు కొరతతో ఉన్న పాకిస్థాన్‌ను "కాలనీ" లాగా ఐఎంఎఫ్ పరిగణిస్తుందని అన్నారు. సోమవారం జరిగిన ఒక కార్యక్రమంలో ఆమె ఈ విమర్శలు చేశారు. పాకిస్థాన్‌ను డిఫాల్ట్ అంచుకు ఇమ్రాన్‌ఖాన్ నెట్టారని ఆరోపించారు. తనకు వచ్చిన బహుమతులను విక్రయించుకున్న కేసులో ఇమ్రాన్‌ఖాన్‌ను అరెస్టు చేయాలని ఆమె కోరారు. ' ఇమ్రాన్ ఖాన్ పార్టీ కార్యకర్తల వెనుక ఎందుకు దాక్కున్నారు? ఆయన మళ్లీ ప్రధాని కావాలనుకుంటున్నారు. మళ్లీ ప్రధానమంత్రిని చేయడానికి ఇమ్రాన్‌ఖాన్ ఏమి చేశాడని నేను అడుగుతున్నాను' అని నవాజ్ ప్రశ్నించారు.

ప్రణయ్, లక్ష్యసేన్ శుభారంభం

వైదొలిగిన సైనా.. ఆల్ ఇంగ్లండ్ బ్యాడ్మింటన్ టోర్నీ

లండన్: ఆల్ ఇంగ్లండ్ బ్యాడ్మింటన్ టోర్నీ పురుషుల సింగిల్స్‌లో లక్ష్యసేన్, హెచ్‌ఎస్ ప్రణయ్ రాయ్ శుభారంభం చేయగా.. మహిళల సింగిల్స్‌లో సైనా నెహ్వాల్ టోర్నీనుంచి నిష్క్రమించింది. మంగళవారం జరిగిన తొలిరౌండ్ పోటీలో లక్ష్యసేన్ 5వ ర్యాంకర్ ఛో–టిన్–చెన్‌పై, ప్రణయ్ రాయ్.. టిడబ్ల్యు వాంగ్‌పై చెమటోడ్చి నెగ్గారు. లక్ష్యసేన్ 21–18, 21–19తో చైనీస్ తైపీకి చెందిన ప్రపంచ 5వ ర్యాంకర్ ఛో–టిన్–చెన్‌పై గెలుపొందగా.. మరో పోటీలో ప్రణయ్ రాయ్ 21–19, 22–20తో చైనీస్ తైపీకే చెందిన వాంగ్ వరుససెట్లలో గెలిచారు. ప్రణయ్ ప్రత్యర్థిపై గెలిచేందుకు 49నిమిషాలసేపు పోరాడాల్సి వచ్చింది. తొలిగేమ్ అర్ధభాగం ముగిసే సమయానికి ప్రణయ్ 11–4ఆధిక్యతలో, ఆ తర్వాత 18–12 ఆధిక్యతలో నిలిచినా.. చివర్లో గేమ్‌ను చేజిక్కించుకొనేందుకు పోరాడాల్సి వచ్చింది. ఇక రెండో గేమ్‌లో ప్రణయ్ ఓ దశలో 16–19తో వెనుకబడ్డాడు. ఈ క్రమంలో అద్భుతంగా పుంజుకొని ఆ గేమ్‌ను 22–20తో గెలిచి మ్యాచ్‌ను ముగించాడు. దీంతో ప్రణయ్ ముఖాముఖి పోటీలో 5–3 ఆధిక్యతలో నిలిచాడు. 30ఏళ్ల కేరళకు చెందిన ప్రణయ్ రెండోరౌండ్‌లో ఇండోనేషియాకు చెందిన ఆంటోనీ సినీసుక–వాంగ్ ఛరోన్(థాయ్‌లాండ్) మధ్య పోటీ విజేతతో తలపడనున్నాడు. ఇతర పోటీల్లో గింటింగ్(ఇండోనేషియా) 21–17, 21–19తో వాంగ్‌ఛరోన్(థాయ్‌లాండ్)పై గెలిచి రెండోరౌండ్‌లోకి దూసుకెళ్లాడు.

ఇక మహిళల సింగిల్స్‌లో గాయంతో సైనా నెహ్వాల్ టోర్నీ నుంచి నిష్క్రమించగా.. పురుషుల డబుల్స్‌లో చిరాగ్‌శెట్టి–సాత్విక్ సాయిరాజ్ జోడీకి తొలిరౌండ్ లో బై లభించింది. చెన్–యుఫీ (చైనా) 22–20, 21–14తో కెనడాకు చెందిన మిచ్చెలిపై గెలిచి రెండోరౌండ్‌లోకి దూసుకెళ్లింది.

ముంబయి జైత్రయాత్ర

వరుసగా ఐదో మ్యాచ్‌లోనూ గెలుపు

ముంబయి: మహిళల ప్రీమియర్ లీగ్(డబ్ల్యుపిఎల్)లో ముంబయి ఇండియన్స్ జైత్రయాత్ర కొనసాగుతోంది. మంగళవారం జరిగిన మ్యాచ్‌లో ముంబయి 55 పరుగుల తేడాతో గుజరాత్ జెయింట్‌పై ఘన విజయం సాధించింది. తొలిగా బ్యాటింగ్‌కు దిగిన ముంబయి జట్టు నిర్ణీత 20 ఓవర్లలో 8వికెట్ల నష్టానికి 162పరుగులు చేయగా.. ఛేదనలో గుజరాత్ 107పరుగులకే కుప్పకూలింది. తొలుత ముంబయి కెప్టెన్ హర్మన్‌ప్రీత్(51), యస్తికా భాటియా(44), స్కీవర్ బ్రంట్(36) బ్యాటింగ్‌లో రాణించడంతో ఆ జట్టు గౌరవప్రద స్కోర్ చేయగల్గింది. ఆ తర్వాత ముంబయి బౌలర్లు స్కీవర్ బ్రంట్(3/21), మాథ్యూస్(3/23), అమేలియా కెర్ర్(2/18) బౌలింగ్‌లో మెరిసారు. నేడు యుపి–బెంగళూరు జట్ల మధ్య మ్యాచ్ జరగనుంది.



బంగ్లాదేశ్ క్లీన్‌స్వీప్

మూడో టి20లోనూ ఇంగ్లండ్‌పై గెలుపు

ఢాకా: బంగ్లాదేశ్ జట్టు సంచలనం సృష్టించింది. ఇంగ్లండ్‌తో స్వదేశంలో జరిగిన మూడు టి20ల సిరీస్‌ను క్లీన్‌స్వీప్ చేసింది. మంగళవారం జరిగిన మూడో, చివరి టి20లో బంగ్లాజట్టు 16పరుగుల తేడాతో ఇంగ్లండ్‌పై గెలిచింది. తొలిగా బ్యాటింగ్‌కు దిగిన బంగ్లా జట్టు నిర్ణీత 20 ఓవర్లలో 2 వికెట్ల నష్టానికి 158పరుగులు చేసింది. ఓపెనర్ లింటన్ దాస్(73), రోనీ(24)కి తోడు శాంటో(47నాటౌట్) బ్యాటింగ్‌లో మెరిసారు. రషీద్, జోర్డాన్‌కు ఒక్కో వికెట్ దక్కాయి. ఛేదనలో ఇంగ్లండ్ జట్టు నిర్ణీత ఓవర్లు పూర్తయ్యేసరికి 6వికెట్లు కోల్పోయి 142పరుగులే చేయగల్గింది.

ఓపెనర్ మలన్(53), కెప్టెన్ బట్లర్(40) మాత్రమే బ్యాటింగ్‌లో రాణించారు. తస్కిన్‌కు రెండు, తన్వీర్, షకీబ్, ముస్తఫిజుర్‌కు ఒక్కో వికెట్ దక్కాయి. ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్ లింటన్ దాస్‌కు, సిరీస్ నజ్ముల్ హొసైన్‌కు లభించాయి.

Published and Printed by Mallajosyula Venkata Subrahmanya Sarma on behalf of Prajasakti Printers & Publishers Private Limited from D.No.27-30-4,Akulavari Street,Governorpet, Vijayawada, Krishna Dt., and Printed at Prajasakti Printers & Publishers Private Limited, D.No.14-12-19, Krishna Nagar, Tadepalli (M), Guntur Dt., Editor : Bendi Tulasi Das, Ph : 9490099275, email:editorprajasakthi@gmail.com, RNI Regd.No. 15795/68